సాహితీ గత వారం విశేషాల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 109, పేజీలు : 12 వెల : 6.50

మూడు దేశాల పర్యటనకు ప్రధాని మోడీ 5లో

అదానీ, హిండెన్‌బర్గ్ కేసులో సెబీ దర్యాప్తు సహేతుకమే

## ఎస్సీ గురుకుల పాఠశాలల
# టీచర్ల వేతనాలు పెంపు
### మంత్రి నాగార్జున



**విజయవాడ,మే19, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల వేతనాలను పెంచి నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మెరుగు నాగార్జున వెల్లడించారు. 1791 మంది పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల వేతనాలు పెంచుతూ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసామని తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీచర్ల తో పాటుగా వ్యాయమ ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్ వైజర్లు వేతనాలు కూడా పెంచామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీఆర్ అంబేద్కర్ ఎస్సీ గురుకులాల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లు.సీజీటీలు,టీజీటీలు.పీఇటీలు హెల్త్‌సూపర్ వైజర్లు వేతనాలు పెంచాలంటూ ఉపాధ్యాయులు చేసిన విజ్ఞప్తి మేరకు బోర్డు ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.గతంలో జూనియర్ లెక్చరర్ల వేతనం రూ.18వేలు ఉండగా,దీనిని రూ.24,150లకు పెంచామని చెప్పారు.పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ల(పీజీటీ) వేతనం రూ.16,100లు ఉండగా దీన్ని 24,150కు పెంచామని తెలిపారు.ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ల(టీజీటీ)వేతనం రూ. ≫2



# 2వేల నోటు రద్దు

- ఆర్‌బిఐ సంచలన నిర్ణయం
- సెప్టెంబర్ 30 వరకు నోట్లు మార్చుకునే అవకాశం
- రోజుకు 20వేల చొప్పున ఏ బ్యాంక్‌లోనైనా నోట్లు మార్చుకోవచ్చు
- ప్రజలకు ఇక రెండువేల నోట్లు ఇవ్వొద్దని బ్యాంకులకు ఆదేశం

**న్యూఢిల్లీ, మే 19:** ప్రస్తుతం చెలామణీలో ఉన్న రెండువేల రూపాయల కరెన్సీనోట్లను ఇకపై ఉపసంహరిస్తున్నట్లు భారత రిజర్వుబ్యాంకుప్రకటించింది. ప్రస్తుతం చెలామణీలో ఉన్న నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్‌చేసుకోవాలని, లేనిపక్షంలో చిన్న స్థాయి నోట్లకు వచ్చే సెప్టెంబరు 30వ తేదీలోపు మార్పిడ చేసుకోవాలని ఆర్‌బిఐ ప్రకటించింది. నిర్వహణ సామర్ధ్యం, వెసులుబాటుకోసం, బ్యాంకు రోజువారి కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలుకుండా రెండువేల నోట్ల ఎక్ఛేంజిని ఒకేసారి 20వేలకు మించకుండా చేసుకోవచ్చని ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఏబ్యాంకులో అయినా మార్పిడిచేసుకోవచ్చని తెలిపారు. బ్యాంకుల పనివేళల్లో రోజువారి విధులకు అడ్డంకిగా మారకుండా ఉండేందుకే రోజుకు ఒక వ్యక్తి 20వేల వరకూ నోట్లనునమార్పిడిచేసుకునే సౌలభ్యం ఈనెల 23వ తేదీనుంచి అమలుకు వస్తుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. స్వచ్ఛమైన కరెన్సీన చెలామణి లక్ష్యంతో ఆర్‌బిఐ ప్రస్తుతం ఉన్న రెండువేల కరెన్సీ నోట్లను ఉపసంహరిస్తోందని, సెప్టెంబరు 30వ తేదీవరకూ అన్ని బ్యాంకులు వాటిని మార్పిడిచేసుకోవడం, లేదా డిపాజిట్‌చేసుకునేందుకు కస్టమర్లకు వెఉలుబాటు కల్పించాలనిసూచించింది. ఇకపై బ్యాంకులు రెండువేల నోట్లను జారీచేయవద్దని తక్షణమే ఈ ఆదేశాలు అమలుకు వస్తాయని వివరించింది. ఆర్‌బిఐ 21 ప్రాంతీయ కార్యాలయాల్లోకూడా 20వేలకు మించకుండా రెండువేల కరెన్సీనోట్లను మార్చుకోవచ్చని వివరించింది. 2000 కరెన్సీ నోట్లను 2016లో అమలుకు తెచ్చింది. ఆర్థికవ్యవస్థలో కరెన్సీ అవసరాలకు అనుగుణంగా ఆనాడు ఈ కరెన్సీ నోట్లను చెలామణీలోకి తెచ్చింది.ఆనాడు 500రూపాయలు, 1000 రూపాయల కరెన్సీ నోట్లను రద్దుచేసి వాటిస్థానంలో 2000 నోట్లను అమలుకు తెచ్చింది. వాస్తవానికి 2016లోనే ఈ నోట్లను చెలామణిలోకి తెచ్చిఆన 2018:19 సంవత్సరాలోనే ఈ నోట్ల ముద్రణను నిలిపివేసింది. 2017 నాటికి చెలామణిలో ఉన్న నగదు మొత్తంలో రూ.2 వేల నోట్ల వాటా 89శాతంగా ఉంది. 2018 మార్చి 31వ తేదీనాటికి 6.73 లక్షలకోట్ల విలువైన నోట్లు చెలామణిలో ఉన్నాయి. 2023 మార్చినాటికి ఆ విలువ రూ.3.62 లక్షలకోట్లకు తగ్గింది. అంటే చెలామణిలో ఉన్న మొత్తం నగదులో రెండువేల నోట్ల వాటా 10.8శాతానికితగ్గినట్లు ఆర్‌బిఐ వెల్లడించింది.




రైతులకు అందుబాటులో
# విత్తనాలు, ఎరువులు
### మంత్రి ఆదిమూలపు సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**

వ్యవసాయ సీజన్ ప్రారంభం కాబోతున్నందున రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రపురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. జిల్లా వ్యవసాయసలహా కమిటీ సమావేశం శుక్రవారం ప్రకాశం భవనంలో ఛైర్మన్ ఆళ్ళ రవీంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి సురేష్ మాట్లాడుతూ గత ఏడాది వినయోగాన్ని, ప్రస్తుత ఏడాది పరిస్థితులను అంచనావేసి ముందుగానే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. ఎరువులు, విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా సానికంగానే రైతులకు అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ విధానమని చెప్పారు. ఆర్‌బికెలు రైతుల అన్ని అవసరాలు తీర్చే ఆధునిక దేవాలయాలు అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు కూడా ఆర్‌బికెల ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందించాలని మంత్రి స్పష్టం చేశారు. ఎంఆర్‌పి ధరలను ఉల్లంఘించి ఎరువులను, విత్తనాలను విక్రయించకుండా బహిరంగ మార్కెట్‌పైనా దృష్టిపెట్టాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా ఆర్‌బికె మండలస్థాయిలో జరిగే వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో సభ్యులు ప్రస్తావిస్తున్న అంశాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన అంశాలపై జిల్లా వ్యవసాయ సలహాకమిటీ సమావేశంలో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుదామని ఆయన చెప్పారు. జడ్పీఛైర్మపర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితి ఎదురైనా అండగా ఉంటామనే ధైర్యం రైతులకు కల్పించాలని పిలుపునిచ్చారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన పంటలు దెబ్బతిన్న రైతులను త్వరగా ఆదుకునేలా పర్యవేక్షించాలని ఆమె సూచించారు. బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ కలిసి పనిచేసి రైతులకు అండగా నిలవాలని వెంకాయమ్మ కోరారు. ఆళ్ళ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పంటల సేకరణ, ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతికసమస్యలను సత్వరమే ≫2

# ఘనంగా 'వలంటీర్‌కు వందనం'

### ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సచివాలయ వలంటీర్లు బ్రాండ్ అంబాసిడర్లు
### సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులు ప్రదానం
### 2,33,719 మంది వలంటీర్లకు రూ.243.34 కోట్ల నగదు పురస్కారాలు: సిఎం జగన్




వలంటీర్లుకు ప్రభుత్వం అందిస్తున్న నగదు పురస్కారానికి సంబంధించిన భారీ చెక్కు నకలును ఆవిష్కరించిన సీఎం జగన్

**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం రాజకీయాలకు, మతాలు, కులాలకతీతంగా నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను స్వచ్ఛందంగా ప్రజల దగ్గరకు తీసుకువెళ్తున్న సచివాలయాల వాలంటీర్ల కృషి అభినందనీయమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. అన్ని వర్గాలకు నిస్వార్ధంగా ప్రభుత్వ పథకాల లబ్ధి అందించడానికి నిర్విరామంగా సహకరిస్తున్నారన్నారు.ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ కార్యక్రమాలకు గ్రామ/వార్డు వాలంటీర్లు బ్రాండ్ అంబాసిడర్‌లన్నారు. వారి సేవలకు గుర్తింపుగా పురస్కారాలను,నగదు బహుమతులను ఇవ్వడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజలకు, ప్రజాప్రభుత్వానికి మధ్య వారధులు,సారధులుగా వాలంటీర్లు వ్యవహరిస్తున్నారన్నారు. తూర్పున సూర్యుడు ఉదయించకముందే చిక్కటి చిరు నవ్వులతో గుడ్‌మార్నింగ్ చెప్పి ప్రతి అవ్వాతాతకు మంచి మనవడిగా, మనవరాలిగా, ప్రతి వింతువుకు,దివ్యాంగుడికి చెల్లెమ్మ,అక్కలా, తమ్ముడు-అన్నలా ప్రతి నెలా ఒకటో తారీఖున అక్షరాల 64లక్షమందికి ప్రభుత్వ పెన్షన్‌అందిస్తున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,33,719మంది గ్రామ/వార్డు సచివాలయాల వాలంటీర్లు రూ.243.34కోట్లు నగదును,పురస్కారాన్ని ఈ యేడాదికి అందిస్తోంది.ఈ మొత్తంతో కలిపి ప్రభుత్వం ఇప్పటి వరకు మొత్తం 705.68 కోట్లు అందించారు.వీరు ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజల చెంతకు తీసుకుని వెళ్ళుతున్నారు.వారి సేవలకు గుర్తుగా ప్రతి ఏటా ప్రభుత్వం వారికి మూడు కేటగిరిలుగా క్షేత్ర స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అందిస్తోంది.సేవా వజ్ర పురస్కారాన్ని రాష్ట్ర స్థాయిలోని ప్రతి నియోజకవర్గం నుంచి ఎంపిక చేసిన అయిదుగురికి అంటే 175 నియోజకవర్గాలనుంచి మొత్తంగా 875 మందికి అవార్డును అందచేస్తారు.ఈ అవార్డు కింద బ్యాడ్జ్.మెడల్,శాలువాతో పాటు రూ.30వేల నగదును అందజేస్తారు.సేవారత్న అవార్డును ప్రతిమండలం, మున్సిపాలిటీపరిధిలో ఐదుగురు, కార్పొరేషన్ పరిధిలో ≫2



'ఉగ్ర' చర్యలు ఆపితేనే
# పాక్‌తో చర్చలు
### నిక్కీ ఏసియాతో ప్రధాని మోడీ ఇంటర్వ్యూ

**హిరోషిమా, మే 19:** జి7 దేశాల కూటమి సదస్సుల్లో పాల్గొనేందుకు జపాన్‌నగరం హిరోషిమా చేరుకున్న ప్రధాని నిక్కీ టైమ్స్‌కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పాకిస్థాన్‌తో దౌత్యపరమైన, స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించేందుకు తాము సిద్ధమేనని,అయితే సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలు కట్టిపెట్టాలని, అలాగే ఉగ్రవాదులు, ఉగ్రవాద స్థావారాలకు ఆశ్రయం ఇవ్వబోమన్న స్పష్టమైన వాతావరణం ఉంటేనే తాము పాకిస్థాన్‌తో దౌత్యపరమైన చర్చలకు ముందుకువస్తామని మోడీ తెలిపారు. భారత్‌తో మైత్రీబంధం అనేది ఇపుడు పాకిస్థాన్‌పై ఆధారపడి ఉందని, పాకిస్థాన్ ఇందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంద ≫2

# కన్నడ కేబినెట్ ప్రమాణం నేడే

### సామాజిక వర్గాలను బేరీజు వేస్తూ 34 మంది మంత్రులుండే అవకాశం
### హాజరుకానున్న కాంగ్రెస్ మిత్రపక్షాల నేతలు



**న్యూఢిల్లీ, మే 19:** కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ద రామయ్య, డిప్యూటీగా డికె శివకుమార్‌ల ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధం అయింది. శనివారం కంఠీరవ స్టేడియంలో వీరి ప్రమాణస్వీకారానికి అధికార యంత్రాంగం సత్వర ఏర్పాట్లు చేస్తోంది. ఈ లోపు కర్ణాటక మంత్రివర్గంలోనికి తీసుకునే ఎమ్మెల్యేల పేర్లను ఎవరెవరిని తీసుకోవాలన్న ప్రణాళికలపై హైకమాండ్‌తో చర్చించేందుకు ఇరువురు నేతలు ఢిల్లీకి వెళ్లారు. మంత్రివర్గంలోనికి తీసుకునే ఎమ్మెల్యేల వివరాలు, వారికి ఏఏ పోర్టు ఫోలియోలు కేటాయించాలన్న వివరాలపై పార్టీ కేంద్ర నాయకత్వంతో చర్చించనున్నారు. ముందు రోజు సమావేశం అయిన కాంగ్రెస్ శాసనసభా పక్షం సిద్ద రామయ్యను తమ నేతగా ఎన్నుకున్నది. అంతేకాకుండా వెంటనే గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని లేఖ ఇచ్చారు. ప్రతిగా గవర్నర్ కూడా సిద్ద రామయ్యను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆమోదం తెలిపారు.

శనివారం మధ్యాహ్నం 12.30గంటలకు కంఠీరవ స్టేడియంలో సిద్ధరామయ్య, డికె శివకుమార్‌లు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమానికి రాహుల్, సోనియా, ఖర్గేలతోపాటు ప్రియాంకలను కూడా ఆహ్వానించేందుకు ఢిల్లీకి ఇచ్చినట్లు తెలిపారు. ప్రచారంలో వారే మాకు మార్గనిర్దేశనం చేసారని, వ్యక్తిగతంగా తాను వారందరినీ ఆహ్వానించాలని నిర్ణయించినట్లు శివకుమార్ తెలిపారు. ఎంతమంది ఇతరపార్టీల నేతలు హాజరవుతారన్న అంశంపై వారు మాట్లాడుతూ మా వరకూ మేం పార్టీ కేంద్ర అధ్యక్షుడు, గాంధీ కుటుంబ సభ్యులను ఆహ్వానించేందుకు వచ్చామని, ఇతర ≫2

# రూ.40వేల కోట్ల భూ దోపిడీ

### జగన్ ప్రభుత్వాన్ని ప్రజలే తొలగిస్తారు: చంద్రబాబు
### జనసంద్రంగా మారిన అనకాపల్లి



శుక్రవారం అనకాపల్లి రోడ్‌షోలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

**అనకాపల్లి, మే 19, ప్రభాతవార్త :** ధన పిశాచి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని రానున్న రోజుల్లో గద్దె దించేరోజులు దగ్గర పడ్డాయి అన్నారు.ఇదేం ఖర్మ కార్యక్రమంలో బాగా శుక్రవారం అనకాపల్లిలో జరిగిన బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ విశాఖలో దసపల్లా భూములు మధురవాడ, భూములు దోచుకోవడంలో వైసీపీ వాళ్ళకి చెల్లింది. ప్రజల నుంచి భూములు దోచుకుంటూ వైసీపీ నాయకులు వ్యాపారాలు చేస్తున్నారని, రానున్న రోజుల్లో గద్దెదించే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు.ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి భూములు దోచుకుంటూ వైసీపీ నాయకులు వా వ్యాపారాలు చేస్తున్నారు. బాబాయ్ చంపిన వ్యక్తిని కాపాడడానికి జగన్ తహాతహలాడు తున్నారని అన్నారు. విశాఖ అనేక కంపెనీలు తీసుకోస్తే తరిమేసే ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. విశాఖ మీద ప్రేమ కన్నా భూములు మీద ప్రేమ ఎక్కువ రుషికొండను కూడా గుండు చేసిన ఘనత జగన్‌కి దక్కిందని, అనకాపల్లి అనగానే బెల్లం గుర్తొస్తుంది రాష్ట్రంలోనే బెల్లం మంచి గిరాకీ ఉండేది నేడు చెరుకు రైతులు ఆవేదన పట్టించుకునే నాధుడు కరువు, రైతుల పైన విజిలెన్స్ కేసులు పెట్టడం వల్ల రైతులుఅనేకఇబ్బందులకు గురవుతున్నారు. ≫2

లారీని ఢీకొన్న కారు
# నలుగురు విద్యార్థులు మృతి

**హైదరాబాద్, మే 19 ప్రభాతవార్త:** అందరూ ఇంటర్మీడియట్ కుర్రోళ్లు..అందరి వయస్సు 20ఏళ్లలోపు..మొత్తం 12 మంది విద్యార్థులు. అందరూ ఉండేది కూకట్‌పల్లి, నిజాంపేట, బాచుపల్లిలోనే. హాలీడేస్‌లో ఎంజాయ్ చేయటం కోసం ఫ్రెండ్స్ అందరూ రిసార్ట్స్ వెళదాం అని ఫిక్స్ అయ్యారు. దీంతో 7 సీటర్ కారును తీసుకుని..అందులో 12 మంది ఎక్కారు. ప్రసాద్ అనే యువకుడు డ్రైవ్ చేస్తున్నాడు. అసలే కుర్రోడు..ఆపై ఫుల్ స్పీడ్‌లో వెళుతున్నాడు..కారు స్పీడ్ 100కీలో మీటర్లపై ఉండగా..ఓషెన్‌పార్క్ వైపు వెళ్తుండగా నార్సింగ్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.ఓ బస్సును ఓవర్ టేక్ ≫2

# పొత్తులపై అధిష్ఠానం నిర్ణయం

### రాష్ట్రాభివృద్ధికి బిజెపి ఇతోధికసాయం: జీవిఎల్



చిరుధాన్యాల స్టాల్‌ని ప్రారంభిస్తున్న సోము వీర్రాజు తదితరులు

**గన్నవరం(కృష్ణా), ఏప్రిల్19, ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి బిజేపి ప్రభుత్వం ఇతోధిక సాయం చేసిందని రాజ్యసభ సభ్యులు జీవిఎల్. నరసింహారావు తెలిపారు. బిజెపి రాష్ట్రకార్యవర్గ సమావేశం రాష్ట్రఅధ్యక్షులు సోము వీర్రాజు అధ్యక్షతన శుక్రవారం గన్నవరంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన జివిఎల్ తదితరులు సమావేశంలోనూ అనంతరం మీడియాతో మాట్లాడారు. జివిఎల్ మాట్లాడుతూ మన రాష్ట్రానికి గత 9ఏళ్ళలో రూ.55వేల కోట్లు ఎన్ఆర్ఈజిఎస్ నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. రహదారుల నిర్మాణానికి ఇతర రాష్ట్రాల కంటే రెట్టింపు స్థాయిలో జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి చేసినట్లు వివరించారు. మన రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు గతం కంటే మూడు రెట్లు ఎక్కువ నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. పట్టణపేదలకు గృహాల నిర్మాణం కోసం రూ.32.5వేలకోట్లు కేంద్రం ఇవ్వగా కేంద్రం ఇస్తున్న నిధులను స్టిక్కర్లు వేసుకుని ఈప్రభుత్వం తమ ఘనతగా చెప్పుకుంటుందని ఎద్దేవా చేసారు. స్టిక్కర్ ప్రభుత్వం ప్రజలను ఏవిధంగా మభ్యపెడుతుందో ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బిజెపి చేపట్టిన చార్జిషీట్ ≫2

వయోజన ఓటింగ్‌తో
# ప్రజాస్వామ్యం సక్సెస్
### ఎంపి విజయసాయి



**విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త:** 2023 జనవరి 1 నాటికి దేశంలో మొత్తం ఓటర్లు 94.50 కోట్లకు పైన ఉన్నారని, భారత ఎన్నికల సంఘం డేటామేసప్రకారం కొత్త ఏడాది మొదటిరోజున ప్రచురించిన మొత్తం ఓటర్లసంఖ్య 94,50,25,694 ఈ సమాచారాన్ని నాటి న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజీజు రాజ్యసభకు ఫిబ్రవరి 2న ఓ లిఖిత జవాబులో తెలిపారు. రాజ్యాంగం ప్రకారం తొలిసాధారణ ఎన్నికలకు ముందు 1951లో మొత్తం నమోదైన ఓటర్లు 1కోట్ల 32 లక్షలని, ఐదేళ్ళ తర్వాత 1957 ఎన్నికల సమయానికి వారి సంఖ్య 19.37కోట్లకు పెరిగిందని కొద్ది నెలల క్రితం రాజకీయ పక్షాలకు రాసిన లేఖ ద్వారా ఎన్నికల కమిషన్ వివరించింది. ఇలా దేశంలో కేవలం నివాసం (పౌరసత్వం) .నిర్ణీత వయసుకు చేరుకోవడం అనే ప్రధానఅర్హతల ద్వారా ప్రజలకు ఓటు హక్కు కల్పించే విధానం ప్రవేశపెట్టడం వెనుక ఆసక్తికర నేపథ్యం ఉంది. ప్రజలను వర్గాలుగా విభజించి ఒక దాని తర్వాత ఒక తరగతి జనానికి ఓటుహక్కు ఇవ్వలేదు. స్వతంత్ర భారతదేశం.నిర్ణీత వయసు నిండిన 1947లో 21 ఏళ్ళ. 1989 నుంచి18) ప్రజలందరికి జాతి, మత, కుల లింగభేధం లేకుండా ఓటు హక్కుకల్పించిన దేశంగా ఇండియా ప్రపంచంలో సంచనలం సృష్టిం చింది. పాశ్చాత్య దేశాల్లో మొదట ఉన్నత వర్గాలకు తర్వాత కార్మికుల, స్త్రీలకు ఓటు హక్కు కల్పించారు.ఓటు కోసం శ్రామికులు, మహిళాలోకం అనేక దశాబ్దాలుపోరాటం చేయాల్సి వచ్చింది.కాని ఇండియాకు స్వాతంత్ర్యం ప్రసగించడానికి ముందు ఏర్పాటైన రాజ్యాంగ పరిషత్తులో ≫2



వలంటీర్లకు వందనం కార్యక్రమ వేదికపై అవార్డులందుకున్న వలంటీర్లతో సీఎం జగన్

## ఘనంగా 'వలంటీర్‌కు వందన'

>> 10 మంది చొప్పున టాప్ ర్యాంకు సాధించిన 4,220 మందికి అందిస్తారు, వారికి రూ.20వేల నగదు పురస్కారాలను అందజేస్తారు. బ్యాడ్జ్,మెడల్,శాలువా ఇస్తారు.సేవా మిత్ర కింద ఏడాది పాటు ఎటువంటి ఫిర్యాదు లేకుండా పనిచేసిన 2.28,62మంది వాలంటీర్లకు బ్యాడ్జ్,మెడల్,శాలువాతో పాటు రూ.10వేలు నగదు అందజేస్తారు.శుక్రవారం విజయవాడ ఏ-ఏన్ కన్వెన్షన్ సెంటర్లలో 'వాలంటీర్లకు వందనం' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో బటన్ నొక్కి ఈ పురస్కారాల ప్రధానాన్ని సీఎం వైఎస్ జగన్ లాంఛనంగా ప్రారంభించారు.వాలంటీర్లకు నేడు అందిస్తున్న నగదు పురస్కారాల మొత్తానికి సంబంధించి భారీ నకలు చెక్కును ఆవిష్కరించారు.సానికొండ సంధ్య(సేవా వజ్ర),గుడే సంధ్యారాణి(సేవారత్న), కాకుమాని వరలక్ష్మి(సేవామిత్ర),పెన్మెట్స విజయకుమార్(సేవా వజ్ర)షేక్ గుల్జాబేగం(సేవారత్న),బయ్యారపు జ్యోతి(సేవా వజ్ర),జెస్సీ కాసుల(సేవారత్న),మల్లవరపు వెంకట కృష్ణారావు(సేవా వజ్ర), రాజపు మాధవి(సేవారత్న ), రాజ గోపాల స్వామి అజ్జీరా(సేవా వజ్ర), పున్నయ్య కోలా(సేవారత్న), నాగలక్ష్మి నల్లగట్ల(సేవా వజ్ర), నిమ్మల నాగేశ్వరరావు(సేవారత్న),కొమ్మినేని సందీప్( సేవా వజ్ర),అరుణ దేరంగుల(సేవారత్న) అవార్డులను సీఎం జగన్ స్వయంగా వేదికపై అందించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ జగనుకు వాలంటీర్లు సైన్యమైతే, విపక్షనేత చంద్రబాబుకు కడుపు మంటన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు నిస్వార్థంగా సైనికులు మాదిరిగా అందిస్తున్న వాలంటీర్ల సేవలు తాను మరువలేనన్నారు. గతంలో జన్మభూమి కమిటీల ఆరాచకాలు,వివక్ష,లంచాల ద్వారానే పథకాలు అమలయ్యే వన్నారు.ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో ప్రజలు మరువలేదన్నారు..గ్రామ సచివాలయ వాలంటీర్ వ్యవస్థ తులసి మొక్కలాంటిదన్నారు. పేద ప్రభుత్వంపై అసత్య ప్రచారాలను కొన్ని మీడియాల్లో,సామాజిక మాధ్యమాల్లో చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం చేసిన మంచిని గురించి ప్రతి గడపకు వెళ్లి చెప్పే వాలంటీర్లు మనకి అండగా ఉన్నారన్నారు. ఈ వ్యవస్థకు అడ్డంకులు కలిగించాలని విపక్షనేత చంద్రబాబు ప్రయత్నించారు.న్యాయవ్యవస్థను ఆశ్రయించి భం గపడ్డారన్నారు. 10జెలెసీన్ మాతలు వేసుకున్నా చంద్రబాబుకు ఈ కడుపు మంట తగ్గదన్నారు.టీడీపీ అధికారంలోకి వస్తే తమ వారిని జన్మభూమికమిటీలు తెస్తామని చంద్రబాబు అంటున్నారన్నారు.జగన్‌కు వాలంటీర్లు ఒక సైన్యమని అంటూ తన ప్రసంగంలో పలు పర్యాయాలు ప్రస్తావించారు.ఈ సైన్యం గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. నవరత్నాలు ఫిలాసఫీ వల్లే మనం పేదలందరికి సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల దగ్గరకు చేరేందుకు వాలంటీర్లు ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.ప్రజలకు ప్రభుత్వం అందించే కార్యక్రమాలను వివరించే మోటివేటర్లుగా ఉండాలన్నారు. ఈ సభలో ఉప ముఖ్యమం త్రి బుడి ముత్యాలనాయుడు,పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్,వెల్లంపల్లి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు)లు మాట్లా డుతూ సీఎం జగన్ ఒక ప్రత్యేక దృష్టికోణంతో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలన్ని మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు.దేశ చరిత్రలోనే వాలంటీర్ వ్యవస్థ అపూర్వ ప్రయోగమన్నారు.సంక్షేమ పథకాలు లబ్దిదారుల ఇంటికి నేరుగా చేరుతున్నాయన్నారు.వాలెంటరీలు ఉప్పాల నరేష్,హేమ తదితరులు సభలో సీఎం జగన్‌ను ప్రశంసిస్తూ మాట్లాడారు.సభా కార్యక్రమం ప్రారంభంలో వేదికపై ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి సీఎం జగన్ నివాళులర్పించారు.జో ్యతి ప్రజ్వలనతో సభను ప్రారంభించారు.మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు,ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను,శాసనసభ్యులు మల్లాది విష్ణు,కొక్కిలగడ్డ రక్షణనిధి,వసంత కృష్ణ ప్రసాద్, ఎంఎల్సీ మొండితోక అరుణ్‌కుమార్,మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రమాణం నేడే

>>అంశాలను ఏఐసిసి చూసుకుంటుందన్నారు. ఎన్నికల ప్రచారంలో రాహుల్, ప్రియాంక గాంధీలు కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీల అమలును కేబినెట్ మొదటి సమావేశంలోనే ఆమోదిస్తామని చెప్పారు. ఎలాంటి అపోహలకు తావులేని విధంగా అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండేవిధంగానే కేబినెట్‌కూర్పు ఉంటుందని, మొత్తం మీడియాకు వివరిస్తామని డికెఎస్ తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఉంటుందని, అన్ని వర్గాలకు కూడా సమతూకం ఉంటుందని, కొత్తపాతతరం ఎమ్మెల్యేలకు కూడా ఆందోళన అవసరం లేదన్నారు. కర్ణాటక మంత్రివర్గ సభ్యుల సంఖ్య 34 వరకూ ఏర్పాటుచేసుకోవచ్చు. అయితే మంత్రివర్గంలో బెర్త్‌కోసం ఆశావహుల సంఖ్య అంతకు రెట్టింపు సంఖ్యలో ఉంది. అనేకమంది జాతీయ పార్టీల నాయకులను కూడా ఆహ్వానించామని, వారంతా కూడా వస్తామని హామీ ఇచ్చారన్నారు. బిజెపి, జెడిఎస్ నాయకులను కూడా ఆహ్వానించినట్లు శివకుమార్ తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్; మహిళలకు 2000రూపాయలు, పదికిలోల బియ్యం, ప్రతి నిరుద్యోగ పట్టభద్రుడికి మూడువేల రూపాయలు భృతి, డిప్లొమా హోల్డర్లు 18నుంచి 25 ఏళ్ల లోపువారికి యువనిధికింద 1500 రూపాయలు, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివాటిని పాలన పగ్గాలుచేపట్టిన తొలిరోజునుంచే అమలుచేస్తామని సిఎం, డిప్యూటీ సిఎం నాయకులు తెలిపారు. కాగా ప్రమాణస్వీకారానికి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ హాజరవుతారు. అలాగే ఇతర భావసారూప్యత కలిగిన యుపిఏ కూటమి నేతలు కూడా హాజరుకానున్నట్లు తెలిపారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ కార్యక్రమానికి హాజరుకావడం లేదు. ఆమెస్థానంలో ఆమె ప్రతినిధిని ప్రమాణ స్వీకారోత్సవానికి పంపించనున్నట్లు టిఎంసి ప్రకటించింది.

## పొత్తులపై అధిష్ఠానం నిర్ణయం

>> కార్యక్రమం ద్వారా వైసిపి వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతంతోపాటు తాము అనుకున్న లక్ష్యం చేరుకున్నామని, తగలాల్సిన వారికి సూటిగా తగులుతున్నాయన్నారు. ఈనెల 26 వతేదీకి ప్రధానిగా మోడీ పాలన 9ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా మోడీ పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిం చేందుకు ఈనెల 29వతేదీ నుండి దేశవ్యాప్తంగా భారీ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జివిఎల్ తెలిపారు. మాజీకేంద్రమంత్రి పురంధేశ్వరి మాట్లాడుతూ శుక్రవారం అవినాష్‌రెడ్డి అనుచరులు హైదరాబాద్‌లో మీడి యాపై చేసిన దాడులను బిజెపి తీవ్రంగా ఖండించారు. గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడు ముకున్నట్లు అవినాష్‌రెడ్డి ప్రవర్తిస్తున్నారని లోనే ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నికల పొత్తుల గురించి ఎన్నికల సమయంలో అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొ న్నారు. ప్రస్తుతం తమ దృష్టంతా బిజెపిని బలోపేతం చేసే అంశంపైనే కేంద్రీకృతం చేసామన్నారు. బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన రాజశ్యామల యాగం ఎవరికోసం చేసారని ప్రశ్నించారు. సియం కుటుంబం బాగుండాలని దేవాదాయశాఖ డబ్బులతో యాగాలు చేస్తారా అని మండిపడ్డారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం భక్తుల సొమ్మును వినియోగించటం దారుణమని ఇంతకు ముందెన్నడూ ఇటువంటి ఘటను చూడలేదని విస్మయం వ్యక్తం చేసారు. ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్య గురించి జగన్‌మోహనరెడ్డి, భారతి, అవినాష్‌రెడ్డిలకు ముందేతెలుసని ఆరోపించారు. ఈరోజు సిబిఐ విచారణకు హాజరు కావాల్సిన అవినాష్‌రెడ్డి తల్లి అనారోగ్యం అంటూ కొత్తడ్రామాకు తెరతీసారని విమర్శించారు. వివేకా కేసులో దోషులకు దండన తప్పదని హెచ్చరించారు. అంతకు ముందు సమావేశం హాలు వద్ద చిరుధాన్యాల విక్రయ కేంద్రాన్ని బిజెపి రాష్ట్రఅధ్యక్షులు సోము వీర్రాజు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నాయకులు మాధవ్, శరణాల మాలతీరాణి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హిరోషిమా నగరంలో ప్రధాని మోదీకి ప్రవాస భారతీయులు స్వాగతం పలుకుతున్న దృశ్యం

# రూ.40వేల కోట్ల భూ దోపిడీ

>> టీడీపీ అధికారంలోకి వస్తే బెల్లం మార్కెట్ను అభివృద్ధి పరుస్తాను టిడిపి అధికారం ఉంటే సృజల స్రవంతి పూర్తయ్యిందని వాటర్ సమస్య లేకుంటాం ఉండేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవన్నారు. బాబు వస్తే ఉద్యోగాలు వస్తాయనిబాబు యువతకు పిలిపించారు. టీడీపీ అధికారం వచ్చిన వెంటనే ఇంటింటికి కోళాయి ఏర్పాటు చేస్తామని అమ్మ ఒడి బూటకం బాబు బుడ్డి మాత్రం ఉంది టిడీపీ అధికారం ఉన్నప్పుడు పల్లెలు అందంగా ఉండేవని నేడు ఆధ్వనంగా తయారయ్యాను రూ పంచాయితీరాజ్ వ్యవస్థని నాశనం చేశారని ధ్వజమెత్తారుజగన్‌కి విలాసమైన ఇల్లులు పేదలకు మాత్రం సెంటు భూమి ఇవ్వలేకపోతున్న జగన్‌రెడ్డి పేదలకు మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. పేదవాళ్ళకి దమ్ముంటే మూడు సెంట్లు భూబమి ఇవ్వాలని సవాలు ఇస్తారు. గంజాయి క్యారఫ్ అండగా విశాఖ ఉందని ఆరోపించారు. అమరావతి రాజధానిగా అభివృద్ధి పరుస్తూ విశాఖ కూడా అభివృద్ధిపరుస్తున్నారు. అనకాపల్లిలో అభివృద్ధి శూన్యం అనకాపల్లి అసుపత్రి నాశనం చేశారు. విసన్నపేట భూములు దోచుకోవడంలో కొడిగుడ్డ మంత్రి సమాధానం చెప్పాలన్నారు. అనకాపల్లి పీలగోవిందరావు ఎమ్మెల్యేగా ఉండే టైంలో అభివృద్ధి చేశారని అన్నారు

**మంత్రి అమర్‌పై విరుచుకుపడ్డా చంద్రబాబు:** అనకాపల్లి రోడ్డు వెయ్యలేని కొడిగుడ్డు మంత్రి నన్ను పవన్ కళ్యాణ్ తిట్టడానికి మాత్రం సమయం ఉంటుంది. మంత్రి హయాంలో రోడ్లు భూములు దోచకున్నారని మంత్రి ఒక ఇండస్ట్రీ ఓపెన్ చేసిన సందర్భాలు లేవు ఇంత సభను సక్సెస్‌చేసిన టిడిపీ శ్రేణులకు పీలా గోవిందరావు, నాగజగదీష్‌కు చంద్రబాబు నాయు డు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, చింతకాయల అయ్యన్నపాత్రుడు మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, మల్ల సరేందర్‌అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు

>> పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను కోరారు. విభిన్న రకాల పంటలను సాగుచేయడానికి పలువురు రైతులు మొగ్గు చూపుతున్నందున వారి ఆసక్తి మేరకు ఇండెంట్ తీసుకుని విత్తనాలను సరఫరా చేయాలని అధికారులను కోరారు. పెండింగ్‌లో ఉన్న ఆర్‌బికెల బిల్లులను త్వరగా ప్రభుత్వం నుంచి వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వ్యవసాయ, మత్స్యశాఖ రూపొందించిన పోస్టర్లను ఆవిష్క రించారు. సమావేశంలో పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ మాదాసి వెంకయ్య, జిల్లా వ్యవసాయా ధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బేబీరాణి, పిడిలు అన్నపూర్ణ, బాబూరావు, రవీంద్ర బాబు తదితర జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## టీచర్ల వేతనాలు పెంపు

>> రూ.14,600లు ఉండగా దీన్నికుడా రూ.19,350కి పెంచడం జరిగిందన్నారు. వ్యాయ మ ఉపాధ్యాయుల(పీఇటీ) వేతనం రూ.10, 900లు ఉండగా దీన్ని 16,350లకు పెంచినట్లు తెలిపారు.హెల్త్ సూపర్‌వైజర్,స్టాఫ్‌నర్సుల వేతనం రూ.12,900లు ఉండగా దానిని 19.350కి పెంచామన్నారు.ఈ పెంపుదలత 1791 మంది పార్ట్‌టైమ్ టీచర్లుతో పాటూ ఇతర సిబ్బందికి ప్రయో జనం జరిగిందని మంత్రి వివరించారు.

# వయోజన ఓటింగ్‌తో ప్రజాస్వామ్యం సక్సెస్

>> 1947 ఏప్రిల్ మాసంలోనే వయోజన ఓటింగ్ పద్ధతిపై సభ్యుల మధ్య ఓ అంగీకారం కుదిరింది. రాజ్యాంగ సభ సభ్యుల మధ్య ఈ ఒప్పందం కుదరడానికి రెండు దశాబ్దాల ముందే వయోజన ఓటింగ్ పద్ధతిప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను పండిత నెహ్రు చేసారు.1923 నెహ్రు నివేదికతో వయోజన ఓటింగ్‌కు జాతీయోద్యమ కాలంలో హామీ: నిర్ణీత వయసు నిండిన భారత పౌరులందరికి ఎలాంటి వివక్ష లేకుండా ఓటు హక్కు ఇచ్చే వయోజన ఓటింగ్ ప్రక్రియ అమలులోకి తీసుకోస్తామని జాతీ యోదమ సమయంలో భారతీయులకు స్వాతంత్ర్య పోరాటం నడిపిన నేతలు హామీ ఇచ్చారు. 1928 లో భారత జాతీయ కాంగ్రెస్ నియమించిన జవ హర్‌లాల్ నెహ్రు కమిటీ-వయోజన ఓటింగ్ పద్ధతి అమలుచేయాలని సిఫార్సు చేసింది. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత దేశంలో వలసపాలనకు వ్యతిరేకంగా ఉధృతమైన జాతీయ పోరాటంలో ఈమేరకు జనం కూడా డిమాండ్ చేశారు. నాటి బ్రిటిష్ పాలకులు పరిమిత అధికారాలతో ఏర్పా టుచేసిన కేంద్ర, రాష్ట్రాల చట్టసభల ఎన్నికలకోసం ఓటర్ల నమోదు కార్యక్రమం ఆరంభించినప్పుడుకనీ విద్యార్హతలు, ఆస్తి,ప్రభుత్వానికి పన్ను చెల్లించే ఉన్నత వర్గాలకే ఓటు హక్కు కల్పించారు.

1935 భారత ప్రభుత్వ చట్టం అమలులోకి వచ్చాక ఈ కారణాల వల్ల దేశంలో మొత్తం ఓటర్లసంఖ్య మూడు కోట్లకు కాస్త ఎక్కువ.అటే నాటివయోజన జనాభాలో (21 ఏళ్ళు నిండినవారు) ఇది కేవలం ఐదో వంతు మాత్రమే. 1935 భారత ప్రభుత్వ చట్టం అమలులోకి తెచ్చే క్రమంలో ఓటు హక్కును ఎక్కువ వర్గాలకు విస్తరించాలనే విషయంపై నాటి బ్రిటిష్ ప్రభుత్వ అధికారులకు, చట్టసభల సభ్యులకు మధ్య పలు రకాల సంప్రదింపులు జరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అత్యధిక పౌరులకు ఓటు హక్కు ప్రసాదించే వయోజన ఓటింగ్ ప్రక్రియ ఆచరణసాధ్యంకాదని అధికారులు వాదిం చారు. పాలనాపరంగా కూడా ఈ ప్రతిపాదన అభివర్ణించారు. 1947-50 మధ్య స్వతంత్ర్య భారతంలో వయోజన ఓటింగ్ అమలు చేయాలని నిర్ణయించి దాన్ని భారత నూతన రాజ్యాంగంలో చేర్చారు.అలా ప్రపంచంలో ఏ దేశంలోను జరగని గొప్ప ప్రయోగం 1951-52 ఎని ్నకల్లో చేసి భారతదేశం గొప్ప విజయం సాధించింది. రాజకీయ చైతన్యానినికి గొప్పచదువులు, ఆస్తులు అవసరం లేదని, సహజసిద్ధమైన వివేకం ఉంటే చాలని, అదే రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంను సక్రమ మార్గంలో నడిపిస్తుందని భారత ప్రజానీకం నిరూపించారు. సువిశాల భారతదేశంలో ఓటర్లనమోదు భాధ్యత తొలిభారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు 1950 మార్చిలో అప్పగించడానికి ముందు ఓటర్ల నమోదు ప్రక్రియ 1947సెప్టెంబర్‌లో ఆరంభమయ్యింది. ప్రపంచంలో అత్యధిక ఓటర్లు ఉన్న అతిపెద్దప్రజా స్వామ్య దేశంలో ఇండియా పేరు సంపాదించ డానికి, చలనశీల ప్రజాతంత్ర వ్యవస్థకు పునాదులు బలోపేతం కావడానికి ఈ వయోజన ఓటింగ్ ఎంత గానో ఉపకరిస్తుందని రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి తెలిపారు.

## లారీని ఢీకొన్న కారు: నలుగురు విద్యార్థులు మృతి

>> చేయడానికి ప్రయత్నించి..రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. కారు రైట్ సైడ్..అతి వేగంతో లారీ వెనుక భాగాన్ని ఢీకొనటంతో..రైట్ సైడ్ కూర్చున్న నాలుగురు విద్యార్థులు చనిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులోని ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అయినా ఫలితం లేకుండా పోయింది. కారు నుజ్జునుజ్జు అయ్యింది.యాక్సిడెంట్ జరిగిన వెంటనే కారులోనే హర్షిత, అంకిత అనే సొంత అక్కా చెల్లెళ్లు చనిపోయారు. అదే ప్రమాదంలో నితిన్,అమృత్ అనే ఇద్దరు విద్యార్థులు సైతం చనిపోయారు. మిగతా వాళ్లకు తీవ్ర గాయా లు అయ్యాయి. గాయపడ్డవారికి మెహిదీపట్నం ప్రీమియర్ హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ అందిస్తున్నారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రసాద్ కూడా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు.

## 'ఉగ్ర' చర్యలు ఆపితేనే పాక్‌తో చర్చలు

>> న్నారు. భారత్ ఇప్పటికే పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంపై అనేకపర్యాయాలు అంతర్జాతీయ వేదికలపైనా ప్రస్తావించామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చర్చలకు తగిన వాతావరణం ఏర్పాటుచేయాల్సి ఉంటుందని, ఉగ్రవాదం, ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం వంటి వాటిని ముందు కట్టిపెట్టాల్సి ఉంటుందన్నారు. ఉగ్రవాదం, చర్చలు ఒకే దారిలో నడవలేవని చెప్పారు. నిక్కీ ఏసియా ప్రతినిధితో మాట్లాడుతూ మోడీ చైనా సంబంధాలపైనా పలు సమాధానాలిచ్చారు. దక్షిణాది ప్రపంచం వాణిని వినిపించేందుకు భారత్ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని, అందుకు తగిన వాతావరణం కూడా ఏర్పాటుకు కృషిచేస్తుందన్నారు. భారత సార్వభౌమత్వం పరిరక్షణకు ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోమని మోడీ స్పష్టంచేసారు. చైనాతో శాంతి సామరస్య వాతావరణం నెలకొనేందుకు సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం ఎంతో అవసరం అవుతుందని, పరస్పర ఒప్పందాలను గౌరవించుకోవడంద్వారానే భారత్‌చైనా మధ్య సంబంధాలు మెరుగవుతాయని మోడీ చెప్పారు. సంబంధాలను సహజసిద్ధంగా కొనసాగించడంవంటివి ఇరుదేశాలకు మంచిదని, అలాగే ప్రపంచదేశాలకు సైతం ఎంతో ప్రయోజనకారి అవుతుందని తెలిపారు. ఇక ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంపరంగా భారత్ మధ్యవర్తిత్వంపాత్ర వహిస్తుందా అన్న అంశంపై మోడీ స్పందిస్తూ భారత్ ఉక్రెయిన్ వివాదంపై ఇప్పటికే స్పష్టతనిచ్చిందని పేర్కొన్నారు. శాంతిమార్గంవైపే భారత్ నిలుస్తుందని, అదే మా ధృఢసంకల్పం అన్నారు. ఆహారం, ఇంధనం, ఎరువులు వంటి వాటి ధరలు పెరుగుదలపై నియంత్రణ చేయాల్సి ఉంటుందన్నారు. రష్యా, ఉక్రెయిన్ రెండుదేశాలతోను నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటామని, పరస్పర సహకారం కొనసాగుతుందని అన్నారు. వివాదాలతోకాకుండా సామరస్య వాతావరణంలో కొనసాగుతామన్నారు. జపాన్, భారత్ దేశాలు ప్రజాస్వామ్య విలువలతో కొనసాగిన దేశాలన్నారు. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, చట్టాల అమలు విధానాలే రెండుదేశాలమధ్య మరింత సాన్నిహిత్యాన్ని పెంచిందన్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో భూవిజ్ఞాన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న కిరణ్ రిజుజు

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:19/05/23

| DAY - SINGAM SERIES Dr No:187 | DAY - KUIL SERIES Dr No:187 |
|---|---|
| 1st Prize Rs.100000/- 635979 | 1st Prize Rs.100000/- 826367 |
| 2nd Prize Rs.7000/- 87567 | 2nd Prize Rs.7000/- 04292 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 46296 58174 59020 61192 64701 | 01827 12223 21425 33364 50930 |
| 66143 66240 66279 67961 88677 | 53031 69070 69512 74870 90060 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1144 1221 1366 1709 1956 2197 3315 | 0244 1493 2144 2801 3946 4110 5792 |
| 4085 4720 7661 | 8039 9250 9687 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2318 2482 3122 4623 5930 6135 6734 | 1136 1652 1743 3123 6087 6462 6796 |
| 6999 8254 8928 | 7422 8796 9259 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0133 1302 2591 4133 5833 7080 9402 | 0062 1261 2140 3163 5743 7394 9019 |
| 0138 1304 2711 4217 5908 7081 9452 | 0158 1309 2198 3208 5830 7433 9083 |
| 0215 1308 2763 4324 5997 7109 9527 | 0235 1367 2229 3324 5836 7461 9235 |
| 0257 1388 2840 4398 6137 7199 9700 | 0303 1414 2255 3849 5837 7533 9452 |
| 0345 1410 2920 4612 6163 7460 9789 | 0336 1431 2312 4179 5884 7595 9467 |
| 0415 1471 3142 4862 6247 7599 9803 | 0493 1551 2323 4207 6210 7601 9594 |
| 0439 1525 3381 4883 6290 7743 9816 | 0549 1761 2336 4314 6416 7842 9634 |
| 0515 1671 3416 5003 6299 7744 9894 | 0558 1804 2359 4387 6640 8104 9797 |
| 0573 1701 3439 5012 6339 7756 9912 | 0640 1821 2419 4390 6651 8311 9906 |
| 0575 1727 3483 5048 6446 7791 9941 | 0680 1841 2452 4510 6837 8536 9951 |
| 0659 1904 3672 5080 6551 7851 | 0762 1877 2459 4717 6937 8696 |
| 0789 2029 3866 5119 6907 8277 | 0785 1889 2777 4823 6967 8701 |
| 0806 2070 3949 5481 6959 8297 | 0786 1992 2946 5596 7022 8714 |
| 0946 2443 4034 5593 7000 8301 | 1088 2079 2952 5658 7046 8921 |
| 1083 2532 4128 5664 7060 9118 | 1208 2131 3083 5663 7162 8985 |

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:19/05/23

| DAY - ROSA SERIES Dr No:187 | DAY - DEAR SERIES Dr No:187 |
|---|---|
| 1st Prize Rs.100000/- 992183 | 1st Prize Rs.100000/- 582457 |
| 2nd Prize Rs.7000/- 56530 | 2nd Prize Rs.7000/- 41211 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01090 05172 06270 12552 30490 | 03440 07410 31952 39186 47062 |
| 37953 50202 74921 82794 86401 | 57990 66622 69865 81808 91580 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0133 0524 0873 3559 5501 5807 6210 | 0810 0973 1591 2483 3228 4054 4707 |
| 6480 7484 9322 | 5102 7338 8549 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0149 1656 2569 2772 3390 5137 5330 | 1077 1537 2247 4808 5313 5588 8721 |
| 8525 9530 9627 | 8954 9369 9833 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0084 1637 2955 3925 5524 7513 9145 | 0026 2206 4006 4934 6942 8107 9201 |
| 0094 1687 2966 3942 5694 7581 9158 | 0072 2425 4070 5371 7070 8338 9213 |
| 0297 1727 2970 4031 5723 8001 9164 | 0153 2581 4071 5394 7078 8466 9214 |
| 0419 1802 2973 4064 5789 8076 9170 | 0226 2619 4082 5439 7135 8495 9308 |
| 0446 1850 3025 4101 5830 8181 9347 | 0306 2760 4173 5664 7157 8529 9484 |
| 0476 2075 3108 4269 5969 8240 9512 | 0337 2933 4295 5679 7487 8537 9570 |
| 0531 2133 3150 4272 6229 8325 9647 | 0351 3086 4314 5883 7500 8653 9583 |
| 0572 2196 3255 4304 6653 8432 9680 | 0598 3387 4400 5964 7515 8662 9628 |
| 0593 2400 3273 4395 6686 8444 9734 | 0690 3463 4421 6255 7543 8849 9690 |
| 0645 2403 3527 4483 6774 8447 9744 | 1005 3497 4519 6343 7599 8900 9705 |
| 0671 2607 3534 4534 6952 8558 | 1124 3527 4581 6366 7606 8912 |
| 0849 2619 3628 4548 7121 8649 | 1136 3529 4598 6399 7641 8985 |
| 1273 2712 3709 4603 7196 8788 | 1574 3676 4686 6408 7706 9076 |
| 1439 2785 3802 4786 7267 8821 | 1761 3708 4769 6473 7737 9087 |
| 1578 2921 3822 5056 7507 9032 | 2042 3996 4864 6618 8005 9092 |

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:19/05/23

| DAY - THANGAM SERIES Dr No:187 | DAY - VAIRAM SERIES Dr No:46 |
|---|---|
| 1st Prize Rs.100000/- 174712 | 1st Prize Rs.50000/- 422246 |
| 2nd Prize Rs.7000/- 48978 | 2nd Prize Rs.7000/- 33145 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15322 27030 37833 40904 43226 | 05224 08859 41295 42051 42790 |
| 70837 72021 92706 93726 99137 | 45353 52108 71881 80537 96093 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0467 1048 4086 4404 5773 6669 6840 | 0064 0708 0918 2281 2472 3224 4519 |
| 7260 7263 8759 | 5401 6190 8946 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1145 1659 1944 2247 2724 3565 5789 | 4548 4618 4862 5385 5612 6184 6534 |
| 5953 9101 9895 | 6945 7131 8629 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0174 2761 4009 4762 5900 7088 9110 | 0083 1318 2825 4124 6014 7398 9506 |
| 0197 2774 4016 4866 5967 7114 9457 | 0184 1658 3052 4144 6176 7811 9615 |
| 0200 2931 4034 4899 6012 7370 9600 | 0324 1762 3132 4321 6420 7895 9620 |
| 0379 3053 4045 4901 6031 7384 9612 | 0330 1858 3138 4576 6456 8016 9646 |
| 0539 3135 4121 5045 6121 7395 9656 | 0477 1936 3208 4668 6708 8046 9673 |
| 0787 3208 4206 5049 6349 7612 9715 | 0641 2048 3510 4848 6709 8230 9747 |
| 0889 3270 4217 5152 6371 7839 9742 | 0834 2190 3606 5007 6730 8324 9812 |
| 0966 3459 4248 5205 6489 7880 9763 | 0890 2386 3645 5171 6750 8675 9877 |
| 1022 3474 4255 5414 6541 8066 9970 | 0907 2578 3654 5192 6761 8821 9892 |
| 1155 3638 4300 5417 6720 8169 9988 | 0976 2582 3674 5223 6792 8970 9941 |
| 1188 3717 4333 5447 6726 8389 | 0985 2621 3735 5335 6964 9062 |
| 1239 3777 4490 5452 6729 8646 | 1145 2630 3774 5416 7258 9142 |
| 1491 3880 4513 5536 6736 8746 | 1163 2739 3947 5527 7262 9285 |
| 2200 3913 4632 5539 6884 8812 | 1222 2787 4027 5859 7286 9344 |
| 2306 3918 4759 5731 7008 8869 | 1287 2797 4036 6010 7372 9371 |

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:19/05/23

| DAY - NALLANERAM SERIES Dr No:187 | DAY - MANI SERIES Dr No:46 |
|---|---|
| 1st Prize Rs.50000/- 162947 | 1st Prize Rs.50000/- 652832 |
| 2nd Prize Rs.7000/- 98896 | 2nd Prize Rs.7000/- 36697 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 23581 31265 38769 52764 53949 | 10783 15141 24088 31705 66735 |
| 56495 74948 96010 96746 99588 | 74206 78612 84157 86052 93563 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1244 2736 3223 5908 6201 6308 6648 | 3703 4347 5054 5410 5817 6454 6678 |
| 9059 9425 9737 | 6720 7996 9237 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0147 0526 3308 3566 4409 5433 6328 | 0705 1285 3318 3935 4327 7603 7615 |
| 7260 8518 9612 | 8012 9118 9620 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1788 2771 4420 6008 8068 9286 | 0041 1565 3778 5044 5843 7256 8909 |
| 0055 1903 2796 4438 6057 8208 9549 | 0099 1621 3982 5065 5871 7283 8986 |
| 0354 1956 2918 4447 6112 8241 9594 | 0106 1623 4057 5172 5873 7433 9080 |
| 0533 2018 2954 4506 6174 8286 9621 | 0320 1706 4220 5272 5915 7452 9088 |
| 0695 2176 3087 4573 6222 8315 9660 | 0372 2012 4262 5301 6054 7743 9303 |
| 0733 2268 3106 4630 6253 8338 9688 | 0380 2018 4316 5313 6276 7820 9530 |
| 0743 2290 3172 4738 6444 8430 9822 | 0790 2561 4339 5371 6623 7882 9598 |
| 0765 2451 3180 4861 6640 8458 9838 | 0838 2564 4450 5464 6672 8110 9654 |
| 0972 2502 3262 5175 6660 8526 9858 | 0843 2574 4485 5499 6677 8216 9732 |
| 0990 2583 3349 5179 6842 8548 9901 | 1055 2771 4651 5552 6748 8245 9740 |
| 1042 2642 3524 5214 6933 8706 | 1130 2818 4687 5570 7041 8313 |
| 1115 2651 3945 5233 7421 8709 | 1177 2970 4771 5637 7042 8567 |
| 1198 2711 4249 5429 7439 8757 | 1260 3023 4841 5661 7148 8682 |
| 1310 2724 4259 5801 7561 8893 | 1455 3106 5018 5711 7149 8695 |
| 1573 2758 4398 5815 7760 9269 | 1467 3755 5023 5803 7233 8816 |

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:19/05/23

| DAY - KUMARAN SERIES Dr No:187 | DAY - VISHNU SERIES Dr No:187 |
|---|---|
| 1st Prize Rs.50000/- 172547 | 1st Prize Rs.50000/- 536741 |
| 2nd Prize Rs.7000/- 28114 | 2nd Prize Rs.7000/- 52471 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16957 19093 23659 23668 44701 | 30053 39965 46028 49216 59338 |
| 44962 46935 88026 88335 92942 | 65536 70056 82865 83949 99758 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0597 1282 2551 3252 3339 5161 6709 | 0814 0990 1679 1897 5115 7249 7395 |
| 7824 8187 8487 | 7789 8991 9750 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0573 1096 1605 2073 2415 3606 6662 | 0142 0776 3169 7208 7818 8384 8692 |
| 6749 7055 9871 | 8908 9646 9980 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0086 2029 3820 5681 6941 7784 9205 | 0005 1231 3162 4885 6177 7598 8995 |
| 0359 2174 3834 5718 6944 7891 9298 | 0127 1316 3310 4914 6233 7688 9045 |
| 0899 2197 3944 5734 7017 7960 9416 | 0181 1407 3442 4987 6487 7743 9202 |
| 0950 2498 4100 5761 7027 8302 9445 | 0427 1479 3672 5065 6592 7797 9219 |
| 1069 2538 4291 5836 7145 8554 9469 | 0443 1539 3745 5099 6889 8083 9280 |
| 1129 2636 4578 5865 7211 8560 9557 | 0482 1754 3767 5136 6901 8091 9502 |
| 1212 2740 4651 5971 7244 8602 9619 | 0538 2051 3783 5149 7013 8387 9503 |
| 1396 2795 4743 6308 7248 8674 9757 | 0548 2153 4186 5287 7059 8587 9608 |
| 1555 2878 4798 6334 7313 8679 9918 | 0756 2237 4227 5352 7109 8625 9885 |
| 1648 2947 4852 6667 7440 8720 9962 | 0853 2261 4287 5520 7156 8661 9896 |
| 1685 2977 4858 6678 7444 8771 | 0938 2375 4388 5533 7176 8737 |
| 1755 3334 5219 6740 7486 8813 | 0974 2685 4423 5654 7337 8905 |
| 1858 3601 5227 6793 7697 8926 | 0976 2938 4451 5838 7424 8928 |
| 1973 3743 5297 6797 7707 9100 | 1073 3002 4465 6076 7442 8980 |
| 1999 3787 5568 6927 7721 9164 | 1121 3055 4565 6093 7523 8989 |

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:19/05/23

| SWARNALAXMI SERIES Dr No:187 | DAY - LION SERIES Dr No:46 |
|---|---|
| 1st Prize Rs.50000/- 564719 | 1st Prize Rs.50000/- 952447 |
| 2nd Prize Rs.7000/- 75706 | 2nd Prize Rs.7000/- 63215 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18510 29122 31829 42731 53339 | 17803 28300 39512 41795 52795 |
| 64541 75423 86568 97141 97313 | 63603 74187 74962 85659 96116 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1963 4134 4333 4631 6081 6390 6619 | 0588 2648 3777 3912 4396 4622 4675 |
| 6673 7985 9539 | 5100 6089 9349 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1346 1366 2606 2890 5547 6282 6417 | 3755 5755 6603 7232 7923 8422 8657 |
| 9009 9238 9302 | 9251 9521 9608 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0100 1695 2852 4471 5587 7554 9126 | 0281 2240 3308 5236 6660 7368 8799 |
| 0116 1891 3090 4574 6158 7620 9245 | 0290 2284 3319 5392 6678 7403 8844 |
| 0241 1953 3242 4651 6271 7833 9419 | 0393 2286 3439 5432 6787 7421 8933 |
| 0456 1955 3472 4757 6339 7980 9424 | 0616 2395 3460 5615 6800 7432 8970 |
| 0457 2095 3568 4795 6389 7996 9430 | 1183 2443 3463 5724 6857 7624 8992 |
| 0579 2258 3617 4804 6446 8201 9509 | 1203 2758 3855 5936 6949 7652 9084 |
| 0683 2331 3639 5080 6549 8217 9696 | 1294 2783 4150 5946 7001 7784 9538 |
| 0735 2505 3709 5126 6614 8243 9701 | 1402 2788 4204 5999 7008 7944 9783 |
| 0875 2525 3898 5137 7027 8408 9772 | 1507 2794 4211 6114 7019 7997 9852 |
| 0888 2559 4037 5139 7042 8529 9946 | 1564 2799 4609 6158 7050 8227 9993 |
| 0993 2596 4098 5246 7052 8535 | 1865 2801 4674 6169 7061 8295 |
| 1216 2645 4191 5392 7122 8562 | 2044 2803 4941 6183 7173 8315 |
| 1290 2647 4213 5411 7236 8758 | 2147 3055 5019 6256 7204 8348 |
| 1502 2769 4322 5490 7329 8971 | 2151 3126 5047 6351 7248 8397 |
| 1626 2845 4443 5571 7506 9003 | 2187 3209 5125 6579 7316 8438 |

## వారం - వర్జ్యం

20-5-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి కృత్తిక
పాడ్యమి రా.08-27; కృత్తిక ఉ.07-29
వర్జ్యం రా.12-03 ల 01-42
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు సన్మాన యోగం. ఆలయాలు సందర్శిస్తారు.

**వృషభం:** ఉద్యోగులకు సంతృప్తికరం. వ్యాపారులకు రుణాలు మంజూరు.

**మిథునం:** వృత్తి రంగాల్లోని వారికి ఖర్చులధికం. సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలు తీరు తాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**సింహం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** ఆందోళన చెందుతారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.

**మీనం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## నేటి నుంచి విశాఖ-కాచిగూడ ఎక్స్‌ప్రెస్ పాలమూరు వరకు

**గుంతకల్లు రైల్వే, మే 19 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం-కాచిగూడ-విశాఖపట్నంల మధ్య తిరుగుతున్న నెంబర్ 12861/62 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 20శనివారం నుంచి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లా కేంద్రం వరకు పొడిగించినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి.

**విశాఖపట్నం-మహబూబ్‌నగర్ సూపర్ ఫాస్ట్ రైలు వేళలు**

విశాఖపట్నం నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే నెంబర్12861 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు సాయంత్రం 6:40 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి కాచిగూడకు మరుసటిరోజుఉదయం6:45/55,ఉందానగర్ 07:19/20,షాద్‌నగర్ 07:44/45, జడ్చర్ల 08:15/16, మహబూబ్‌నగర్‌కు 9:20గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయా ణంలో మహబూబ్‌నగర్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 12962 సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైలు మహబూబ్‌నగర్ నుంచి ప్రతిరోజు సాయంత్రం 4:10 గంటలకు బయల్దేరి, జడ్చర్ల 4:26/27, షాద్‌నగర్ 4:57/58, ఉందానగర్ 5:23/24, కాచిగూడకు 6:10/20 నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులకు విశాఖ-మల్కాజిగిరి-విశాఖల మధ్య రాకపోకలకు సంబంధించిన వేళల్లో ఎలాంటి మార్పులు లేవని ప్రస్తుతం ఉన్న వేళల్లోనే ఈ రైళ్లు యధావిధిగా తిరుగుతాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

## జగన్ కార్ల్‌మార్క్స్‌లా వర్గపోరుపై మాట్లాడడమా?

### జనసేన అధినేత పవన్



**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ కార్ల్ మార్క్స్ మాదిరిగా వర్గయుద్ధం గురించి మాట్లాడుతున్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.ట్విటరు వేదికగా ఆయన సీఎం జగన్‌పై పలు విమర్శలు చేస్తున్నారు.సీఎం జగన్ తన ప్రసంగాల్లో తరచుగా అణచివేత వర్గాలు గురించి,పేదల గురించి మాట్లాడుతున్నారన్నారు.ఆయన ఇలా కార్ల్‌మార్క్స్ తరహాలో మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.అణిచివేసేవర్గానికి చెందిన సీఎం జగన్ అణచివేతకు గురవుతున్న వర్గాల గురించి ఎందుకు మాట్లాడుతున్నారని పవన్ ప్రశ్నించారు.ఆయన క్లాస్‌వార్ అనడమేమిటని పవన్ అన్నారు. తన కామెంట్లుపై సందేహాలు ఉంటే, ఏపీ మానవ హక్కుల సంఘాలను సంప్రదించాలన్నారు.2021 నవంబరు 11 న కురిసిన భారీ వర్షాలకు అన్నమయ్య డ్యాం తెగిపోయిందన్నారు.ఈ వరద వల్ల 332 మంది ప్రజలు జలసమాధి అయా్యరని తన ట్వీట్ ద్వారా గుర్తు చేసారు.అంతర్జాతీయంగా ఈ ఘటన జరిగిన వెంటనే ఏపీ సీఎం జగన్ అసెంబ్లీలో చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన ఒక హైలెవల్ కమిటీ వేస్తున్నామన్నారు.ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించారన్నారు. ఆ కమిటీ నివేదిక ఎమైందో సీఎం జగన్,డ్యాం విషయంలో సీఎం ఏమీ చర్యలు తీసుకున్నారో దేవుడికి ఎరుక అన్నారు.ఇతర ప్రాజెక్టులకు సంబంధించి సీఎం జగన్ వేసిన కమిటి ఏమి నివేదిక ఇచ్చిందో కుడా తెలియదన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు విషయంలో సీఎం జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో వ్యవహరించిందన్నారు. ఏడాది లోపు డ్యాం నిర్మిస్తామ న్నారన్నారు. ఏడాది దాటినప్పటికి జరిగిందేమి లేదన్నారు. ఈ 18 నెలల్లో సాధించిదేమిటంటే, అస్మదీయుడు పొంగులేటికి 3.94 శాతం అదనపు ప్రయోజనంతో రివర్స్‌టెండరింగ్ డ్రామా నడిపి పనిని రూ.660కోట్లుకు అప్ప చెప్పారంటూ పవన్ కల్యాణ్ ఆరోపించారు.ఈ డ్యామ్ దగ్గర గుప్పెడు మట్టి వేసిన దాఖలాలు లేవన్నారు. ఇటీవల ట్విటరు వేదికగా పవన్ కల్యాణ్‌పై విమర్శలు గుప్పిస్తున్నారన్నారు.

## కబ్జాదారుల నుంచి రూ.200కోట్ల స్థలాన్ని కాపాడండి

### సిఎం జగన్ లేఖ రాసిన రామకృష్ణ



**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** అనంతపురం నడిబొడ్డున ఉన్న సుమారు రూ.200 కోట్లు విలువైన మిస్సమ్మ కాంపౌండ్(సీఎస్ఐ) స్థలాన్ని కబ్జాదారుల భారీనుంచి కాపాడాలని సీపీఐ రాష్ట్రసమితి కార్యదర్శి, ఎంఎల్‌ఏ కె. రామకృష్ణ సీఎం జగన్‌కు రాసిన లేఖలో కోరారు. సీపీఐ రాష్ట్రసమితి ఆ లేఖను ఇక్కడ మీడి యాకు విడుదల చేసింది.7.67ఎకరాల సీఎస్ఐ చర్చి స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసేందుకు 2007నుంచి బిఎన్ఆర్ బ్రదర్స్ విశ్వప్ర యత్నం చేస్తున్నారన్నారు. ఆయా భూముల్లో నివాసముంటున్న పేదలు, విద్యా సంస్థలను ఖాళీ చేయించేందుకు పలుమార్లు దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతున్నారన్నారు.దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డితో పాటు కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు సీఎంగా ఉన్న కాలంలో బీఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్ ఆగడాలకు అడ్డుకట్ట వేసారన్నారు. బిఎన్ఆర్ సోదరులు సృష్టిం చిన దొంగపత్రాలను రద్దు చేయాలని 'చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియాయా' వారు కోర్టులో కేసు వేసారన్నారు. కోర్టు నుంచి తుది తీర్పు వెలువడే వరకు ఆయా భూముల్లో ఎలాంటి చట్ట విరుద్ధమైన అక్రమ కట్టడాలు జరగకుండా సంబంధిత రెవెన్యూ అధికారులు ఆదేశాలు ఇవ్వాలన్నారు.ఈ విషయంలో స్దానిక ప్రజలు, విద్యాసంస్థలకు రక్షణ కల్పించేలా పోలీసు అధికారులను ఆదేశించాలని రామకృష్ణ సీఎం జగన్‌కు రాసిన లేఖలో కోరారు.

## మద్యం స్థావరాలపై పోలీసుల మెరుపుదాడి

## 400 మద్యం సీసాలు స్వాధీనం



స్వాధీనం చేసుకొన్న మద్యం సీసాలు

**గణపవరం, మే 19 ప్రభాతవార్త:** గణపవరం మండలం పిప్పర గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్థావరంపై శుక్రవారం ఉదయం పోతాసులు దాడిచేసి ఇతర రాష్ట్రలనుండి తెచ్చి నిల్వఉంచిన 400 మద్యం సీసాలు స్వాధీనం చేసు కొన్నారు.వారు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా ఎస్పి యు.రవిప్రకాష్ ఆదేశాలతో తాడేపల్లిగూడెం ఇంచార్జి డిఎస్పి,భీమవరం డిఎస్పి శ్రీనాథ్ పర్యవేక్షణలో తాడేపల్లిగూడేం సిఐ ఎస్ వివిఎస్ మూర్తి ఆధ్వర్యంలో గణపవరం ఎస్ఐ వేముల వెంకటేశ్వరరావు తన సిబ్బందితో రెండు చోట్ల దాడిచేసి అరుణచల్‌ప్రదేశ్, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రల నుండి అక్రమంగా తెచ్చి మద్యం (మద్యం విలువ రూ.2,38,960లు)స్వాధీనం చేసు కొన్నారు.జిల్లా ఎస్పి రవిప్రకాష్ మాట్లడుతూ గణపవరం మండలం పిప్పర గ్రామనికి చెందిన రావిపాటి శ్రీనివాసరావు అక్రమంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఉండ్రాజవరం వడ్లూరు గ్రామనికి చెందిన ఐ.పాపినాయుడు లారీడ్రైవరంగా పని చేస్తున్నాడు అతని ద్వారా ఇతర రాష్ట్రలనుండి మద్యం సీసాలు తీసుకువచ్చి ఇక్కడ అధిక రెట్లకు మద్యం అమ్ముతున్నాడు.రావిపాటి శ్రీనివాసరావు పాపినాయుడు వద్ద నుండి కోని జుత్తిగా నాగేశ్వర రావు, గాదిరాజు రాంబాబు వారికి డబ్బు ఆశ చూపి వారికి తెలిసిన వారికి ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారు. మరియు కోలనవాడ సురేష్‌రాజు కుడా పాపినాయుడు వద్ద నుండి ఇతర రాష్ట్రల నుండి అక్రమ మద్యం తెచ్చుకోని తోటకూర శివరామరాజు దగ్గర ఉంచి సురేష్‌రాజు తెలిసి వారికి ఎక్కువ రేటుకు మద్యం అమ్ముతున్నాడు. రాబడిన సమాచారం ప్రకారం పిప్పర గ్రామంలో వారి స్థావరంపై మెరుపుదాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్వాధీనం చేసుకోన్నామని అన్నారు. గణపవరం ఎస్ఐ వేముల వెంకటేశ్వంరావు,పెంటపాడు ఎస్ఐ సత్యనారాయణ. తాడేపల్లిగూడెం రూరల్ ఎస్ భద్రడి రత్నప్రసాదు, కాంతయ్య,కె భీమరాజు, పిట్టా జగపతి వారిని జిల్లా ఎస్పి రవిప్రకాష్ అభినందించారు.

## 37 మంది అడిషనల్ ఎస్పీలు బదలీ

**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు అడిషనల్ ఎస్పీలను బదలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. 37 మంది అడిషనల్ ఏస్పీలను డీజీపీ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. వీరిలో 18 మందికి డిఎస్పీ స్థాయి నుంచి పదోన్నతి లభించింది.సివిల్ డీఎస్పీలు వైబిటీఏ ప్రసాద్, ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, ఆర్,రాఘువేంద్ర,ఎంజెవి భాస్కరరావు, ఆర్.శ్రీహరిబాబు, కె.ఖాదర్‌భాషా, గురుగుబెల్లి ప్రేమ్‌కాజల్, షేక్ మసూమ్ భాషా, జె.తిప్పేస్వామి,గుంటుపల్లి శ్రీనివాసరావు,ఎన్,విష్ణు,జీవీ రమణమూర్తి,బి.ఉమామహేశ్వరరావు,ఎల్.సుధాకర్,కె.ప్రవీణ్‌కువార్,సీహెచ్,సురేష్, ఎస్‌కె చంద్రశేఖర్, వై.విజయభాస్కర్‌రెడ్డిలకు అడిషినల్ ఎస్పీలుగా పదోన్నతి లభించింది. పదోన్నతి లభించిన వారిలో తిప్పేస్వామికి శ్రీకాకుళం,ఎన్ విష్ణులకు సత్యసాయి జిల్లాల్లో పోస్టింగ్ లభించింది. ప్రేమ్‌కాజల్‌కు కాకినాడ,ఎస్, ఖాదర్‌భాషాకు అంబేద్కర్ కోనసీమ జిల్లా,మహేంద్రమాతేకు ఏసీబీ హెడ్ ఆఫీస్‌లో,ఎంజెవి భాస్కరరావుకు ఏలూరు అడిషినల్ ఎస్పీలుగా పోస్టింగ్ లభించింది.జివి రమణమూర్తికి విజయవాడ టాస్కిఫోర్సు అడిషినల్ డీసీపీగా పోస్టింగ్ ఇచ్చారు.ఎస్‌కె మసూమ్ భాషాకు కడప,ఆర్.శ్రీహరిబాబుకు కృష్ణాజిల్లా,ఆర్,రాఘువేంద్రకు పల్నాడు,జి.వెంకట్రాముడుకు అనంతపురం,వైబిపిటిఏ ప్రసాద్‌కు చిత్తూరుకు.సిహెచ్ సురేష్‌కు సిఐడిలో, ప్రవీణ్‌కుమార్ కడప ఎస్ఈబికి ఎస్‌కె చంద్రశేఖర్‌కు పల్నాడు,ఎస్ఆర్ రాజశేఖరరాజుకు తూర్పుగోదావరి,ఆర్,విజయభాస్కర్‌రెడ్డికి అనంతరపురం, ఎల్. సుధాకర్‌కు చిత్తూరు జిల్లాకు అడిషనల్ ఏస్పీలుగా పదోన్నతిపై పోస్టింగ్‌లు ఇచ్చారు.

## అమావాస్య,కృత్తిక పర్వదినాన భక్త జనం

## వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర

### ఇఒ స్వీయ పరిశీలనలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి

**శ్రీకాళహస్తి,మే 19 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. శుక్రవారం,అమావాస్య,కృత్తిక ఘడియలు రావటంతో పాటు రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు.ఈ నేపథ్యంలో శనివారం ఆలయంభక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిటలాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగలగొడుతున్నా లెక్కచేయక భక్తులు కదలి వచ్చారు.దాంతో వాయులింగేశ్వరుని దర్శనంకోసం భక్తజనులు సతమతమయ్యారు.

**బస సదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే అమావాస్య సందర్బంగా గురువారంరాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కలిగించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. శనివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం.ఒక దశలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు స్వర్ణముఖి నదిలోకి కొన్ని వాహనాలను పంపారు. ఆలయం నుంచిసుమారురెండు కిలో మీటర్ల దూరంలోని శుబ్రహ్మాశ్రమం వరకు కార్లు బారులు తీరాయి.

## శృంగవరపు కోట నుంచి అనకాపల్లి మార్గమధ్యంలో..

## టీదుకాణ యజమానురాలు కలికి శివమ్మతో చంద్రబాబు సంభాషణ

### టిడిపి అధికారంలోకి వచ్చాక ఇళ్లు కట్టిస్తామని హామీ



**విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త:** శృంగవరపు కోట నుంచి అనకాపల్లి వెళ్తూ మార్గమధ్యలో సరిపల్లి వద్ద ఆగి టీ దుకాణం వద్ద టీ తాగిన మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం ఆగి టీ దుకాణం యజమానురాలు కలికి శివమ్మతో సంభాషించారు. కష్టసుఖాలను ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కష్టసుఖాలను చంద్రబాబుతో మాట్లాడుతూ టీ దుకాణంతో పూట గడవడం కష్టంగా మారిందని ఆమె తెలిపారు. తమకు ఇళ్ళు లేదు అని పిల్లల్ని చదివించే ఆర్థిక స్తోమత లేదంటూ చంద్రబాబుకు తమ బాధలు చెప్పుకున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇళ్లు కట్టిస్తామన్నారు. పిల్లల్ని చదివించేందుకు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆదేశించినా కదలని మాస్టర్ ప్లాన్

### దేవాదాయశాఖకు ఫైలు పోతే అయోమయం, కమిషనర్‌కు చైర్మెన్ ఫిర్యాదు

**శ్రీకాళహస్తి,మే 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టిన మాస్టర్ ప్లాన్ పథకం అమలుకు సంబంధించి సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆదేశించినా ఫైళ్లు కదలలేదని, భక్తులు సమర్పించిన రూ.వంద కోట్లు భూసేకరణపై వెచ్చించి ఐదేళ్ళు గడుస్తున్నా ఒకే ఒక ఇంటి వివాదంను దేవాదాయశాఖ పరిష్కరించక పథకం అమలు జరగలేదని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణకు ఫిర్యాదు చేసారు. కమిషనర్ సత్యనారాయణ శుక్రవారం ఆకస్మికంగా ఆలయాన్ని తనిఖీలు జరిపారు. ఇక్కడ అమలు జరుగుతున్న పథకాలు, ఇక్కడకు వస్తున్న భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ వ్యక్తిగతంగా పరిశీలించారు. ఇక్కడ పని చేస్తున్న సిబ్బంది పని తీరు, జవాబుదారి తనాన్ని ఆయన పరిశీలించారు.ఓ సాదాసీదా భక్తుడుగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయనకు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. తరువాత ఆలయ ఇఒ కెవి సాగర్‌బాబు కలిసి పరిపాలనకు సంబంధించి వివరించారు.

**మాస్టర్‌ప్లాన్ అతీగతి లేదు:ఫైలు వస్తే సమాధానమే లేదు:** ఈ సందర్బంగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిపాలనకు సంబంధించి వివరిస్తూ రెగ్యూలర్ సిబ్బంది కొరత శాపంగా మారిందన్నారు. ఉన్న సిబ్బందితో పనులు చేయించలేక అవుట్ సోర్సింగ్ ఇతరశాఖల్లో పని చేస్తున్న సిబ్బందిపై ఆధారపడాల్సి వస్తుందని కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఇక్కడ కేడర్ స్ట్రెంత్ లేదన్నారు. ఇక మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డియే భరోసా ఇచ్చారు. కానీ ఎందుకో దేవాదాయశాఖ భక్తులు అభివృద్ధికి సంబంధించి సమర్పించిన రూ.వందకోట్లు భూసేకరణకు చెల్లించి ఒకే ఒక భవనం వివాదాన్ని ఇటు రెవెన్యూ, అటు దేవాదాయశాఖ పట్టించుకోకుండా అమలు చేయలేక పోతున్నారని కమిషనర్ సత్యనారాయణకు ఫిర్యాదు చేసారు. ప్రజల విమర్శలకు ఏం సమాధానం చెప్పాలంటూ కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఇక కుమారస్వామి తిప్ప వద్ద ఓ మండపాన్ని నిర్మించుటకు అక్కడ నాలుగు ఇళ్లు, ఆలయానికి అనుబంధంగా ఉన్న ఏడుగంగమ్మలు నిల్చు స్థలంలో ఒక ఇల్లు సేకరించాల్సి ఉందని కమిషనర్ దృష్టికి తెచ్చారు.ఈ ఫైళ్లు దేవాదాయశాఖ వద్ద ఉన్నాయని కానీ వాటికి నష్టపరిహారం చెల్లిస్తే పనులు ప్రారంభించుకోవచ్చునని కానీ ఎందుకో ఆ ఫైళ్ళు కమిషనర్ కార్యాలయం అనుమతి పొందలేదని కమిషనర్ దృష్టికి తెచ్చారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరస్వామిని దర్శించుకుంటున్న దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ

ఇక మరో అనుబంధ ఆలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయం. రూ.6కోట్లతో పనులకు శ్రీకారం చుట్టామని ఈ ఆలయ అభివృద్ధికి సంబంధించిన పనులు వెంటనే పూర్తి చేసేలా సహకారం అందించాలని కోరారు. అయితే ఇక్కడ సమస్యలను తన దృష్టికి తెచ్చిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులును అభినందిస్తూ ఆలయ ఇంజనీర్లతో చర్చించారు. ఆలయ పరిధిలో అభి వృద్ధి పనులు శరవేగంగా జరిగేలా ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

కమిషనర్ కార్యాలయంలో ఏఏ పనులకు సంబంధించిన ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయో వివరాలు పంపాలని ఆదేశించారు.ఈ పరిశీలనలు చర్చల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ సాగర్‌బాబు ఎఇఓలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి,ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం,ప్రాధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, వేద పండితులు అర్ధగిరి, సంగమేశ్వర శాస్త్రి,రాజేష్ శర్మ తది తరులు పాల్గొన్నారు.

## కాచిగూడ-నాగర్ కోయిల్‌మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు..

**గుంతకల్లు రైల్వే, మే 19 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణమధ్య రైల్వే కాచిగూడ-నాగరకోయిల్-కాచిగూడల మధ్య వేసవి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లురైల్వేవర్గాలు తెలిపాయి. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 26, జూన్ 02, 09, 16, 23, 30 తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో కాచిగూడనుంచి నాగర్ కోయిల్‌కు బయల్దేరే నెంబర్ 07435 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 7:45గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, శనివారం రాత్రి 10:30గంటలకు నాగర్‌కోయిల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నాగర్ కోయిల్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07436 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28,జూన్ 04, 11, 18, 25 తేదీల్లో శనివారం అర్ధరాత్రి (తెల్లవారితే ఆదివారం) 12:30 గంటలకు నాగర్‌కోయిల్ నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 6:30గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో.. మల్కాజిగిరి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, వెల్లూరు, కంటోన్మెంట్,తిరువణ్ణామలై, వృద్దాచలం, శ్రీరంగం, తిరుచిరాపల్లి, దిండిగల్, మధురై, వృద్దానగర్, సాతూరు, కోవిల్పట్టి, తిరుణవేలీ, రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

## రాధది ముమ్మాటికీ హత్యే..!

### తీసుకున్న అప్పు తీరుస్తాం రమ్మని అఘాయిత్యానికి పాల్పడ్డారు

### దోషులను కఠినంగా శిక్షించాలని రాధ తల్లిదండ్రులు ఫిర్యాదు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం జిల్లెలపాడులో బుధవారం జరిగిన ఘటనలో చనిపోయిన రాధది ముమ్మాటికి హత్యేనని.. దోషలను కఠినంగా శిక్షించాలని రాధ తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలోని జిల్లెలపాడు గ్రామానికి వెళ్లే దారిలో బుధవారం చోటు చేసుకుంది.వివరాల ప్రకారం మండలంలోని జిల్లెలపాడు గ్రామానికి చెందిన మేడం సుధాకర్ కుమార్తె కోట రాధకు 2013లో తెలంగాణలోని కోదాడకు చెందిన మోహన్‌రెడ్డితో వివాహం జరిగింది. రాధ పెళ్లైనప్పుడు నుంచి భర్తతో కలిసి హైదరాబాద్‌లో నివాసంఉంటున్నారు. ఈనెల 11న హైదరబాద్ నుంచి చౌడేశ్వరి కొలుపుల ఉత్సవాలకు తన పుట్టింటికి జిల్లెలపాడు వచ్చింది. బుధవారం కనిగిరిలో పనిఉంది వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి తన చిన్నకుమారుడుతో కనిగిరి వెళ్లిన రాధకుమారుని తన బాబాయి ఇంట్లో ఉంచి షాపింగ్‌కు వెళ్లొస్తానని చెప్పి ఇంట్లో నుంచివెళ్లింది. రాత్రి11గంటల వరకు ఎదురు చూసి అనంతరం కుటుంబ సభ్యులు వెలిగండ్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మహిళ ఫోన్ సిగ్నల్ ఆధారంగా ట్రేస్ చేయగా జిల్లెలపాడు రోడ్డువద్ద చూపించడంతో పోలీసులు వెళ్లి పరిశీలించగా మహిళ మృతిచెందిఉంది. అడిషనల్ ఎస్పీ శ్రీధర్, కనిగిరి డీఎస్పీ రామరాజు, పామూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై మహేష్, గురువారం మృతదేహాన్ని పరిశీలించారు.

**తీసుకున్న అప్పు తీరుస్తాం రమ్మని..** తీసుకున్న అప్పు తిరిగి ఇస్తాం రమ్మని చెప్పి పిలిపించి ఆ అఘాయిత్యానికి పాల్పడ్డారని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపించి ఫిర్యాదుచేశారు. వెలిగండ్ల మండలం జిల్లెళ్ళపాడుకు చెందిన మేడం సుధాకర్‌రెడ్డి, సుబ్బలక్ష్మమ్మ కుమార్తె అయిన రాధ ఈనెల 11న పుట్టింటింకి వచ్చింది. ఇంతలో బెంగుళూరు నుంచి ఓ వ్యక్తి ఆమెకు ఫోన్‌చేసి కనిగిరి రండి మీదగ్గర తీసుకున్న అప్పు తిరిగిఇస్తామని చెప్పడంతో రాధ నమ్మింది. చిన్న కుమారుడిని తీసుకుని సాయంత్రం 5గంటల సమయంలో కనిగిరి వెళ్ళి తన బాబాయి ఇంటిలో కుమారుడిని ఉంచి, అజ్ఞాత వ్యక్తి ఫోన్‌లో చెప్పిన విధంగా బయటకు వెళ్ళిన రాధను రోడ్డుపై ఈడ్చుకెళ్ళి..కాళ్ళపై, ఛాతీపైకి కారు చక్రాలతో తొక్కించి అత్యంత కిరాతకంగా హతమార్చారని రాధ తల్లిదండ్రులు ఫిర్యాదుచేశారు. వెలిగండ్ల మండలం గుండ్లోపల్లి గ్రామానికి చెందిన కేతిరెడ్డి కాశిరెడ్డికి తన కుమార్తె, అల్లుడు రూ.50లక్షలు అప్పు ఇచ్చారని, అతనే తన అనుచరులతో ఈ ఘాతకానికి ఒడికట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు.

## రాజమహేంద్రవరంలో టిడిపి మహానాడుకు భారీ ఏర్పాట్లు

### 27, 28 తేదీల్లో కార్యక్రమాలకు శ్రీకారం

### ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, గన్ని కృష్ణలు



**రాజమహేంద్రవరం బ్యూరో, మే 19, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో టిడిపి మహానాడుకు గానూ భారీ ఎత్తున ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈనెల 27, 28 తేదీల్లో జరిగే కార్యక్రమాలకు టిడిపి శ్రేణులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. కడియం మండలం వేమగిరిలోని విశాలమైన స్థలంలో ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈనెల 27వ తేదీన ప్రతినిధులు సభకు వచ్చే ముఖ్య నాయకులకు, ప్రతినిధులకు, 28న మహానాడుకు వచ్చే ప్రజలకు భోజన ఏర్పాట్లు చేసే స్థలాలను ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. ప్రతినిధుల సభకు జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహానాడు సభకు ఎలాంటి అంతరాయం లేకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా భోజన ఏర్పాట్లు ఉండాలని ఫుడ్ కమిటీలోని కడియం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్‌కు సూచించారు. మహానాడు సభ ఒక వైపు, ముందు రోజు ప్రతినిధుల సభ మరో వైపు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రెండు వేదికలకు మధ్యలో మూడువిశాలమైన స్థలాల్లో భోజన ఏర్పాట్లకు నిర్ణయించారు. అలాగే రాజానగరం హైవేలో ఒక చోట, గామన్ బ్రిడ్జి ప్రాంతాలలో రెండు చోట్ల, కడియపులంక వైపు ఒక చోట భోజన ఏర్పాట్లు చేసే అంశాన్ని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, గన్ని కృష్ణలు చర్చించారు. అలాగే ఎండలు మండిపోతున్న తరుణంలో తరలివచ్చే లక్షలాది మందికి మంచినీరు అందుబాటులో ఉంచేలా చూడాల్సిన భాద్యత కూడా ఉందని నెహ్రూఅన్నారు. మోరం పూడి జంక్షన్ నుంచి వేమగిరి, కడియపులంక వరకూ ప్రత్యేకంగా మంచినీరు అందించే కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉందని, ఇందుకు ఆయా ప్రాంతాల్లో నాయకులు శ్రద్ధ తీసుకుని మంచినీరు చలివేంద్రాలు ఏర్పాటు పెద్ద సంఖ్యలో చేయాలని చిన రాజప్ప, జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. మహానాడుకు తరలివచ్చే వారందరికీ పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు భోజన వసతి కల్పిస్తామని వారు చెప్పారు. వారు వెంట టిడిపి నాయకుడు నక్క రాజబాబు ఉన్నారు.

## 31న కరీంనగర్‌లో వేంకటేశ్వర ఆలయానికి భూమిపూజ ఖరారు

### టిటిడి ఇఒను కలసిన తెలంగాణ ప్రతినిధులు

**తిరుమల,మే 19ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి తొలిఘట్టంగా భూమిపూజ నిర్వహించేందుకు శుభముహూర్తం ఖరారుచేసింది. ఈనెల 31వతేదీ బుధవారం ఉదయం భూమిపూజ జరగనుంది. శుక్రవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మాం, సిఇ నాగేశ్వరరావుతో తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్రప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, హైదరాబాద్ టిటిడి స్థానిక సలహామండలి అధ్యక్షుడు భాస్కర్‌రావు కలిశారు. కరీంనగర్‌లో వెంకన్న ఆలయ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టిటిడికి 10ఎకరాల స్థలాన్ని కేటాయించారు. కరీంనగర్‌ప్రజలకు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించేందుకు స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ,టిటిడి చక్కగా ఆలయాన్ని నిర్మించాలని కోరారు. భూమిపూజకుముందుగా ఈనెల 22న టిటిడి అర్చకులు భూకర్షణం కార్యక్రమం నిర్వహిస్తారు. అక్కడ నవధాన్యాలు చల్లుతారు. ధాన్యాలు మొలకెత్తిన తరువాత గోవులకు ఆహారంగా వినియోగిస్తారు. ఆ తరువాత చదునుచేసి ఆలయనిర్మాణ పనులు ప్రారంభిస్తారు. 31వతేదీ భూమిపూజ ముగిశాక అదేప్రాంగణంలో సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లన్నీ చేస్తామని మంత్రి తెలిపారు. టిటిడి అర్చకులు, సిబ్బందికి అవసరమైన వసతి సమూకూరుస్తామన్నారు. ఈ సమా వేశంలో టిటిడి ఇఇ నరసింహమూర్తి, ఆగమసలహాదారుడు మోహనరంగా చార్యులు, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు పాల్గొన్నారు.



వార్త

రాజకీయవేత్త ఎప్పుడూ ప్రజల ముందు, పాత్రికేయుల ముందు సహనం కోల్పోకూడదు.

-క్రిస్టబెల్ సాంక్రస్ట్

# కాలుష్య కాసారంలో నగరాలు!

'ఒళ్లిఒల్లి వారుపోతారు వండకతిని మనం పోదాం' అన్నట్లుగా ఉంది కాలుష్యం విషయంలో పాలకులు,కొందరు పారిశ్రామిక వేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూటవిషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాల మీద చట్టాలు చేస్తున్నా ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నా కాలుష్యం కాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వాలు ఇంకా జాప్యం చేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాదిమంది బలికాకతప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఏమిచ్చినా ఇవ్వకపోయినా కనీసం జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతున్న ఎందరో ఈ కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల ఆవేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణకు మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు.అవేమీ ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అంతకంతకు పెరిగిపోయి ఇప్పుడు నగరాల పరిసరప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి జనాభా అదనంగా 300 కోట్లకుపైగా పెరుగుతుందని అధికారుల అంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు శాతానికి మించకపోయినా కాలుష్యం మాత్రం ప్రపంచజనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపేస్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవై శాతం కేవలం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పనవసరం లేదు. భారతదేశానికి సంబంధించి వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం పల్లె సీమలను అతలాకుతలం చేయడంతో వలసలు పెరిగిపోతున్నాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాలు, నగరాల్లో జనాభా అందుకోలేనంతగా పెరిగిపోతున్నది. 2001లో పట్టణ ప్రాంతంలో జనాభా ఇరవైఎనిమిదన్నర కోట్లు ఉంటే ఇప్పుడు దాదాపు యాభైకోట్లకు చేరుకునే దశలో ఉంది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ పథకం (జెఎన్ఎన్‌యుఆర్ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలను అవి అందుకోలేకపోతున్నాయి. భారత్‌లో హైదరాబాద్, ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా,ముంబాయి, బెంగళూరు తదితర నగరాల్లో జరిపిన సర్వేల్లో కాలుష్య తీవ్రత ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడయింది. కోల్‌కతా, ముంబాయిల్లో వాహన కాలుష్యం తీవ్రంగా ఉంది. తర్వాత స్థానం పారిశ్రామిక కాలుష్యం. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది. పరిశ్రమల కారణంగా అక్కడ వాయుకాలుష్యం తీవ్ర స్థాయిలో విస్తరిస్తున్నది. ఇక వాహనాలు, నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో అధికశాతం దుమ్ముధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఈ మహానగరంలో వాయుకాలుష్యానికి నీటి కాలుష్యం కూడా తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగాఉంది. నగర శివారుల్లోని పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యానికి అడ్డూఅదుపు లేకుండాపోవడం దురదృష్టకరం. ఇక విషపూరితమైన వ్యర్థ రసాయనిక కలుషిత జలాలను శుద్ధిచేయకుండా మూసీలోకలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మూసీ పరివాహక ప్రాంతం అంతా కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. వాస్తవానికి ఈ సమస్య ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చిందికాదు. ప్రభుత్వ విధానాలు, కొందరి అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్యరోజురోజుకూ మరింతగా పెరిగిపోతున్నది. ఐదారు దశాబ్దాల క్రితం ఉన్న మూసీ పరిస్థితి ఇలా లేదు. ఈ పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామీణులు చెరువుల్లోని మంచినీరు తాగేవారు. అధికారుల నిర్వాకం ఫలితంగా మూసీతోపాటు ఎన్నోచెరువులు, కుంటలు కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఇంకా మారుతూనే ఉన్నాయి.ఆచెరువుల్లో ప్రస్తుతంచేపలు కూడా జీవించలేని పరిస్థితి ఏర్పడింది. మూసీ కాలుష్యం విస్తరించే కొద్దీ ముందు జలచరాలు, ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగా ఆ నీరు ప్రవహిస్తున్న పలు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. వర్షాకాలంలో కిలోమీటర్ల పరిధిలో దుర్గంధపూరితమైన వాసన వెదజల్లుతూ నీరు ప్రవహిస్తున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, విజయవాడలాంటి పట్టణాల్లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు.వాయుకాలుష్యం మనిషికే కాదు దేశ సుసంపన్నమైన వారసత్వకట్టడాలకు కూడా ముంపు ముంచుకొస్తున్నదని పర్యావరణశాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించినసర్వేలోనే ముప్పైతొమ్మిది నగరాల్లో 138వారసత్వ కట్టడాల పరిస్థితి వాయు కాలుష్యంవల్ల ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడైంది. 'ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రియల్లో అర్థవంతంగా పాలుపంచుకోకపోతే జాతీయ మానవాభివృద్ధిపథంలో ఆశించినమేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి కార్యక్రమం తాజా నివేదిక వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు ఇప్పటికైనా అర్థం చేసుకొని అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి.

# మద్యాన్ని మట్టుపెట్టే మనసేది?


**మహాత్ముడు జాతికి అందించిన అమృతసందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేదే. కానీ ప్రతియేడాది క్రమంతప్పకుండా మహాత్ముని వర్ధంతులు, జయంతులు అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహిస్తూ, పెంచిపోషిస్తుంటే ఏమనుకోవాలి? మద్యాన్ని తాగండి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అంటూ ప్రభుత్వమే తాగిస్తున్నదంటే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసమే ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు. సంపాదనకు ఎన్నో మార్గాలున్నాయి. వ్యక్తులు కానీ, సంస్థలు కానీ అందులో ప్రజలచేత ఎన్నికైన ప్రజాప్రభుత్వాలపై ఎంతో బాధ్యతుంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చుపెడుతూ, మరొకపక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడుచేసుకునే విధంగా ప్రభుత్వాలే వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి?ఎవరికి చెప్పుకోవాలి?**

దామెర్ల సాయిబాబ

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి వంటబట్టడం లేదు. మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎన్నిలక్షల కుటుంబాలు ఈ మద్యం రక్కసి కోరల్లో చిక్కి చితికిపోతున్నాయో పాలకులకు తెలియంది కాదు. కోట్లాది మంది ప్రజల ఆరోగ్యంపై మద్యం పంజా విసురుతుందనే విషయం తెలియనివారు లేరు. అయినా పాలకులు ఈ వ్యాపారాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. దేశంలో పెరుగుతున్న నేరాలు, ఘోరాలకు మద్యం కారణాల్లో ఒకటనేది కాదనలేని వాస్తవం. మానవజాతిని పట్టిపీడిస్తున్న ఈ రక్కసిని పారద్రోలేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. మహాత్ముడు జాతికి అందించిన అమృతసందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేదే. కానీ ప్రతియేడాది క్రమంతప్పకుండా మహాత్ముని వర్ధంతులు, జయంతులు అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహిస్తూ, పెంచిపోషిస్తుంటే ఏమనుకోవాలి? మద్యాన్ని తాగండి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అంటూ ప్రభుత్వమే తాగిస్తున్నదంటే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసమే ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు. సంపాదనకు ఎన్నో మార్గాలున్నాయి. వ్యక్తులు కానీ, సంస్థలు కానీ అందులో ప్రజలచేత ఎన్నికైన ప్రజాప్రభుత్వాలపై ఎంతో బాధ్యతుంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చుపెడుతూ, మరొకపక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడుచేసుకునే విధంగా ప్రభుత్వాలే వ్యవహారిస్తే ఎవరిని నిందించాలి?ఎవరికి చెప్పుకోవాలి? ఇదంతా ఒక ఎత్తు అయితే మద్యంమత్తులో జరుగుతున్న నేరాలు, ఘోరాలు అన్నీఇన్నీకావు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతంపైగా మద్యం మత్తులో ఉన్నవారే. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో కానీ, అంతకుముందు, ఆ తర్వాత ఇటీవల తెలుగురాష్ట్రాల్లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యల్లో కూడా నిందితులు మద్యం మత్తులో తూగుతున్నవారే. ఈ మద్యంమత్తులో మానవ సంబంధాలు, నైతిక విలువలకు తిలోదకాలిచ్చి భార్యలను, తల్లులను, పిల్లలను, మట్టుపెడుతున్న తాగుబోతులు ఎందరో ఉన్నారు. ఇక ప్రమాదాల విషయం చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యంమత్తుకు సంబంధించినవే. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అన్నెంపున్నెం ఎరుగని అమాయకులను బలి తీసుకుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నారు. హైదరాబాద్ నగరంలో చూసినా యువత మద్యంమత్తులో తూగుతూ మితిమీరిన వేగంతో ఎంతమందిని పొట్టనపెట్టుకున్నారో,ఎన్ని కుటుంబాల్లో చిచ్చుపెట్టారో లెక్కేలేదు. ఆ కుటుంబాలు దుఃఖసాగరం నుండి ఏళ్లతరబడి కోలుకోలేకపోతున్నాయి. ఎవరు ఎన్ని సంతాపాలు చెప్పినా, ఓదార్పుమాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. వారి గర్భశోకాన్ని తీర్చలేవు. ఆమధ్య సికింద్రాబాద్‌లో ఉదయమంతా పనితో అలిసిపోయి రోడ్డుపక్కనే చిన్నగుడిసెలో నిద్రిస్తున్న యువకుడిని తాగిన మత్తులో కారునడిపి పొట్టన పెట్టుకున్నాడొక వాహనదారుడు. భర్తను కోల్పోయిన ఆ ఇల్లాలు దుఃఖం మాటల్లో తీర్చగలమా? ఇలా ఎందరో భిక్షగత్తెలుగా మారిపోయారు. గతంలో రాజధాని నడిబొడ్డులో పట్టపగలు అందరు చూస్తుండగా మద్యం మత్తులో జరిగిన ప్రమాదంలో చిన్నారితోసహా ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో అందరి హృదయాలను కలిచివేసింది. పెద్దఎత్తున చర్చ జరిగింది. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు పెద్దపెద్ద ప్రకటనలు కూడా చేశారు. ఆ తర్వాత కూడా యథావిధిగానే జరుగుతున్నాయి. ఔటర్‌రింగ్ రోడ్డుపై కొందరు మద్యంమత్తులో మోటార్ సైకిల్, కార్లతో చేస్తున్న విన్యాసాలు ఎందరిని బలితీసుకుంటున్నాయో ఒక్కసారి మనస్సుపెట్టి ఆలోచించాలి. ప్రమాదాల్లో శాశ్వత అంగవికలురై, కుటుంబ సభ్యులకు భారమై దుర్భరంగా జీవితం సాగిస్తున్న అభాగ్యులెందరో ఉన్నారు. మద్యం వినియోగం పెరిగే కొద్దీ ప్రమాదాల సంఖ్యకూడా పెరిగిపోతున్నది. వాస్తవంగా చూస్తే


## ఒక్క మాట

రోడ్లు అభివృద్ధికి సోపానాలు అంటారు. అలాంటి సోపానాలు, మరొకపక్క అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్న వాహనాలే కేవలం మద్యంతాగి నడపడంవల్ల నిత్యం మృత్యుకూపాలుగా మారుతున్నాయి. మొన్న హైదరాబాద్ శివారులో వివాహానంతరం వరుడు ఇంటికి వెళ్తున్న డిసిఎం వ్యాన్ కేవలం మద్యం మత్తులో ఉన్నడ్రైవర్ నడపడంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొంది. పెళ్లిబృందంలోని ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మరణించగా మరోపది మంది వరకు గాయపడ్డారు. కేబిన్‌లో కూర్చొని ఉన్న పెళ్లికూతురుకి రెండుకాళ్లు విరిగిపోగా వరుడికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పెండ్లికుమార్తె గురువారం మరణించింది.తాము చేయని తప్పుకు అల్లారు ముద్దుగా పెంచుకొన్న తమ బిడ్డకు వివాహం చేసి పెండ్లికూతురుగా అత్తవారింటికి పంపిన కొన్ని గంటల్లోనే కాళ్ల పారాణి ఆరకముందే తీవ్రగాయాలపాలై ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి ప్రాణలు వదిలితే,పెండ్లి పందిరిలో శవాన్ని పెట్టి అంత్యక్రియలు నిర్వహించిన ఆ తల్లితండ్రుల గర్భశోకం ఏమిచ్చి తీర్చగలం? ఏ ఓదార్పు మాటలు వారికి ఊరట కలిగిస్తాయి? ఆ వాహనం నడిపిన డ్రైవర్ మద్యం మత్తే ఈ దారుణానికి కారణం. పోనీ కనీసం భవిష్యత్‌లోనైనా ఆ డ్రైవర్ మద్యం తాగి వాహనాలు నడపకుండా చేయగల్గుతారా? అంటే అదీలేదు. ప్రమాదాల్లో వేలాది మంది మృతి చెందుతున్నారు. ఎందరో క్షతగాత్రులవుతున్నారు. వీటిలో అధికశాతం మద్యంమత్తులో వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయి. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పారద్రోలేందుకు పాలకులకు మనస్సు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం. మద్యపాన నిషేధం అమలు, ఆచరణలో ఎన్నో కష్టనష్టాలున్నాయని, ప్రధానంగా పొరుగు రాష్ట్రాల్లో నిషేధించకుండా తెలుగు రాష్ట్రాల్లో నిలిపివేస్తే ఆశించిన ప్రయోజనాలు చేకూరవనేది ఒక వాదన.అక్కడి నుంచి మద్యం వ్యాపారులు నిషేధించిన రాష్ట్రాలకు తరలిస్తారనేది వాస్తవమే కావొచ్చు. కానీ మద్యంనిషేధం మన తెలుగురాష్ట్రాలనుంచే ఎందుకు ఆరంభం కాకూడదో ఆలోచించాలి. మద్యనిషేధం మొట్టమొదటి సారిగా అమలులోకి వచ్చినప్పుడు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16 ఆంధ్ర జిల్లాల్లో విజయవంతంగా నిషేధాన్ని అమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించే ప్రయత్నం పెద్దఎత్తున చేశారు. ఫలితంగా ఆనాడు తాగుబోతులకు సమాజంలో ఏమాత్రం విలువ ఉండేదికాదు. ఒకరకంగా సామాజిక బహిష్కరణకు గురైనట్లు భావించేవారు. అందుకే ఎక్కడో రహస్యంగా మద్యం సేవించినా పదిమందిలోకి రావడానికి భయపడేవారు. ప్రభుత్వం చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తూనే మద్యం సేవించిన వారిని బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారంటే ఆనాటి పాలకులు ఎంత త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేశారో అర్థం చేసుకోవచ్చు. ఒక దశలో రాష్ట్ర రాజకీయాలు కూడా సారారాజుల ముందు దాసోహం అనే పరిస్థితి ఏర్పడింది. ఆ తరుణంలో నెల్లూరు జిల్లాలో ఉద్యమం ఉవ్వెత్తున లేచి రాష్ట్రమంతా విస్తరించింది. కొందరు స్వాతంత్ర్య సమర యోధులు, మరికొందరు అధికారులు పరోక్షంగానో, ప్రత్యక్షంగానో తమవంతు సాకారం అందించడంతో 1994 ఏప్రిల్‌లో సారాను నిషేధిస్తూ పాక్షిక మద్యనిషేధాన్ని ప్రకటించారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉంటూ అధికారపీఠాన్ని అధిష్టించేందుకు ఆరాటపడుతున్న తెలుగుదేశం అధినేత ఎన్టీరామారావు పాక్షిక నిషేధంతో ఆశించిన ఫలితాలు రావని, సంపూర్ణ మద్య నిషేధమే సరైన మార్గమని పిలుపునిచ్చారు. ఆ ఎన్నికల్లో ఆ నినాదం తెలుగుదేశం పార్టీకి ఎంతగానో ఉపయోగపడింది. తెలుగుదేశం పార్టీ గద్దెనెక్కింది. వేలాదిమంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు సమక్షంలో హైదరాబాద్‌లోని లాల్‌బహుదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ఎన్టీరామారావు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే సంపూర్ణ మద్యనిషేధాన్ని ప్రకటిస్తూ మొదటి ఫైల్‌పై సంతకం చేశారు. ఆ తర్వాత వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మద్యం అమ్మకానికి తెరలేపింది. మళ్లీ మద్యపాన నిషేధాన్ని కాంగ్రెస్ నేతలు వాడుకున్నారు. దశలవారీగా తగ్గిస్తామని ఉపన్యాసాలే కాదు మేనిఫెస్టోలో కూడా చేర్చారు. ఆనాటి నుంచి మద్యం వ్యాపారం అంతకంతకు పెరుగుతూ వస్తున్నది. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. మద్యాదాయమే ప్రభుత్వాలకు ప్రధాన ఆదాయంగా మారిపోయింది. మొత్తం మీద మద్యంరక్కసి అదుపుతప్పిపోతున్నది. మద్యంతో చితికిపోతున్న కుటుంబాల ఆవేదన పాలకులకు అర్థంకావడం లేదు. రోగమొక్కటైతే మందు ఒకటి ఇస్తున్నట్లుగా ఉంది. ●



స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.

రమణమహర్షి




ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.

అరిస్టాటిల్

# ఎన్నికల్లో ప్రజావసరాలే ప్రధాన అజెండా కావాలి!

ఐ.ప్రసాదరావు


రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో (లోక్‌సభ ఎన్నికలు) ప్రధాన రాజకీయ పార్టీలు, ప్రజల జీవితాలను మెరుగుపరిచే అంశాలను పరిగణనలోకి తీసుకొని, వారి వారి అజెండాలను రూపుదిద్దుకుని, ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగాలి. ప్రజలు తమ కాళ్లపై తాము స్వతంత్రంగా బతికే పరిస్థితి నెలకొనే విధంగా రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోను సిద్ధం చేసుకోవాలి. ముఖ్యంగా భవిష్యత్ ఎన్నికల్లో యువఓటర్లే కీలకం. రాజకీయ పార్టీల భవితవ్యం నిర్ణయిస్తారు అని గ్రహించాలి. ముఖ్యంగా నిరుద్యోగం రూపుమాపుతాం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం అనే భావన యువతలో కలిగించాలి. అలాగే 2004 సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానం రద్దు చేసి,పాత పెన్షన్ విధానం పునఃప్రారంభం చేయుట ద్వారానే ఉద్యోగులు ఆయా పార్టీలకు మద్దతు ఇచ్చే పరిస్థితి కనపడుతోంది. తాజాగా హిమాచల్‌ప్రదేశ్,కర్ణాటక ఎన్నికలు ఈ విషయాన్ని రుజువు చేశారు. ఇక సామాన్య ప్రజలకు ఉచితాలు, సంక్షేమ పథకాలు ఇబ్బడిముబ్బడిగా వడ్డించే కంటే నిత్యావసర వస్తువుల ధరలు నిర్ణయం చేసే భరోసా కల్పించాలి. ముఖ్యంగా అందరికీ విద్యవైద్యం అందించేందుకు పార్టీలు సమాయత్తం కావాలి. అప్పుడు మాత్రమే ప్రజలు అండగా ఉండే అవకాశం ఉంది. ఈ దశాబ్దకాలంగా పెట్రోల్, డీజిల్ గ్యాస్‌ధరలు భారీగా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు జీవితాలు దుర్భరం అవుతున్నాయి. ముఖ్యంగా కొవిడ్ కాలంలో ప్రజలు పడిన యాతన ముఖ్యంగా లాక్‌డౌన్ కాలంలో మొదలైన ఇబ్బందులు నేటికీ వెంటాడుతున్నాయి. ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా ప్రయత్నాలు చేయాలి. ప్రజల మధ్యన కుల,మత, ప్రాంతీయ భాషా చిచ్చులు పెట్టే సంస్కృతికి అన్ని రాజకీయపార్టీలు స్వస్తి పలకాలి. లౌకిక ప్రజాస్వామ్య విలువలకు పెద్దపీట వేయాలి. ముఖ్యంగా మన భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం అనే భావనకు కట్టుబడి ఉంటూనే ఆయా





పార్టీల వైపు ప్రజలు చూస్తారు అనే విషయం మరువరాదు. ఏ రాజకీయ పార్టీకైనా ఆయా ప్రాధాన్యతను బట్టి కొంత సాలిడ్ ఓటు బ్యాంకు ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో వివిధ శాసన సభల ఎన్నికల్లో, లేదా లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన వారిలో ఎక్కువగా స్వల్ప మెజారిటీతో విజయం సాధిస్తున్నారు అనే వాస్తవాన్ని గ్రహించాలి. ఓటర్ల సంఖ్య మాత్రం మైనారిటీ వర్గాల ప్రజలు, మేధావులు, యువత, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులే అని అన్ని పార్టీల వారు గ్రహించి ముందుకు సాగాలి. అందుచేతనే రాబోయే ఎన్నికల్లో ప్రతీ రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోను అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో తయారు చేసుకోవాలి. కేవలం విద్వేష ప్రసంగాలు, తాత్కాలిక ఉద్రేకాల ద్వారా కుల,మత, ప్రాంతీయ భాష వంటి విషయాల ద్వారా ఓట్లు దండుకుందాం అని అనుకుంటే పప్పులో కాలేసినట్టే.భారతదేశాన్ని భవిష్యత్తులో ఒక అభివృద్ధి చెందిన దేశంగా నిర్మించాలంటే ముఖ్యంగా భారత రాజ్యాంగం ఆశయాలకు అనుగుణంగా పార్టీల పనితీరు, మేనిఫెస్టో ఉండాలి. ప్రభుత్వ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ మానుకోవాలి. కేవలం దేశ సంపద కొంతమంది పెట్టుబడిదారుల చేతిలో పెట్టడం మానుకోవాలి. వ్యవసాయ ఉత్పత్తిరంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో అధికార పక్షం, ప్రతిపక్ష పార్టీలను గౌరవించాలి. వారిచ్చే సూచనలు సలహాలు పాటించాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైనవారు అధికారం ఉంది కదా అని నియంతల వలే పాలన చేస్తే భవిష్యత్తు భంగపాటుతప్పదు. ఇది చరిత్ర చెబుతున్న వాస్తవం. ప్రస్తుత కాలంలో మనదేశంలో పాలకులు చరిత్రను తిరగరాసే పనిలోపడ్డారు. ఒంటెద్దుపోకడపోతే, భవిష్యత్తులో వీరి చరిత్ర ప్రశ్నార్థకంగా మారుతోంది. చరిత్ర ద్వారా గత తప్పులు గ్రహించి, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి. ముఖ్యంగా మనదేశంలో ప్రజలు, ఓటర్లు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకున్న సంఘటనలు గతంలో చాలా ఉన్నాయి. చాలా మంది పాలకులను, పార్టీలను తమ ఓటు ద్వారా భవిష్యత్తు లేకుండా చేసిన విషయం తెలిసిందే. కావున రాబోయే ఎన్నికల్లో ప్రతీ రాజకీయ పార్టీ తమ విజయానికి అనుగుణంగా ప్రజల భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి. అందరికి భరోసా కల్పించాలి. అప్పుడు మాత్రమే ఆయా పార్టీలు అధికార పగ్గాలు చేపట్టి మంచి పాలన అందిస్తారు అని అందరూ భావిద్దాం. ●

# ప్రజావాక్కు



## వాస్తవాలే ప్రామాణికం!

గత ఎన్నికల నాటికంటే ఇప్పుడు తమ బలం పెరిగిందని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అంటున్నారు. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ 40 శాతం ఓట్లు సాధించగా,జనసేన వామపక్ష కూటమి 8 శాతం ఓట్లు సాధించింది. తాజాగా శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించగా, జనసేన పార్టీ అసలు పోటీ చేయలేదు. పొత్తులో ఉన్న బిజెపిపార్టీ ధరావతులుకోల్పోయింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి,వ్యతిరేకత ఉందనడంలో భిన్నాభిప్రాయాలు లేవు. కర్ణాటక ఎన్నికలఫలితాలను విశ్లేషిస్తే, ప్రజలు బలమైన ప్రత్యామ్నాయ పార్టీకి పట్టంకట్టిన వైనం ప్రస్ఫుటం. ఎవరికైనా ఇదే హేతుబద్ధ ప్రామాణికం. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్నదే ప్రధానం అయితే పోటీ చేయడానికి ఆశిస్తున్న స్థానాలు త్యాగం చేయక తప్పదు. స్థానాల కంటే ప్రజల ఆకాంక్షల మేరకు కనీస ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక అవశ్యం. నేతలు ఈ దిశగా ఆలోచించి పొత్తులపై సత్వరం నిర్ణయం చేయాలి. చేసిన నిర్ణయాన్ని అమలు చేయాలి

-జి.భారతిదేవి, ఏలూరుజిల్లా

## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందచేస్తున్న ఆర్ఎంపి, పిఎంపిలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శిక్షణ తరగతులు నిర్వహించి సర్టిఫికెట్లు అందచేయాలి. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు చేరువగా ఉండి,వైద్యసేవలుఅందించి సుమారు యాభై మంది ఆర్ఎంపి, పిఎంపిలు ప్రాణాలు కోల్పోయారు. 2014లో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తింపు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదు.

-ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

## అక్రమ కట్టడాలను నిరోధించాలి

తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని పోలీసు స్టేషన్‌లలో ఇంటి స్థలాల పెండింగ్ కేసులలో అక్రమ నిర్మాణాలు ఇంటి స్థలాల కబ్జాలకు సంబంధించిన కేసులు కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉండి దరఖాస్తుదారులు న్యాయం జరగాలని చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి స్థలాల ఆక్రమణ కబ్జాదారులకట్టడాలను నిర్మూలించాలి.మహిళలకు వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ న్యాయం చేయాలి. అక్రమ కట్టడాలను నిరోధించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## నిరుద్యోగులు మోసపోవద్దు!

వివిధ ప్రభుత్వశాఖల్లో విద్యాలయాల్లో ఖాళీలు ఉన్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు అధికార పార్టీ నేతలు, దళారులు నిరుద్యోగుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బు గుంజుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. నిరుద్యోగులు ఇలాంటి వారి ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దు. ఉన్న ఉద్యోగులకే జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇంకా కొత్తగా నియామకాలు ఎండమావే. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న దుర్బుద్ధితో నిరుద్యోగులకు వల వేస్తున్నారు. పోలీసు స్టేషన్ల చుట్టూ తిరిగినా పోయిన డబ్బు తిరిగి రాదు. ఎదురు కేసులు పెట్టే దుస్థితి నెలకొంది. వాస్తవ పరిస్థితి గుర్తెరిగి నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ప్రజాధనం వృధా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటిల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలనసాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు.కనీసం ఆవ్యర్థాలను కూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## హైకోర్టు జడ్జీల ఖాళీలు భర్తీ చేయాలి

తాజాగా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదోన్నతిపై సుప్రీంకోర్టుకు బదలీ కావడంతో రాష్ట్ర హైకోర్టులో ఖాళీగా ఉన్న జడ్జీల పోస్టులు ఏడుకు పెరిగాయి. పలు కారణాలతో ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ వివాదాస్పద నిర్ణయాలతో ప్రతి చిన్న విషయానికి సామాన్యులు సైతం కోర్టు గుమ్మం ఎక్కవలసి వస్తున్నది. దీంతో కేసుల సంఖ్య రోజురోజుకీ అనూహ్యంగా పెరిగిపోతున్నాయి.ప్రజలకుసత్వర న్యాయం చేకూరాలంటే ఖాళీగా ఉన్న జడ్జీల పోస్టులు సత్వరం భర్తీ చేయాలి.అలాగే జిల్లా సబార్డినేట్‌కోర్టుల, వివిధ ట్రిబ్యునల్ లోకాయుక్త కార్యాలయాల్లో ఖాళీలను యుద్ధ ప్రాతిపదికపై భర్తీ చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

# వడదెబ్బకు విలవిల్లాడుతున్న జనం

ఆళవందార్ వేణుమాధవ్

ఈ సంవత్సరం గతంలో లేనివిధంగా దేశంలో అధిక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో బయటకు వెళ్తే వడదెబ్బ తగలడం మాత్రం ఖాయం. ఎండలో ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా తిరిగితే శరీరం అదుపు తప్పుతుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ బలహీనపడి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. చల్లని మట్టి కుండలో నీళ్లు తాగుతూ శరీరాన్ని సమతులంగా ఉంచుకోవడం ద్వారా వడదెబ్బ నుంచి బయటపడొచ్చు.చాలా మంది బయట తిరిగితేనే వడదెబ్బ తగులుతుందని భావిస్తారు. అయితే ఇంట్లో కూర్చున్నవారికికూడా వడదెబ్బ తగులుతుంది. ఇంట్లో ఎక్కువ వేడి, ఉక్కపోత ఉన్నప్పుడు శరీరంలో నీటి శాతం తగ్గిపోయి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది. మనదేశంలో 90 శాతం భూభాగం వేడి గాలులకు గురయ్యే ప్రమాదం ఉందంటున్నారు. ఆ పరిణామాల ప్రభావం మేరకు ఉదయం నుంచే ఎండ భగభగ మండిపోతుంది. దేశవ్యాప్తంగా ఇవే పరిస్థితులు ఉంటున్నాయి. 2050 నాటికి దేశంలోని 24 నగరాల్లో వేసవి ఉష్ణోగ్రతల సగటు 35 డిగ్రీలకు మించిపోనుందని ఓ అంచనా తెలుపుతుంది. ప్రపంచంలో అధిక వేడి ఉంటున్న దేశాల్లో భారత్ ఒకటి కావడం ప్రమాద సంకేతమని అంటున్నారు. అలాగే ప్రకృతి విపత్తుల పరంగా రాష్ట్రంలో వడగాలులు ఎక్కువగా ప్రాణాలు తీస్తున్నాయి. భానుడి భగభగలతో రాష్ట్రంలో గత మూడు,నాలుగు రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. ఈ వడ దెబ్బకు ముగ్గురు మరణించారు. ఈసారి వడగాలులు తీవ్రత పెరగనుందని అందుకు తగ్గట్టుగా కేంద్ర,రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు రాబోయే నీటి ఎద్దడిని తట్టుకునేలా వేసవి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాల్సి ఉంది. శరీర సాధారణ ఉష్ణోగ్రత 98.4 డిగ్రీల ఫారెన్ హీట్ ఉంటుంది. అంతకంటే ఎక్కువైతే జ్వరం వస్తుంది. మన శరీర ఉష్ణోగ్రతలు 101 డిగ్రీల ఫారెన్‌హీట్‌కు పెరిగితే వడదెబ్బకు గురైనట్లు గుర్తించాలి. ఎండలో ఎక్కువగా తిరడం వల్ల గుండె లయ తప్పుతుంది. శరీరంలోని శక్తినంతా పీల్చేసిన అనుభవం కలుగుతుంది. మెదడు కూడా సమతుల్యత తప్పుతుంది. ఈ పరిస్థితిని తట్టుకోలేకపోతే మరణాలు సంభవిస్తాయి. వడదెబ్బ



వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గి చెమటపట్టడం నిలిచిపోతుంది. నాడివేగం పెరుగుతుంది. శరీరం అదుపు తప్పుతుంది. కళ్లు మసకబారుతాయి. వెంటనే నివారణ చర్యలు చేపట్టకపోతే కోమాలోకి జారుకుంటారు. పొడి చర్మం ఉండేవారు త్వరగా వడదెబ్బకు తగిలే అవకాశం ఎక్కువ. శరీరంలోని రక్తకణాలు కుంచించుకుపోవడం వల్ల కిడ్నీలు, లివర్ దెబ్బతింటాయి. వడదెబ్బ యాక్సిడెంట్ లాంటిది. అనుకోకుండా సంభవిస్తుంది. 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, చిన్నారులు, క్రీడాకారులు, గర్భిణీలు, బాలింతలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయులు, మద్యం ఎక్కువగా తాగేవాళ్లు, అతిగా ఔషధాలు తీసుకొనేవారు సైతం జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో ఎక్కువ సేపు ఎండలో పనిచేసే కూలీలు, కార్మికులు, ఉద్యోగులు చాలా జాగ్రత్తగా ఉండాలి. కొందరికి కళ్లు లాగుతాయి. తలనొప్పి వస్తుంది. వడదెబ్బ ప్రభావం ఎక్కువగా ఉంటే వాంతులు, విరేచనాలు ఏర్పడతాయి. శరీర ఉష్ణోగ్రత బాగా పెరుగుతుంది. జ్వరం వస్తుంది. దాహం ఎక్కువగా ఉంటుంది.తలతిరగడం, మతి కోల్పోవడం వంటి లోపాలు కనిపిస్తాయి. వేసవిలో ఈజాగ్రత్తలు పాటించాలి.వడదెబ్బ తగిలినతర్వాత మళ్లీ ఎండలోకి వెళ్లకూడదు. విశ్రాంతి తీసు కోవాలి. వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని ప్రదేశంలోకి తీసు కెళ్లాలి. శరీరాన్ని ఐస్ లేదా నీటితో తుడవాలి. వెంటనే వైద్యుడి వద్దకువెళ్లాలి. వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తలకు క్యాప్‌పెట్టుకోవాలి. గొడుగు తీసుకెళ్లాలి.రోజుకు ఐదారు లీటర్లకు తగ్గకుండా నీరుతాగాలి. సమయానికి తగిన ఆహారం తీసుకోవాలి. ఉప్పు కలిపిన ద్రవాలు తాగాలి. వదులైన కాటన్‌దుస్తులు ధరించాలి. వేసవిలో శీతల పానీయాలు అంత మంచివి కాదు. వాటికి బదులు కొబ్బరి బోండాలు, మజ్జిగ తాగాలి. వడదెబ్బ వల్ల కళ్లు పొడిబారే అవకాశం ఉంది. కాబట్టి బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా సన్‌గ్లాసెస్ పెట్టుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా నీళ్ల బాటిల్ లేదా ఓఆర్ఎస్ వెంట తీసుకొని వెళ్లాలి. ఈ చిట్కాలు పాటిస్తే వడదెబ్బ నుంచి సురక్షితం. ఈ వేసవిలో కీరదోస ముక్కల్ని ఎక్కువగా తినాలి. దీనివల్ల శరీరానికి నీటితో పాటు పోషకాలు కూడా అందుతాయి. మలబద్దక సమస్య కూడా తగ్గుతుంది.శరీరంలో నీటి శాతాన్ని పెంచే పుచ్చకాయ, కొబ్బరి నీళ్లు తాగాలి. ఈకాలంలో సలాడ్స్, కాయగూరలు, ఫ్రూట్ జ్యూస్‌లు తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## 23న శ్రీ సురభి గోరక్ష దీక్షా యాగం

**అమలాపురం టౌన్, మే 18 ప్రభాతవార్త :** మే నెల 23 నుంచి శ్రీ సురభి గోరక్ష దీక్షా యాగం అమలాపురం లో ప్రారంభం కానుంది. లక్ష ఆవు పిడకలతో ఆరు రోజుల పాటు జరగనుంది. ఈ కార్యక్రమానికి సంబందించిన ఆహ్వాన పత్రికలను గీతా ఆశ్రమ నిర్వాహకులు అందిస్తున్నారు. అందులో భాగంగా మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ ను కలసిన వారిలో యాగ నిర్వాహకులు కిరణ్ శర్మ, గీతా ఆశ్రమ నిర్వాహకులు ఆకుల బాబీ, కోకా రాంబాబు తదితరులు ఉన్నారు .





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అమలు చేయడంలో సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాం

⏭ కలెక్టరు మాధవీలత

రాజమహేంద్రవరం మే 18, ప్రభాత వార్త : భారత ఎన్నికల కమీషన్ సూచిస్తున్న గైడ్ లైన్స్ ను ఎప్పటికప్పుడు అనుసరించాల్సి ఉంటుందని ఇ.ఆర్.ఓ. నెట్ 2.0 పై అవగాహన కలిగి ఉండాలని, గోడౌన్ల గుర్తింపు సేఫ్టీ మెజర్స్ తో ఉండాలని బెల్ కొత్త ఈ.వి.ఎం. లు జూన్ నుండి జిల్లాలకు రానున్నాయని ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా తెలిపారు. గురువారం మధ్యాహ్నం అన్ని జిల్లాల డి.ఈ.ఓ.లు, మరియు జిల్లా కలెక్టర్ లతో వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించగా స్థానిక కలెక్టరు ఛాంబరు నుండి జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మున్సిపల్ కమీషనర్ కే. దినేష్ కుమార్, డిఆర్వో జి.నరశింహులు ఎ.ఈ.ఆర్.ఓ లు పాల్గొన్నారు.

- తరువాయి 6లో..

## జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో పాల్గొననున్న సిఎం

• అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు • హెూం మంత్రి తానేటి వనిత





రాజమహేంద్రవరం బ్యూరో మే 18, ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ ఈ నెల 24 వ తేదీ బుధవారం తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో పర్యటించనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర హెూం మంత్రి డా.తానేటి వనిత పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో ఎంఎల్సీ సీయం కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్ , జిల్లా కలెక్టరు డా. కె. మాధవీలత, ఎస్పీ సి హెచ్.సుధీర్ కుమార్, మున్సిపల్ కమీషనర్ కే. దినేష్ కుమార్ ల తో కలసి సిఎం పర్యటన పై ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హెూం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ, మే 24వ తేదీ బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కొవ్వూరు పట్టణంలో పర్యటన నేపథ్యంలో అధికారులు తమ కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించి , అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి సిఎం పర్యటన విజయవంతం చేయాలన్నారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున అందుకు తగిన విధంగా ముందస్తు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర స్థాయి జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాల్గొననున్న దృష్ట్యా హాజరయ్యే అధికారులు అప్రమత్తతో వారికి కేటాయించిన

- మిగతా 6లో..



## ఖరీఫ్ కు సాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు

• సంబంధిత అధికారులను ఆదేశించిన కలెక్టర్ హిమాన్ను శుక్లా

- తరువాయి 2లో..

## ఈ నెల 22న కాకినాడలో మినీ మహానాడు 27, 28 తేదీల్లో రాజమండ్రిలో భారీ మహానాడు

• ఆర్బీకె నిర్దేశకాలతో ధాన్యం కొనుగోలు చేయాలి

• కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల



**కాకినాడ సిటీ,మే 18,(ప్రభాతవార్త) :** ఈనెల 22వ తేదీన కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో మినీ మహానాడును నిర్వస్తున్నామని ఈ మహానాడుకు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులను ఆహ్వానిస్తున్నట్లు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ శతవసంతాల సందర్భంగా ఆయా జిల్లాల్లో నిర్వహించిన ఈ మినీ మహానాడులకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఈనెల 27, 28 తేదీల్లో రాజమండ్రిలో భారీ ఎత్తున మహానాడుని నిర్వహిస్తున్నామని 27న లక్ష మందికి, 28న రెండు లక్షల మందికి భోజన వసతిని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గురువారం కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో జ్యోతుల విలేకరులతో

- తరువాయి 6లో..



## వృద్ధ దంపతులకు అండగా ఎమ్మెల్యే చిర్ల జగ్గి రెడ్డి

ఆత్రేయపురం, మే 18, ప్రభాతవార్త: ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రావూరి పెద వెర్రియ్య - సుబ్బాయమ్మ దంపతులను ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కలిశారు. వారు నివాసం ఉంటున్న రేకుల షెడ్డు కు సీలింగ్ నిమిత్తం రూ. 15వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

## పేద ప్రజల సంక్షేమంపై రాజకీయం హేయమైన చర్య

⏭ ఇళ్ళ స్థలాలను స్మశానంతో పోల్చటం బాధాకరం

⏭ లోకేష్ మాటలపై ఆగ్రహం వ్యక్తం చేసిన జమ్మలమడక

**కాకినాడ రూరల్ ,మే18,(ప్రభాతవార్త):** రాష్ట్రంలో ప్రతి పేదవాడికి గూడు కల్పించాలనే లక్ష్యం కోసం సీఎం జగన్ మోహన్ రెడ్డి పని చేస్తుంటే పేద ప్రజల సంక్షేమంపై తెలుగుదేశం పార్టీ రాజకీయం చేయడం హేయమైన చర్య అని వైసిపి మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్, పౌరసరఫరాల డైరెక్టర్ జమ్మలమడక నాగమణి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో

- తరువాయి 6లో..



## జగన్ పాలనకు చరమగీతం

### టిడిపి ఇంచార్జ్ ఆనందరావు

**అమలాపురం, మే18,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్ దుర్మార్గ పాలన పట్ల ప్రజలు విసిగి వేసారి పోయారని, ఆయన పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు.'ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ముగింపు సందర్భంగా అమలాపురం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ పాలనను ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి అని జనం గగ్గోలు పెడుతున్నారని ఆయన చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలతో జనం విలవిల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇల్లు నిర్మించుకుందామంటే సిమెంట్ కొనలేం,ఇసుక కొనలేం అని గగ్గోలు పెడుతున్నారని ఆయన చెప్పారు. రూ. 550 ఉండే వంట గ్యాస్ సిలిండర్ ధర రూ1200 అయ్యిందని, రూ.70 మంచినూనె రూ200 అయ్యిందని ఇలా ఏ వస్తువు చూసినా



మూడు రెట్లు పెరిగాయని ఆరోపించారు. ప్రతి కుటుంబం పైనా నెలకు రూ.5 వేల నుండి రూ.10 వేలు ఆర్థిక భారం పడిందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బిసిల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఆయా కార్పొరేషన్ల ద్వారా వైసీపీ

⏭ తరువాయి 6లో..

## పల్లంలో ప్రభుత్వ భూమిని కప్పెస్తున్న అక్రమార్కులు

• అడ్డుకున్న వారిపై దౌర్జన్యం, పోలీసులకు పిర్యాదు చేసిన బాధితులు

• మట్టి ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్న రెవెన్యూ



కాట్రేనికోన మే18(ప్రభాతవార్త) మండల పరిధిలోని పల్లం గ్రామంలో సర్వే నెంబర్ 648/2లో ఉన్న 0.39సెంట్ల ప్రభుత్వ భూమిని ఇదే గ్రామానికి చెందిన మల్లాడి ప్రసాద్, మల్లాడి ధర్మారావు, తో పాటు మల్లాడి వెంకటేశ్వరరావు కుమారుడు ఆక్రమించుకున్నారు. గత రెండు రోజులుగా ఈభూమిని మట్టి తో కప్పేస్తున్నారు.దీంతో పాటు మురుగు నీరు దిగే కాలువను

⏭ తరువాయి 6లో..

### ఈ నెల 22న కాకినాడలో మినీ మహానాడు

### 27, 28 తేదీల్లో రాజమండ్రిలో

# భారీ మహానాడు

సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం వంద రోజులు పూర్తి చేసుకుందని ఈ యాత్రలో తమ యువనేత లోకేష్ 1250 కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు చెప్పారు. ఈ పాదయాత్రలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను లేవనెత్తి ప్రజా సమస్యలను ఎలిగెత్తి చాటడంలో ఆయన ప్రముఖ పాత్ర పోషిస్తున్నారన్నారనీ, ప్రస్తుతం రైతు కంట కన్నీరు మిగులుతుందని వారిపై ప్రభుత్వానికి ఎటువంటి ప్రేమ లేదన్నారు. తడిసిన ధాన్యాన్ని మండుటెండలో ఎండ పెడుతుంటే వైసీపీ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. రైతు పండించిన ధాన్యం ఆర్బీఐ కేంద్రాల విధానాలు అమలు కావడం లేదని వారు ఏ రైస్ మిల్లుకు ధాన్యం తీసుకువెళ్లాలో చెప్తున్నారని అక్కడికి వెళ్లిన తర్వాత తేమ, తడి, మొలకలు వచ్చాయంటూ లారీకి సుమారు 20వేల రూపాయలు నష్టం వచ్చేలా విధానాలు రూపొందించడంతో రైతులు ఆ ధాన్యాన్ని తిరిగి తెచ్చేందుకు అదనపు భారం అవుతుందని గ్రహించి వారు చెప్పిన ధరకే ధాన్యమును అమ్ముతున్నారన్నారు. రైతు కంట కన్నీరు చూడడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. ఆర్ బి కే సూచించిన విధానాల అమలు చేయాలని వారు చెప్పిన ధరకే ధాన్యం కొనుగోలు చేయాలంటూ నవీన్ సూచించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఎండీ జిలానీ, కోర్పు సాయి తేజ, బుర్రి సత్యనారాయణ, తూము కుమార్, చప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల సంక్షేమంపై రాజకీయం హేయమైన చర్య

జమ్మలమడక మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఉన్నారనీ,నవరత్నాలు పథకం ద్వారా ప్రతీ పేదవారికి సొంత ఆస్తిని సమకూర్చుతుంటే తట్టుకోలేని లోకేష్, చంద్రబాబు అవాకులు,చెవాకులు పేలుతున్నారనీ, రాష్ట్రంలో గతంలో ఎన్నడూ చూడని విధంగా కొత్త గ్రామాలు రూపుదిద్దుకుంటున్నాయనీ,అలాంటి పథకాన్ని స్మశానంతో పోల్చటం చూస్తుంటే లోకేష్ అజ్ఞానం భహిర్గతం అవుతుందని అన్నారు.చంద్రబాబు హాయంలో ఒక ఇళ్ళ స్థలం పట్టా ఇచ్చిన పరిస్థితి లేదనీ నేడు లక్షల లబ్ధిదారులకు ఇళ్ళు నిర్మించటమే కాకుండా అక్కడ మౌళిక సదుపాయాలు సైతం కల్పించటం జరుగుతుందన్నారు.కోవిడ్ లాంటి క్లిష్ట పరిస్థితిలో సైతం సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందని అన్నారు,కోవిడ్ సయయంలో చద్రబాబు,లోకేష్ హైదరాబాద్ పోయారనీ ఎద్దేవా చేసారు.ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేయడం కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు. తండ్రి కొడుకులకు ఈ రాష్ట్ర ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని 23సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పారనీ వచ్చే ఎన్నికల్లో కనీసం రెండైనా గెలవగలరా అని దుయ్యబట్టారు..పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల విషయంలో నోరు అదుపులో పెట్టుకోవాలి అని హితవు పలికారు.

## ఆదివాసీ సదస్సు జయప్రదంచేయండి

**సీతానగరం 18 మే ప్రభాతవార్త :** ఈనెల విశాఖపట్నంలో ఆదివారం జరిగే అఖిలభారత ఆదివాసీ సదస్సును జయప్రదం చెయ్యాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్ల వెంకటనాయుడు అన్నారు. మండలంలో చీపురుపల్లి గ్రామంలో జరిగిన



సమావేశంలో గోడపత్రిక ఆవిష్కరించిన అనంతరం వెంకట నాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి పేరుతో అడవి నుంచీ గెంటేసి అటవీ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తూందని వాటికి వ్యతిరేకంగా ఎందరో ప్రాణత్యాగాలు చేసినా హక్కులు అమలుకావడంలేదని అన్నారు. ప్రశ్నించేవారిపై కేసులు పెడుతూన్నారని ఆదివాసీల వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలని అందుకోసమే ఏర్పాటు చేసిన సదస్సులో ప్రజలు, ప్రజాస్వామికవాదులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలెపు రామారావు, సాకిరి భాస్కర్, జగన్నాధం, నాగన్న ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.



## తాటాకిల్లు దగ్ధం..

### రూ. రెండు లక్షలు ఆస్థి నష్టం..

**అంబాజీపేట, మే 18, ప్రభాతవార్త :** మండలంలోని మాచవరం శివారు పెచ్చెట్టివారిపాలెంలో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో తాటాకింటికి నిప్పంటుకుని రూ. రెండు లక్షలు ఆస్థి నష్టం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొప్పిశెట్టి శ్రీనివాస్ కు చెందిన తాటాకింటికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి అగ్నికి ఆహుతయ్యింది. శ్రీనివాస్ ఇంటి అటకపై పేర్చిన కొప్పిశెట్టి బాల వెంకటరమణ (బాలాజీ)కి చెందిన రూ.1.50లక్షలు విలువ చేసే 15 వేల కురిడీ కొబ్బరి కాయలు ఈ ప్రమాదంలో కాలి బూడిదయ్యాయి. స్థానికులు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికి సర్వం బూడిదపాలైపోయింది. ఈ ప్రమాదంలో గృహోపకర వస్తువులు కాలిపోయాయి. అమలాపురం అగ్నిమాపక అధికారులు సంఘటన స్థలానికి వచ్చి మంటలను అదుపు చేశారు. సుమారు రూ. 2 లక్షలు ఆస్థి నష్టం సంభవించినట్లు అగ్నిమాపక ఎల్ఎఫ్ ఎం.బలరామ్ తెలిపారు. ఆర్ఐ.ఇబ్రహీం, వీఆర్వో ఎన్.రమణ లు బాధిత కుటుంబానికి ప్రభుత్వ సాయం క్రింద బియ్యం పంపిణీ చేశారు. ఎంపీపీ వెంకటేశ్వరరావు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్పర్సన్ దొమ్మేటి సత్యమోహన్, మట్టపర్తి సాంబయ్య, విత్తనాల శేఖర్, నందెపు సూరిబాబు, మట్టా వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి నాగభూషణం తదితరులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

### ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అమలు చేయడంలో

# సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాం

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివరిస్తూ గత జనవరి మాసం 6 న తుది ఓటర్ల జాబితా 7 నియోజకవర్గాల వారీ ఓటర్ల జాబితా ప్రకటించడం జరిగిందన్నారు.

జనవరి 5 నుంచి మార్చి 31 వరకు కొత్తగా 5,915 మంది ఓటర్ల జాబితాలో చేర్చామన్నారు. జిల్లాలో ఏప్రిల్ నుంచి ఈ రోజు వరకు 6,610 మంది చేర్పులు, తొలగింపులు తదితర వాటి పై ధరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. వాటిలో ఫారం-6 ద్వారా 3684 మంది, ఫారం 7 కింద 1964 మంది, ఫారం -8 కింద 962 మంది వచ్చినట్లు తెలిపారు. జిల్లాలో ఓటర్ల జాబితా ప్రక్రియపై, ఎన్నికల విధులపై అధికారులతో సమన్వయము చేపట్టి పూర్తి అవగాహనతో నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేశారు.

ఇ.ఆర్.ఓ. నెట్ 2.0 పై అవగాహన కలిగి ఉండాలన్న కమీషన్ సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టరు మాధవీలత పేర్కొన్నారు. తూర్పుగోదావరి పరిధిలో గోడౌన్ల గుర్తింపు సేఫ్టీ మెజర్స్ తో ఉండాలనన్న కమీషన్ సూచనల మేరకు అందుకు అనువైన భవనాన్ని గుర్తించి ప్రతిపాధన పంపిస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. ఓటర్ల జాబితాలోని మార్పులు చేర్పులను బి.ఎల్.ఓ ఆధ్వర్యం లో తనిఖీ చేసి తప్పులు లేని ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. మాధవీలత ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సూచించారు. క్లెయిమ్స్, అభ్యంతరాలను వ్యక్తిగతంగా పరిశీలించి క్లోజ్ చేయాలని అన్నారు. మండల వారీగా ఓటర్ల జాబితాలను విశ్లేషించుకొని జనాభా నిష్పత్తి కి తగ్గట్టుగా ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మున్సిపల్ కమీషనర్ కే. దినేష్ కుమార్, డిఆర్వో జి.నరశింహులు, నియోజక వర్గ ఎన్నికల అధికారులు అనపర్తికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గెయిల్ (ఐ) లిమిటెడ్) ఏబీవీఎస్పి శ్రీనివాస్, రాజమహేంద్రవరం గ్రామీణ కి రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. చైత్ర వర్షిణి, కొవ్వూరు (ఎస్ సి) కి కొవ్వూరు ఆర్డీవో ఎస్. మల్లి బాబు, నిడదవోలు కి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పి ఐ పి ఆర్ ఎమ్ సి యూనిట్-కొవ్వూరు కే. గీతాంజలి, గోపాలపురం (ఎస్ సి)స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ ఏ) ఓ ఎన్ జి సి, రాజమహేంద్రవరం టిఇఎం రాజు, డిప్యూటీ కలెక్టర్ ఏ. కుమార్, తాహసిల్దార్ పవన్ కుమార్, తదితరులు హాజరయ్యారు.

## ఖరీఫ్ కు సాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు

**అమలాపురం కలెక్టరేట్,మే18, ప్రభాతవార్త :** సాగునీటి కాలువలలో పూడికతీత, అవసరమైన చోట షట్టర్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి ఖరీఫ్ పంటకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ప్రాంతాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ లో జిల్లాలో పెండింగ్ లో ఉన్న, ప్రస్తుతం జరుగుతున్న ఇరిగేషన్ పనులపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ త్రాగు నీటి ఎద్దడి లేకుండా గత సంవత్సర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట త్రాగునీటిని ప్రత్యేక వాహనాలతో సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. జూన్ మొదటి వారంలో సాగునీటిని విడుదల చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో జి పెదపూడి పంచాయతీ పరిధిలో లో లంక గ్రామాలను అనుసంధానం చేస్తూ గోదావరి నది పై నిర్మిస్తున్న వంతెన కు అనుసంధానం గా ఊచ్చులవారి పేట -చింతా వారి పేట మధ్య ప్రధాన పంట కాలువ పై నిర్మిస్తున్న వంతెనను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సఖినేటిపల్లి మండలంలోని గొంది అవుట్ ఫాల్స్ స్లూయిజ్ లకు జూన్ మొదటి వారం లోపల మరమ్మత్తులు పూర్తిచేయాలని హెడ్ వర్క్స్ అధికారులకు సూచించారు. షట్టర్లు, ఔట్ ఫాల్ స్లూయిజ్ ల మరమ్మత్తు పనులు, కాల్వపూడిక తీత పనుల కి సంబంధించి ప్రతిపాదనలు ఉంటే వెంటనే కార్యాలయానికి పంపితే త్వరగా పరిపాలన అనుమతులు మంజూరు చేస్తామని కలెక్టర్ శుక్లా ఇరిగేషన్ అధికారులకు సూచించారు .ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సీ హెచ్ సత్తిబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె. సుబ్బయ్య(డ్రైన్స్), కాశీ విశ్వవేశ్వరరావు( హెడ్ వర్క్స్ ), విజయ గోపాల్ (ఈస్టర్న్ డివిజన్ )డి. రామ్ గోపాల్ (సెంట్రల్ డివిజన్ ),పీడీ డ్వామా మధుసూధన్ , యస్ ఈ పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో

# పాల్గొననున్న సిఎం

విధులు సజావుగా నిర్వహించాలన్నారు. సిఎం కార్యక్రమాల సమన్వయకర్త, ఎం ఎల్ సి తలశిల రఘురాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కొవ్వూరు పట్టణంలో సభా వేదిక, హెలిపాడ్ కు సంబంధించిన, వాహనాలు పార్కింగ్ కోసం అనువైన ప్రదేశాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ ల మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా అధికారులు అందుకు తగిన విధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సీఎం పర్యటనకు ముందు రోజే అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ ఈ నెల 24 న కొవ్వూరు పట్టణంలో ఏర్పాటు చేసిన జగనన్న విద్యా దీవెన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరుకానున్నారన్నారు. సమయం తక్కువుగా ఉన్నందున అధికారులు వారికి కేటాయించిన విధులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 5 పర్యాయాలు పర్యటించారని పేర్కొన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా టీం వర్క్ గా పని చేస్తూ ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని విజయం చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో హెలీప్యాడ్ నుండి సభా వేధిక వరకు రోడ్ షో కు సంబందిత ఏర్పాట్లు ఆర్ ఎం సి మున్సిపల్ కమీషనర్ దినేష్ కుమార్ పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్యాలరీలకు సంబందించి వాటర్ ప్యాకెట్స్, అల్పాహారం, మెడికల్ క్యాంపులు ద్వారా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. బహిరంగ సభకు వొచ్చే ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా కార్యాచరణ ప్రణాళిక ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.

ఎస్పీ సిహెచ్. సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సిఎం పర్యటనకు సంబందించిన హెలీప్యాడ్, రోడ్ షో, సభావేదిక వద్ద కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు తో పాటు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బస్సులకు పార్కింగ్ సౌకర్యం కోసం స్థలాలు గుర్తిస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ కమీషనర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ సిఎం రోడ్ షోకు సంబందించి బారిగేడ్స్ ఏర్పాటు, ప్రజలకు తాగునీరు, సమావేశాలు అల్పాహారం అందిస్తామని, సభావేధిక వద్ద ప్రతి గ్యాలరీలో మెడికల్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందిస్తామన్నారు. ఈ సమావేశంలో యంపి మార్గాని భరత్ రామ్, డి ఆర్వో జీ. నరసింహులు, ఆర్డీవోలు ఎస్. మల్లిబాబు, ఏ. చైత్ర వర్షిణి, డి ఎమ్ హెచ్ ఓ ద. కే. వెంకటేశ్వరరావు, డీసీహెచ్ ఓ డా. సనత్ కుమారి, డీపీవో పి. జగదాంబ, డీఆర్డీఏ పీడీ సుభాషిని, డిఎల్డీవో పి. వీణాదేవి, పీడీ డ్వామా జిఎస్. రామగోపాల్, ఆర్డబ్ల్యూఎస్. ఎస్ఈ భాలశంకర్, పంచాయతీరాజ్ ఎస్ ఈ ఏబీవీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లంలో ప్రభుత్వ భూమిని కప్పేస్తున్న అక్రమార్కులు

కూడా కప్పేస్తున్న తరుణంలో ఇదే గ్రామానికి చెందిన బాధితులు ఆకుల రాంబాబు తో పాటు మరికొందరు నిలదీశారు.దీంతో అక్రమార్కులు తమ పై దౌర్జన్యం చేసారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాక ప్రభుత్వ భూమిని ,కాలువ ను అక్రమంగా కప్పేస్తున్నారని తహశీల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేసారు.గురువారం ఆర.ఐ సత్యవేణి ఆద్వర్యంలో రెవెన్యూ సిబ్బంది అక్రమంగా మట్టి తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు ,రెండు జే.సి.బి లు కప్పివేత కార్యక్రమంలో పాల్గొన్నాయని ,వీటిలో ఒకే నెంబర్ పై రెండు ట్రాక్టర్లు ఉన్నట్లు బాధితులు తెలిపారు. మూడు ట్రాక్టర్లు ,ఒక జె.సి.బి ని స్వాధీనం చేసుకుని పోలిసుస్టేషన్ కు తరలించి నట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు

## అక్షయ రామ్ కు మెరుగైన వైద్య సహాయం అందిస్తాం సుంకర వీరబాబు

**గోకవరం మే 18 ప్రభాత వార్త :** గోకవరం గత కొంత కాలం నుండి అనారోగ్య సమస్యతో బాధపడుతున్న గోకవారానికి చెందిన బాలుడు అక్షయ్ రామ్ కు మెరుగైన వైద్య సహాయం అందజేస్తామని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు. గురువారం గోకవరం ఎంపీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్షయ రామ్ వైద్య



సహాయం నిమిత్తం వారి తల్లిదండ్రులు పలుచోట్ల తిరిగారని ఎక్కడ సరియైన సహాయం అందలేదని అక్షయ్ రామ్ ఆరోగ్య పరిస్థితి గురించి కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథకు, జగ్గంపేట శాసనసభ్యులు జోతుల చంటి బాబుకు దృష్టికి తీసుకుని వెళ్ళామని వారు అన్నారు. ఈ విషయంపై స్పందించిన కాకినాడ ఎంపీ వంగా గీత బాలుడు వైద్యం నిమిత్తం 3 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల బాలునికి ఆరోగ్య శ్రీ పథకంలో వైద్యం చేయించడానికి 11 లక్షల రూపాయలు నిధులు మంజూరి చేశారన్నారు. సంబంధిత నిధులతో బాలుడిని శనివారం హైదరాబాదులోని బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి వైద్య పరీక్షలు చేయించి బాలుడికి మెరుగైన వైద్య సహాయం అందజేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా బాలుని ఆరోగ్య నిమిత్తం కృషి చేసిన కాకినాడ ఎంపీ వంగా గీత, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతులు చంటిబాబు కు ఎంపీపీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి సూరారెడ్డి, వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, పార్టీ నాయకుడు నరాల శెట్టి నరసయ్య, తో లేటి రాంప్రసాద్, మందపాటి సతీసు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనకు చరమగీతం

రాజకీయ నిరుద్యోగులకు పదవులు కట్టబెట్టడం తప్ప ఆయా సామాజిక వర్గాల పేదలను ఆదుకున్నది లేదని విమర్శించారు. అమలాపురం నియోజకవర్గంలో 70 వేల ఇళ్ళకు ఇంటింటికీ తిరిగామని, వారి నుండి సమస్యల వివరాలు సేకరించి పార్టీ కార్యాలయానికి పంపుతున్నామని తెలిపారు. ఇదేంఖర్మ మన రాష్ట్రానికి పేరిట ప్రజల వేదనను తెలుసుకున్నామని, ఇది తుగ్లక్ పాలన అని ప్రజలు గగ్గోలు పెడుతున్నారని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి మెట్ల రమణబాబు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి,జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెచెట్టి విజయ లక్ష్మిఅధికార ప్రతినిధి నల్లా స్వామి,రాష్ట్ర జోన్ 2 మీడియా కో ఆర్డినేటర్ బోళ్ల సతీష్ బాబు,రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కర్రీ రామస్వామి,పట్టణ పార్టీ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతాజీ, అల్లవరం అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ, నాయకులు భాస్కర్ల రామకృష్ణ,బత్తుల ప్రసాద్,మాక్కిరెడ్డి పూర్ణిమ,వలవలశివరావు, లంకే భీమరాజు,ఆవుపాటి గోపాల్,గిడ్ల వెంకటే, వంటేద్దు స్వామి నాయుడు,నల్లా మల్లి బాబు,పెద్దిరెడ్డి స్వామి నాయుడు,నామాడి తారక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ శ్యామ్ రాజ్ నాయక్ కు సత్కారం

**రాజమహేంద్రవరం సిటీ, మే 18, ప్రభాతవార్త :** ఉభయగోదావరి జిల్లాల్లో ప్రాముఖ్యత వహించిన వ్యవసాయ రంగానికి అనుగుణంగా 2008వ సంవత్సరంలో రాజమహేంద్రవరం నగరంలో అద్దె భవనాల్లో



ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2008వ సంవత్సరంలో కళాశాలను అద్దె భవనంలో ప్రారంభించడం జరిగింది. ఇటీవల నూతన భవనాలను కాతేరు లో గల వ్యవసాయ క్షేత్రంలో 22 ఎకరాలలో నిర్మించడానికి ఎంతో కృషి చేసిన అగ్రికల్చరల్ కళాశాల రాజమహేంద్రవరం అసోసియేట్ డీన్ డాక్టర్ చవాన్ శ్యామ్ రాజు నాయక్ ను ఎస్సీ ఎస్టీ ఉద్యోగ నాయకులు కోరుకొండ చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ సిహెచ్ శ్యామ్ రాజ్ నాయక్ మాట్లాడారు. అన్నపూర్ణగా గుర్తింపు పొందిన ఉభయగోదావరి జిల్లాలకు వ్యవసాయ కళాశాల ఎంతో ప్రాముఖ్యతమని అన్నారు. 2018 నుంచి ఈ కళాశాల నూతన భవనాలను నిర్మించడంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వం ఇచ్చిన రూ. 30 కోట్ల నిధులు ఉపయోగించి పరిపాలన భవనాన్ని, విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా వసతి గృహాలు నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, ఎన్ వెంకటరామయ్య, తాళ్లూరి రవి రాయల్, పులుమాటి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీఎమ్మెల్యే వైఖరి పై మండిపడ్డ టిడిపి బీసీ నేత బర్ల బాబురావు

**కోరుకొండ మే 18 (ప్రభాతవార్త)** తెలుగుదేశం పార్టీ యువనాయకుడు లోకేష్ బాబు పాదయాత్ర చేపట్టి వంద రోజులు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా సంఘీభావ పాదయాత్ర ప్రతి నియోజకవర్గంలో 3000 మందితో చేపట్టాలని పిలుపు ఇవ్వడం జరిగిందని, కానీ రాజానగరంనియోజకవర్గంలో లోకేష్



బాబు పాదయాత్ర మొదలు పెట్టిన రోజు నుండి వంద రోజులు పూర్తి చేసుకున్నా, ఈరోజు వరకు ఒక్క కార్యక్రమం కూడా లోకేష్ బాబు పాదయాత్రకు సంఘీభావంగా మాజీ ఎమ్మెల్యే ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ అధికార దాహం తో పార్టీ నాలుగు ఎమ్మెల్సీలు గెలవగానే ఇన్చార్జి పదవి వదులుకున్నానని చెప్పిన వ్యక్తి ,మళ్లీ నేనే ఇన్చార్జినని , రాజానగరం నియోజకవర్గంలో తిరుగుతున్నారని,పార్టీ కార్యక్రమాలు ఏకోసానచేపట్టడు, అనిఅధికార పార్టీపై పోరాటం చేయడుఅని అధికార పార్టీ చేస్తున్న అక్రమలపై నోరు విప్పడని,ప్రజా సమస్యలపై మాట్లాడడని,కానీఅధికా రంమాత్రం కావాలి అంటారన్నారు. అలాంటి వ్యక్తులను తెలుగుదేశం పార్టీ నుండి బహిష్కరించి, పార్టీని బలోపేతం చేయవలసిన అవసరం అధిష్టానానికి ఉంది అని తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ పనిదినాలు పెంచడమే లక్ష్యం-ఏపీఓ శేషవేణి

**సీతానగరం మే 18 ప్రభాతవార్త :** ఉపాధిహామీ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ లలో కూలీలను గుర్తించడం, పనిదినాలు పెంచడం కొరకు అవగాహనా కార్యక్రమం నిర్వహించామని ఉపాధిహామీ పథకం ఏపీఎం నాగ శేషవేణి అన్నారు. రఘుదేవపురం పంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పథకం కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ కూలీల సంఖ్య పెంచడం ఇప్పటికే జాబ్ కార్డులు ఉన్న కూలీలను పనిలోకి వచ్చేలా చర్యలు చేపట్టడం ఎస్సీ ఎస్టీ కులాల వారికి జాబ్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే ప్రతీ కార్డు దారునికి కేంద్రప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా పోస్ట్ ఆఫీస్ లో ఖాతాలు తెరిచి వారిని ఎంపీసీఏ కి అనుసంధానం చేస్తున్నామని అన్నారు. ఎండ వేడిమి దృష్ట్యా కూలీలకు మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచామని, ఉదయం ఐదు నుంచీ పదిన్నరవరకూ పనిలోకి వచ్చిన వారికి టెంట్లు కూడా అందుబాటులో ఉంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండుగుమిల్లి చంద్రలీల, గెద్దాడ త్రిమూర్తులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.





# ఆదిత్యలో ప్రశాంతంగా "ఎపిఇఎపి సెట్"

**గండేపల్లి మే 18 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల ఇంజనీరింగ్ కళాశాలలలో నిర్వహించిన నాల్గవ రోజు ఎపిఇ ఏపీ సెట్-2023 పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు క్యాంపస్ ఇంచార్జ్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డితెలిపారు.గురువారం ఉదయం సాయంత్రం మొత్తం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల సెంటర్ నందు 340 మందికి గాను 333 మంది,ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ నందు 300 మందికి గాను 286 మంది,ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల నందు 180 గాను 174మంది హాజరైనట్టు తెలిపారు. టెస్ట్ సెంటర్ అడ్మిన్ గా ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు ఎం.రాజబాబు,, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీకళాశాల.శ్రీనివాసులు,,ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు వీర ప్రసాద్ లు పర్యవేక్షించారు. చీఫ్ సూపరింటెండెంట్ గా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ డా. ఎమ్.శ్రీనివాస్ రెడ్డి,డా.డోలా సంజయ్ ఎస్. ,డా.ఆదిరెడ్డి రమేష్ లు పాల్గొన్నారు.



## కౌలు పత్రం కొరకు దరఖాస్తు చేసుకోండి వ్యవసాయ అధికారి గాంధీ

**శంఖవరం మే18,ప్రభాతవార్త :** ప్రతీ కౌలు రైతు కౌలు పత్రం కొరకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి పి గాంధీ రైతులకు సూచించారు.శంఖవరం,మండపం గ్రామాల్లో కౌలు రైతుల గుర్తింపు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు పలు సూచనలు ఇచ్చారు.కౌలు పత్రం వల్ల అసలు రైతులకు ఎటువంటి నష్టం లేదని,కౌలు రైతులకు కూడా ప్రభుత్వ పథకాలలో లబ్ధి పొందేందుకు వీలుగా ఉంటుందని వివరించారు. అనంతరం రైతులు అడిగిన సందేహాలకు సమాధానం ఇచ్చారు.సర్పంచ్ మాణిక్యం ,వ్యవసాయ,ఉద్యాన సహాయకులు విలియం,వికాస్,బిందు,రామలక్ష్మి, వి ఆర్ ఓ లు సీతారాం,లోవరాజు,రైతులు, మహిళలు,వాలంటీర్లు పాల్గొన్నారు.

## జనం కోసం జనసేనమహా పాదయాత్ర



**కోరుకొండ మే 18 (ప్రభాతవార్త)** కోరుకొండ మండలంగాదాల గ్రామంలో అడ్డాలశివచక్రవర్తి, అడ్డాల శ్రీను,మన్యం శ్రీను ఆధ్వర్యంలో రాజానగరం నియోజకవర్గజనసేన పార్టీ నాయకులుబత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులతో జనం కోసం జనసేన మహా పాదయాత్రను నిర్వహించారు. నియోజకవర్గంలో నిర్విరామంగా కొనసాగుతున్న ఈ పాదయాత్రకార్యక్రమానికి నియోజకవర్గంలోని జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, నవతరం నాయకుడు పవన్ కళ్యాణ్ఆశయ సాధన కోసం అందరం కృషి చేద్దామని గ్రామంలో తిరుగుతూ డోర్ పోస్టర్లను అంటించి, పెద్దల ఆశీర్వచనాలు పొందుతూ ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని బత్తుల బలరామకృష్ణ దంపతులు నిర్వహించారు.

## మంచినీటి పబ్లిక్ కుళాయిల తొలగింపుతో ప్రజల ఇక్కట్లు



**అమలాపురం టౌన్, మే 18 ప్రభాతవార్త :** అమలాపురం మంచి నీరు సరఫరా ప్రధాన కేంద్రం వద్ద ఉన్న పబ్లిక్ కుళాయి గతం లో మూడు ఉండేవి ఇప్పుడు ఒక్కటే బేస్ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అమలాపురం పట్టణ వాసులు తో పాటు, పట్టణం ఆనుకుని ఉన్న ఈదరపల్లి గ్రామ ప్రజలు, ఇతర గ్రామ ప్రజలు వందల సంఖ్యలో వచ్చి ఉదయం, సాయంత్రం మంచి నీరు తీసుకుని వెళతారు, అందరికి ఇదే ఆధారం, ఎక్కువ మంది రావడంతో సమయం ఎక్కువ పడుతోంది, గతం లో మూడు కుళాయి బేస్ లు ఉండేవని, అందరికీ నీరు సరిపోయేదని, ఎంతో ఉపయోగకరంగా ఉండేవని, వాటిలో రెండు కుళాయి బేస్ లను అధికారులు తొలగించారని, అప్పటి నుండి ఇబ్బందులు ఎదుర్కొనాయని, ప్రజలకు మంచి నీటి అవసరం దృష్టిలో ఉంచుకుని వెంటనే రెండు కుళాయి బేస్ లను పునర్నించాలని, తక్షణ చర్యలు అమలు చేయవలసిందిగా మున్సిపల్ చైర్మన్, అధికారులను పలువురు కోరుతున్నారు.

# పంట కాలువలు ఇలా... సాగుచేసేది ఎలా..?

**- పూడిక తీత చేపట్టాలంటున్న బిజెపి నేతలు. - పూడుకుపోయిన వరాలు, వెదురుమూడి పంట కాలువ**



**ఆలమూరు మే 18, ప్రభాత వార్త:** ఆలమూరు మండలంలోని గ్రామాలకు ప్రధానమైన సాగునీటి కాలువగా ఉన్న చొప్పెల్ల లాకులు వద్ద నుండి వెదురుమూడి పంట కాలువ పూడుకుపోయి అధ్వాన్నంగా తయారయిందని, కాల్వలో సాగునీరు పారుదలకు అవకాశం లేకుండా గడ్డి, గుర్రపుడెక్క, మట్టితో పూడుకుపోయిందని కొత్తపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్, మండల బిజెపి అధ్యక్షుడు నాగిరెడ్డి స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొవ్వూరి సీతారామరెడ్డి, వడ్డీ దొరైయ నాయుడు అన్నారు. పంట కాలువలు పూడికలపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు వెల్లడించారు. దీనిపై వారు మాట్లాడుతూ చొప్పెల్ల లాకులు వద్ద నుండి మండపేట వరకు ఉన్న వరాల కాలువపై సుమారు 2వేలు ఎకరాల ఆయకట్టు ఉందని, అలాగే చొప్పెల నుండి వెదురుమూడి వరకు జొన్నాడ, ఆలమూరు మీదుగా గల కాలువపై సుమారు మరో రెండు వేలు ఎకరాలు ఆయకట్టు ఉందని తెలిపారు. అయితే ఈ రెండు పంట కాలువలు మండలంలో ప్రధాన కాలువలుగా ఉండి సాగునీరు అందుతుందని అన్నారు. అయితే ఈ కాలువ పూడుకుపోయిందని వచ్చే ఖరీఫ్ పంటకు సాగునీరు అందడం కష్టమేనని తెలిపారు. ప్రస్తుతం దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సాగునీటి అవసరాలకు కాలువలో పూడికపోయిన గుర్రపుడెక్కను తొలగించేందుకు ప్రణాళికను (ఎస్టిమేట్) సిద్ధంచేసి పంపాలని మండల నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎండలు మెండుగా కాస్తూ ఉండటంతో ఈ సమయంలోనే కాలువకు పూడిక తీత పనులు చేపట్టాలంటూ బిజెపి నాయకులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే కాలువలకు సాగునీరు విడుదల చేయడానికి ముందుగానే పూడికతీత పనులు చేపట్టాలంటూ అధికారులను కోరుతున్నారు. కాలువకు పూడికితీత పనులు, మరమ్మతులు చేపట్టని పక్షంలో ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారడంతో పాటు 4వేల ఎకరాలు బీడుగా వదిలేయాల్సి వస్తుందని చెబుతున్నారు. అధికార యంత్రాంగం పై నమ్మకం లేకపోవడంతో ఇప్పటికే జొన్నాడలోని కొందరు రైతులు సామూహికంగా తమ సొంత నిధులతో యంత్రాలు సహాయంతో పూడికలను తీసే పనులను చేపట్టారు. ముఖ్యంగా జొన్నాడ ప్రభుత్వ బ్రాందీ షాపు వద్ద బ్రాందీ షాపులో వచ్చే వ్యర్థాలను పంట కాలములలో పాడేయటం వల్ల సాగునీటికి ఆటంకం కలుగుతుందని రైతులు వెల్లడించారు.

# ప్రజల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వ మెందుకు

**● సమస్యల సుడిగుండంలో కొత్తపేట నియోజకవర్గం ● రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు**



**కొత్తపేట, మే 18, (ప్రభాతవార్త) :** కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుబడిందని ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు వెలుగు చూస్తున్నాయని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు ఆరోపించారు. గురువారం కొత్తపేట బండారు నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సమస్యల సుడిగుండంలో కొత్తపేట నియోజకవర్గం ఉందని, గ్రామాల్లో మౌలిక వసతులు కరువవ్వడంతో పాటుగా, సాగునీరు,తాగు నీరు అందక రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏ అధికారులు కూడా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. పంట కాలువల్లో తూడు, గుర్రపుడెక్కతో నిండిపోయాయి అస్తవ్యస్తంగా తయారయ్యాయని తెలిపారు. విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నా కనీస చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రజల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వ మెందుకని ఆవేదన వ్యక్తంచేశారు. పాలకులు తమ ఆస్తులను పెంచుకోవడంపైనే దృష్టి తప్ప, ప్రజా సమస్యలు పట్టడం లేదన్నారు, దోపిడీ విధానాలతో ప్రకృతి వనరులను దోచేస్తున్నారని,సామాన్యులు నష్టి విరుస్తున్నారని ఇదంతా గ్రహిస్తున్న ప్రజల దృష్టి మళ్లించేందుకు వైసీపీ నాయకులు భయభ్రాంతులకు గురిచేయడానికి పోలీసుల ద్వారా వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ముత్యాల బాబ్జి బూసి భాస్కరరావు కంఠంశెట్టి శ్రీనివాసరావు వీర్ల మారుతి ప్రసాద్ మిద్దె ఆదినారాయణ యల్లమెల్లి జగన్మోహన్ పల్లి ఏసు కార్యకర్తలు పాల్గొన్నారు

## సీఎం జగన్ నాయకత్వ పటిమతో ప్రజలకు మెరుగైన పరిపాలన

**రాష్ట్ర ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి**



**ఆత్రేయపురం, మే 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్లో అన్ని వర్గాల ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తున్నారని, అందుకు బడుగు బలహీన వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, పీయుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ప్రశంసించారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెలుసుకొని, సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మెర్లపాలెం గ్రామంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నాలుగు సంవత్సరాల కాలంలో 14 కోట్ల ఆరు లక్షల 31 వేల 260 రూపాయల అభివృద్ధితో వివిధ వర్గాల ప్రజలకు వీటి ద్వారా లబ్ధి చేకూరినట్లు తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం, నిర్మాణంతోపాటు నాడు నేడు ద్వారా పాఠశాలల స్థితిగతులను మెరుగుపరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల పరిషత్ అధ్యక్షురాలు కుంద అన్నపూర్ణ, జడ్పిటిసి సభ్యులు బోను సాయిబాబు, మండల వ్యవసాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కనుమూరు శ్రీను రాజు, వైఎస్ఆర్సిపి నాయకులు కే నాగిరెడ్డి, జంపన సుబ్బరాజు, జంపన సూర్యనారాయణ రాజు, త్రిమూర్తులు, ఎంపీడీవో నాతి బుజ్జి, ఆత్రేయపురం తహసిల్దార్ అనిల్ కుమార్ శర్మ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# 21 కేజీల గంజాయి స్వాధీనం

**నలుగురు వ్యక్తులు అరెస్టు**





**గండేపల్లి మే 18 (ప్రభాతవార్త) :** ఏజెన్సీ ప్రాంతం చింతపల్లి నుండి బజాజ్ పల్సర్ రెండు మోటార్ సైకిల్ పై 21 కేజీల గంజాయిని తరలిస్తుండగా గండేపల్లి వద్ద వలపన్ని పట్టుకున్నట్లు జగ్గంపేట సిఐ బి.సూర్య అప్పారావు తెలిపారు.గండేపల్లి పోలీసు స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందస్తుగా రాబడిన సమాచారం మేరకు జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా వారు పట్టుబడ్డారని వారి వద్ద నుండి సుమారు రెండు లక్షల విలువ చేసే గంజాయి 3 సెల్ ఫోన్లు రెండు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు జగ్గంపేట సీఐ బి సూర్య అప్పారావు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో ఎస్ఐ యు.వి.ఎస్ సతీష్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా లంక తల్లమ్మ జాతర

**ముమ్మిడివరం మే 18 (ప్రభాతవార్త) :** ముమ్మిడివరం గ్రామదేవత శ్రీ లంకతల్లమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ జాతర మహోత్సవాలు ఈనెల 30వ తేదీ వరకు సుమారు 15 రోజులు పాటు వైభవంగా జరగనున్నాయి. మండల పరిధిలో పలు గ్రామాలలో వాడవాడల అమ్మవారి జాతరలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా చింతలమెరక గ్రామంలో అమ్మవారి జాతర వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారి ఆలయం వద్దకు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని భారీ బాణాసంచా కాల్పులు నడుమ, గరగ నృత్యాలతో, భారీ ఊరేగింపుగా అమ్మవారిని గ్రామంలోకి తీసుకువచ్చారు. అమ్మవారిని ఇంటింటికీ త్రిప్పి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## రాఘవపట్నంలో డ్రైనేజీలలో పూడిక తొలగింపు

**రౌతులపూడి, మే 18( ప్రభాతవార్త ):** మండలంలోని రాఘవపట్నం పంచాయతీలలో డ్రైనేజీలో పేరుకుపోయిన సిల్ట్ తొలగింపును గత రెండు రోజుల నుండి సర్పంచ్ రాయిపల్లి లోవరాజు, కార్యదర్శి ఎం సురేష్ రెడ్డి పర్యవేక్షణలో కూలీలు చేపట్టారు. వచ్చే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని రోడ్లపై నీరు నిలవకుండా డ్రైన్లలో వెళ్లే విధంగా ముందుగా చర్యలు చేపట్టామని కార్యదర్శి రెడ్డి తెలిపారు. పంచాయతీ శివారు గ్రామాల్లోని డ్రైన్లను శుభ్రపరుస్తామన్నారు. పారిశుద్ధ్యం పై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు.

## ప్రతిపక్షాలపై విమర్శలు మానుకోవాలి



**ముమ్మిడివరం మే 18 (ప్రభాతవార్త) :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు తాము ఏం చేయబోతున్నారు అనేది చెప్పడం మాని ప్రతిపక్షాలపై విమర్శలు చేయటంతోనే పాలన సాగిస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు పితాని బాలకృష్ణ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయం గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన మత్స్యకార సభలో ప్రభుత్వం మత్స్యకారులకు ఏం చేస్తుందో చెప్పకుండా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం తగదన్నారు ఆ సభలో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పై చేసిన విమర్శలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారు అన్నారు దత్తపుత్రుడు అనే పదానికి ముఖ్యమంత్రికి అర్థం తెలుసా అని ప్రశ్నించారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీకి 175 లో 17 సీట్లు కూడా రావు అన్నారు ప్రజలు ఆయనను ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు పవన్ కళ్యాణ్ పూర్తిస్థాయిలో రాష్ట్ర పర్యటన చేపట్టే వైసీపీ పునాదులు కదలటం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో గోదాసి పుండరీష్ గొల్లకోటి వెంకన్న బాబు గొల్లకోటి సాయిబాబా దూడల స్వామి పాయసం సాయి గుద్దటి విజయ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్యాధికారిణి



**చాగల్లు,మే18,ప్రభాత వార్త :** చాగల్లు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు టిబి అధికారిణి శ్రీమతి డాక్టర్ ఎన్ వసుంధర దేవి. ఆమె ఆసుపత్రిని క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సహాయం పై ఆమె ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. నెలటూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించి ఆమె రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలోని అంగనవాడీ సెంటర్ ను సందర్శించి పిల్లలతో మాటా మంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పిల్లలకు అందించే పోష్టికాహారం పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఆమె వెంట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి శ్రీమతి డాక్టర్ తనూజ, సిహెచ్ఓ సుధీర్ తదితరులున్నారు.

## ఎదురుబదురుగా వస్తున్న రెండు మోటార్ సైకిల్ ఢీ

**కోరుకొండ మే 18 (ప్రభాతవార్త)** కోరుకొండ మండలం జంబుపట్నం అడ్డరోడ్డుజంక్షన్ రోమ్ సిటీ దగ్గర్లో ఎదురు బదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒకరిది వెస్ట్ గోదావరి గుండె గ్రామానికి చెందిన వారుగా గుర్తిస్తున్నారు.ఈ ప్రమాదంలో ఒక అమ్మాయి కూడా అపస్మారక స్థితిలో ఉన్నారు.



## ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొన్న ప్రమాదంలో వైద్యసేవలు

# పొందుతున్న చిన్నారి మృతి



**రాజవొమ్మంగి, మే 18, ప్రభాతవార్త :** అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం వైకుంటపురం గ్రామ సమీపంలో ఈనెల 15 తేదీన ఆర్టీసీ బస్సు బైకు ఢీకొన్న ప్రమాదంలో సామర్లకోట కు చెందిన కొప్పిశెట్టి త్రినాధ రాజరమేష్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఇదే ప్రమాదంలో గాయపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతున్న చేబ్రోలు గ్రామానికి చెందిన గూడూరు ప్రవల్లిక (12) ఈరోజు ఉదయం ఏడు గంటలకు వైద్యసేవలు పొందుతూ మరణించినట్లు జడ్డంగి ఎస్.ఐ కె. షరీఫ్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించామని అన్నారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ విళ్ళా కిషోర్, హోమ్ గార్డ్ లావణ్య పాల్గొన్నారు.



# రాజవొమ్మంగి సాయిబాబా ఆలయంలో అన్నదానం

**రాజవొమ్మంగి, మే 18, ప్రభాతవార్త :** అల్లూరిజిల్లా రాజవొమ్మంగి సాయిబాబా ఆలయంలో గురువారం అన్నదానం జరిగింది. విశాఖపట్నం కు చెందిన సిద్ధార్థ, విజయ దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారని కమిటీ వారు తెలిపారు.. సాయి నామస్మరణ తో ఆలయం మారుమ్రోగింది. అన్నదానం తో బాటు ఆలయ అభివృద్ధి కి సహకరిచాలనుకొనే భక్తులు కమిటీ వారిని సంప్రదించాలని తెలియజేస్తున్నారు.




# ఆసుపత్రిలో వసతులు కల్పన పై మండిపడ్డ ఎమ్మెల్యే

**జగ్గంపేట మే 18 ప్రభాతవార్త :** జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వసతులు కల్పించడంలో అలసత్వం వహిస్తున్న వైద్యులు రమేష్ పై జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మండిపడ్డారు. గురువారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయా శాఖల పనితీరును అధికారులు వివరించారు. ఆస్పత్రిలో జనరేటర్, స్కానింగ్ మిషన్, ఎక్రే మిషన్ నిరుపయోగంగా ఉన్నాయని వచ్చిన వార్తలకు ఎమ్మెల్యే స్పందించారు. రెండు రోజుల్లో జనరేటర్ వినియోగంలోకి రావాలని, 12 రోజుల్లో స్కానింగ్, ఎక్రే మిషన్లు అందుబాటులోకి రావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఒమ్మి బిందు మాధవి రఘురామ్, ఎంపీపీ ఆత్తులూరి నాగబాబు, మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ఎంపీడీవో హరికృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

# వార్త కధనానికి స్పందించిన అధి కారులు

### 'దుళ్ళ'లో తీరిన త్రాగునీటి కష్టాలు

**కడియం, మే18 ప్రభాతవార్త :** దుళ్ల లో త్రాగునీటి కష్టాలు...పట్టించుకోని అధికారులు... అనే శీర్షికన వార్త లో ప్రచురితమైన కధనానికి జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణ స్పందించారు.. నాలుగు రోజులుగా త్రాగునీరు లేకుండా ప్రజలుంటే సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోకుండా వుండడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు..తక్షణమే చర్యలు తీసుకుని త్రాగునీటి కి ప్రజలెవరికి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు డీపీఓ ఆదేశాలు జారీ చేశారు..దీంతో అధికారులు స్పందించి హుటాహుటిన పనులు చేపట్టారు..అలాగే సర్పంచ్ పట్టియ్య, కార్యదర్శి సరోజారాణి, సిబ్బంది త్రాగునీటి అవసరం తీరేలా చర్యలు తీసుకున్నారు..ప్రస్తుతం వాటర్ ట్యాంక్ వద్ద మోటార్ రిపేరు పూర్తి కాక పోవడంతో బొమ్మూరు కొండ పై నుంచి వస్తున్న గోదావరి జలాలను వాటర్ ట్యాంకులకు మల్లేలా తగిన ఏర్పాట్లు చేశారు.దీంతో తాత్కాలికంగా త్రాగునీటి సమస్య తొలగింది.అయితే ఈ త్రాగునీరు కేవలం రోజు విడిచి రోజు మాత్రమే వస్తాయని,అందువల్ల సమస్య మొదటి కొచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తులు అధికారులకు తెలపడంతో ట్యాంక్ వద్ద మోటార్ ను రిపేరు చేయించి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అధికారులు చెబుతున్నారు.



# మండే ఎండలతో జర జాగ్రత్త

### : వైద్యాధికారి డాక్టర్ మంగాదేవి



**అయినవిల్లి, మే 18 ( ప్రభాత వార్త ) :** వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు చల్లటి పానీయాలు తాగడం ఎండాకాలంలో సర్వసాధారణం. జ్యూస్‌లు కాకపోయినా కనీసం చల్లటి నీరైనా తాగనిదే ఉండలేం. ప్రస్తుతం గ్రేటర్‌లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకున్నాయి.దీంతో ఎండ వేడి పెరిగిపోయింది. ఇలాంటి సమయంలో దాహం వేయడం సహజం. ముఖ్యంగా బయటకు వెళ్లినప్పుడు దాహార్తిని తీర్చుకునేందుకు చాలా మంది రోడ్లపై విక్రయించే పలు రకాల జ్యూస్‌లు, నిమ్మరసం, సోడ వంటి చల్లటి పానీయాలు తాగుతుంటారు. మరికొంత మంది కొబ్బరి బోండాలు, చెరుకు రసం వంటివి తీసుకుంటారు. అయితే కొబ్బరి బోండాలు మినహా ఇతర జ్యూస్‌లు, చల్లటి పానియాలు కలుషితమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయంటున్నారు అయినవిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి మంగాదేవి.ముఖ్యంగా చాలా మంది వీధి వ్యాపారులు, జ్యూస్ సెంటర్ల నిర్వాహకులు సరైన పరిశుభ్రత పాటించకుండా పండ్ల రసాలు, లస్సీ, నిమ్మరసం, సోడా తదితర పానీయాలను తయారు చేసి విక్రయిస్తుంటారు. వాటిల్లో వినియోగించే రసాయన పదార్థాల వల్ల ఫుడ్ పాయిజన్ ఏర్పడే ప్రమాదం లేకపోలేదంటున్నారు వైద్యులు. ముఖ్యంగా చల్లదనం కోసం పానియాల్లో వేసే ఐస్ ముక్కలు కలుషితమైనవి కావడంతో తాగిన పానీయాలు అనారోగ్యాన్ని కలిగించే అవకాశాలుంటాయని హెచ్చరిస్తున్నారు డాక్టర్ మంగాదేవి. ఒక పక్క ఎండల తీవ్రతతో శరీరం నిర్జలీకరణకు గురవుతుండగా, మరో పక్క కలుషిత పానియాలు తీసుకోవడం వల్ల డయేరియాకు గురై, తీవ్ర అనారోగ్యం బారినపడే అవకాశాలున్నట్లు ఆమె హెచ్చరిస్తున్నారు.

**వేసవిలో ఈ జాగ్రత్తలు పాటించండి :** సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లకుండా చూసుకోవాలని సూచించారు.ఉద్యోగరీత్యా, అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సిన వారు ఎండ నుంచి రక్షణ పొందే విధంగా క్యాప్స్, తెల్లటి మాస్క్‌లు ధరించాలని తెలిపారు.రోజుకు 8లీటర్ల నీరు తాగాలన్నారు.వాంతులు, విరేచనాలు అయిన వెంటనే అశ్రద్ధ వహించకుండా వైద్యుడిని సంప్రదించాలన్నారు.కాచి చల్లార్చిన నీటిలో ఓఆర్ఎస్ పౌడర్‌గాని, చిటికెడు ఉప్పు, చిటికెడు పంచదార కలిపి సేవిస్తే ఒంట్లో నుంచి చెమట రూపంలో వెళ్లిపోయిన లవణాలు రికవరీ కావడంతో పాటు నీరసం తగ్గుతుందని తెలిపారు.కొబ్బరి నీళ్లు, ఇండ్లల్లో లేదా పరిశుభ్రమైన దుఖానాల్లో చేసిన పళ్ల రసాలు తీసుకోవడం మంచిదన్నారు. కూల్‌డ్రింక్స్, ఓపెన్‌గా తయ్యారు చేసే రసాలకు దూరంగా ఉండడం మంచిదని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో జాగ్రత్త వహించాలని తెలిపారు.

## ధవలేశ్వరం లో దేశం నేత

# శీలంశెట్టి ఆత్మహత్య



**ధవలేశ్వరం , మే 18, (ప్రభాతవార్త) :** ఎన్టీఆర్ అంటే పిచ్చి .చంద్రన్న అంటే వళ్ళమాలిన అభిమానం. తెలుగుదేశం పార్టీ అంటే చెప్పలేనంత వీరావేశం. వెరసి ఇవన్నీ పోత పోసుకొని పార్టీ పట్ల అత్యంత విధేయతతో దేశం కాపు యువ నాయకుడిగా మంచి పేరు తెచ్చుకొని భవిష్యత్తులో ఎంతో ఉన్నత స్థాయికి ఎదుగుతాడు అనుకున్న శీలం శెట్టి శ్రీను ఆత్మహత్య చేసుకున్నాడు అన్న వార్త గ్రామంలో కలకలం రేపింది .గ్రామంలో అందరికీ సుపరిచితుడైన శీలంశెట్టి శ్రీను ( 52 ) అకాల మృతి చెందాడన్న వార్త గ్రామంలోనే కాక, రాజమండ్రి రూరల్ గ్రామాలలో సైతం కలకలం రేపింది . టిడిపి ప్రభుత్వ హయంలో మార్కెటింగ్ కమిటీ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన శీలంశెట్టి శ్రీనివాసరావు 1971లో జన్మించారు. ఈయనకు భార్య ,ఇద్దరు కుమార్తెలు. కాగా గత నాలుగు రోజుల క్రితం భార్య పిల్లలతో కలిసి తిరుపతి దైవదర్శనానికి వెళ్ళింది. ఏ సమస్యలతో సతమత మవుతున్నాడోఎవరికి తెలియకుండా గడుపుతున్న శ్రీను ,గత మంగళవారం ఉదయం ఇంట్లో కలుపు మొక్కలకు వాడే ఎరువుల మందు తాగేశాడు. ఒక అరగంట గడిచిన తరువాత చేసిన తప్పు తెలుసుకుని కుటుంబ సభ్యులకు ఈ విషయం తెలిపాడు. గ్రామంలోనే ఉంటున్న మేనమామలు, సోదరుడు హుటాహుటిన శ్రీను ఇంటికి చేరుకునేసరికి శ్రీను గబగబా మేడ మెట్లు దిగి వచ్చాడు. అతడిని వెంటనే రాజమండ్రిలోనే రెండు ప్రధాన ప్రైవేట్ హాస్పిటల్స్ కు తీసుకువెళ్లి అత్యవసర చికిత్సలు అందించినప్పటికీ, చికిత్స పొందుతూ గురువారం ఉదయం తుది శ్వాస విడిచాడు .మృతుడు శ్రీను గతంలో ధవలేశ్వరం గ్రామ సర్పంచ్ గా కూడా పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి ఉడత విజయకుమార్ కు చెమటలు పట్టించాడు . 650 ఓట్ల తేడాతో ఓటమి చవి చూసినప్పటికీ, గ్రామస్తులు శ్రీనుకి ఆదరాభిమానాలు చూపించారు .గత రెండేళ్ల క్రితం కరోనా సోకి తండ్రి సత్యనారాయణ ఆకస్మిక మరణం పొందటం శ్రీనుకు తీవ్ర మనోవేదన కలిగించింది. అప్పటినుంచి కాస్త నలతగా మనోవేదన చెందుతున్నట్లు స్నేహితులు చెబుతున్నారు . కోట్ల రూ. ఆస్తులున్న శ్రీను ఇలా ఆత్మహత్య ఎందుకు పాల్పడ్డాడు అంటూ గ్రామస్తులు తీవ్రంగా విచారం వ్యక్తంచేశారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ,గ్రామ టౌన్ అధ్యక్షుడు పండూరి అప్పారావు , మాజీ సర్పంచ్ పిన్నింటి ఏకబాబు , టిడిపి నాయకులు తలారి మూర్తి, తదితరులు మృతదేహాన్ని దర్శించి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్ నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసుకున్న ధవలేశ్వరం పోలీసులు, శ్రీను మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

## క్షతగాత్రులకు చింత

# శివ పరామర్శ



**యానం మే 18, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానాం తాళ్ళరేవు మండలం తాళ్లరేవు బైపాస్ నందు ప్రైవేటు బస్సు ఆటోను ఢీకొన్న ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి , 10,000 చొప్పున, వారి ఇంటి వద్ద చింతా గణేష్ సమకూర్చిన ఆర్థికసహాయాన్ని మొత్తం ఆయన సోదరుడు చింతాశివ ద్వారా బాధిత కుటుంబాలకు అందజేశారు.మెడికవర్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ఏడుగురులోఒక్కొక్కరికి 10,000 రూపాయలు చొప్పున మొత్తం 1,40,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మంచాల జిమ్మి, నిమ్మకాయల శ్రీనివాస్, చింతం అజయ్ కుమార్, ఈట్ ఇండియా స్వామి నాయుడు, పెంటపాటి వెంకటేశ్వరరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఈనెల 28న జరగబోయే మహానాడును విజయవంతం

# చేయాలి : హరీష్ మాధూర్



**అయినవిల్లి, మే18 ( ప్రభాత వార్త ) :** ఈ నెల 28న వేమగిరిలో జరగబోయే మహానాడు కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళి విజయవంతం చేయాలని అమలాపురం పార్లమెంటరీ ఇంచార్జీ,పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ గంటి హరీష్ మాధూర్ పిలుపునిచ్చారు.అయినవిల్లి లంక గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన మండల విస్తృత స్థాయి సమావేశానికి హరీష్ మాధూర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పార్టీ ఆదేశించిన ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మాపింగ్ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. జగన్ దుర్మార్గపు పాలన పట్ల ప్రజలు విసిగి వేసారి పోయారని, జగన్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలతో జనం విలవిల్లాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.''ఇల్లు నిర్మించుకుందామంటే ఇదేంఖర్మ.. అనుకుంటున్నారని విమర్శించారు.ఏ వస్తువు చూసినా మూడు రెట్లు ధరలు పెరిగాయని ఆయన ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బిసిల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఆయా కార్పొరేషన్ల ద్వారా వైసీపీ రాజకీయ నిరుద్యోగులకు పదవులు కట్టబెట్టడం తప్ప ఆయా సామాజిక వర్గాల పేదలను ఆదుకున్నది లేదని విమర్శించారు. జగన్ దుర్మార్గ పాలనకు అంతం పలకడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.రాబోయే ఎన్నికల్లో టిడిపిని బలపర్చి , చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మద్దాల సుబ్బారావు,నామన రాంబాబు, డొక్కా నాద్ బాబు, నేదునూరి వీర్రాజు, సయ్యప్పరాజు సత్తిబాబు రాజు, సలాది బాబూరావు,కళ్ళేపల్లి సుబ్బరాజు, గుమ్మడి వెంకటేశ్వరరావు,సలాది పుల్లయ్య నాయుడు, కుమ్మరి మాధవి లత రమణ, బడుగు జోగేష్ పాల్గొన్నారు.



# పోలీస్ అవుట్ పోస్ట్ లో సిబ్బందికి ఇబ్బందులు

**యానం మే 18, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం ప్రభుత్వాసుపత్రిలో గల పోలీస్ అవుట్ పోస్ట్ లో డ్యూటీ చేస్తున్న పోలీసులు ఎండవేడికి ఇబ్బంది పడుతున్నారు.పోలీస్ అవుట్ పోస్టు రేకుల షెడ్ లో ఉండటం వల్ల ఎండవేడి ఆధికంగా ఉంటుంది. దీంతో డ్యూటీ చేస్తున్న సిబ్బంది తీవ్ర ఉక్కపోతను ఎదుర్కొంటున్నారు. అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

## చిలకాచెరువు వద్ద రోడ్డు ప్రమాదం

**కాట్రేనికోన మే18(ప్రభాతవార్త) :** మండల పరిధిలోని చిలకాచెరువు వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. శుభలేఖ లు పంచటానికి చిక్కాలనుండి చిట్టిబోయిన మాధవ (26),మందపాటి నాగేశ్వరరావు లు మోటారు సైకిల్ పై కాట్రేనికోన వస్తుండగా కాట్రేనికోన నుండి మోటారు సైకిల్ పై వెళుతున్న కె.మోహన్ లు గుద్దుకోవడంతో ముగ్గురు కు గాయాలయ్యాయి. వీరిని 108లో అమలాపురం ఏరియాలో ఆసుపత్రికి తరలించారు.

# ఇరువర్గాలపై కేసులు నమోదు..

**అంబాజీపేట, మే 18, ప్రభాతవార్త :** మండలంలోని కె.పెదపూడి గ్రామ దేవత శ్రీ రావులమ్మ అమ్మవారి తీర్థంలో ఒక బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనలో ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ఎ.చైతన్య కుమార్ చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 16న కె.పెదపూడి గ్రామ దేవత తీర్థం జరిగిందన్నారు. ఈ తీర్థానికి పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండకు చెందిన ఒక బాలిక బంధువులతో కలిసి తీర్థం చూసేందుకు వచ్చిందన్నారు. తీర్థంలో బాలిక పట్ల పుల్లేటికుర్రుకు చెందిన మర్రి కిరణ్,అంబటి రాజేష్, వరసాల రమేష్, బొంతు లాలూ కిరణ్, కాగితపు బాబి, గంటి సాయితేజ, అంబటి సాయిలు అసభ్యకరంగా ప్రవర్తించడంతో వారిపై పోక్స్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇదిలా ఉండగా అమ్మవారి తీర్థంలో యర్రా సురేష్, చిక్కం సతీష్, ఏసు బాబు, కోలా మణికంఠ, యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, సూరవరపు సురేష్ లు కలిసి పుల్లేటికుర్రుకు చెందిన అంబటి రాజేష్ పై దాడి చేసి గాయపరిచి, కులం పేరుతో దూషించారన్నారు. రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై చైతన్య కుమార్ చెప్పారు.

# చలివేంద్రాలతో ఎంతో ఉపశమనం

### సర్పంచి శాంతకుమారి..




**అంబాజీపేట,మే 18 ప్రభాతవార్త :** వేసవి తాపం నుండి ఉపశమనం పొందేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపకరిస్తాయని మాచవరం గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంత కుమారి అన్నారు. మాచవరం పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రంను ఆమె ప్రారంభించి, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి శాంతకుమారి మాట్లాడుతూ గత వారం రోజులుగా వడగాల్పులు తీవ్రంగా వీస్తున్నాయని, ఎండ వేడిమి నుండి రక్షించుకునేందుకు చల్లని పదార్థాలను తీసుకోవాలన్నారు. గ్రామ ముఖ్య కూడలిలో ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలను పాదచారులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిజివికె.కుమార్, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే గొల్లపల్లిలి

**యానాం మే18,ప్రభాత వార్త:**యానాం నియోజకవర్గం యానాం తాళ్ళరేవు మండలంలో జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనలో తీవ్రంగా గాయపడి కాకినాడ మెడికవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న 1.రక్షా వెంకేశ్వరమ్మ, 2.రక్షా సత్యవేని, 3.చింతపల్లి మంగాయమ్మా 4. బి. ప్రభావతి 5. ఓలేటి లక్ష్మి,6. యం. గంగా భవాని,7. కె. నీలిమ లను ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పరామర్శించారు. అనంతరం డాక్టర్స్ తో చర్చలు చేసి చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి ఇంకా మెరుగైన వైద్యం కోసం డాక్టర్లతో చర్చించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మీరు ఎవరు కూడా అధైర్య పడవద్దని మీకు అండగా నేను ఎప్పుడు మీ కుటుంబాలకి పెద్ద కొడుకులా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పలు వన్యప్రాణులను సంరక్షిస్తూ..



పట్టణీకరణ, ప్రకృతిలో వస్తోన్న మార్పుల వల్ల మనుషులకు, వన్యప్రాణులకు మధ్య సంఘర్షణలు ఏర్పడుతున్నాయి. దీనివల్ల జంతుజాలంతో పాటు మనుషులకూ నష్టాలు వాటిల్లుతున్నాయి. మన దేశంలోని కశ్మీర్ లోయలో కూడా ఇలాంటి సంఘటనలు ఎక్కువ. కానీ వీటికి తన వంతుగా పరిష్కారం చూపించాలనుకున్నారు జంతు సంరక్షకురాలు **ఆలియామిర్.** కశ్మీర్‌లోనే మొదటి జంతు సంరక్షకురాలైన ఆలియా దాదాపు రెండు దశాబ్దాలుగా పక్షులు, పాములు, ఎలుగుబంట్లతో పాటు పలు వన్యప్రాణులనూ సంరక్షిస్తున్నారు. ఆమె సేవలను గుర్తించిన అక్కడి ప్రభుత్వం ఇటీవలే 'వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ అవార్డు'తో సత్కరించింది. తద్వారా ఈ అవార్డు అందుకున్న తొలి కశ్మీర్ మహిళగా పేరు సొంతం చేసుకున్నారు. ఆమె గూర్చి తెలుసుకుందాం..

కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జన్మించిన ఆలియా మిర్.. సైన్స్, మేథమెటిక్స్ రెండిటిలోనూ పిహెచ్‌డి చేశారు. అయితే ఆమె మొదట మ్యాథ్స్ టీచర్‌గా రాణించాలని కలలు కన్నారు. కానీ విధి మరోలా ఆలోచించింది. ఆమె భర్త 'వైల్డ్ లైఫ్ ఎస్‌ఓఎస్' స్వచ్ఛంద సంస్థలో పనిచేస్తుండడంతో ఆమె కూడా భర్తతో కలిసి కొన్ని కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలా క్రమంగా వన్యప్రాణుల సంరక్షణపై మక్కువ పెంచుకున్నారు. దాంతో 2004లో అదే సంస్థలో వాలంటీర్‌గా చేరి సంస్థ తరపున వీధి జంతువుల సంరక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత 2006లో అదే స్వచ్ఛంద సంస్థలో ఉద్యోగిగా మారారు. ఆ సంఘటన షాక్‌కు గురి చేసింది..

2006లో జరిగిన ఒక సంఘటన ఆలియాను షాక్‌కు గురి చేసింది. కశ్మీర్ లోయలోని ఓ ప్రాంతంలో ఎలుగుబంటి జనావాసాల్లో ప్రవేశించింది. దాంతో అక్కడి ప్రజలు భయాందోళనలకు గురై ఆ ఎలుగుబంటిని రాళ్లతో కొట్టి చంపారు. అది ఆమెనుఎంతో కలిచివేసింది. పట్టనీకరణ, ప్రకృతిలో వస్తోన్న మార్పుల వల్ల మనుషులు, వన్యప్రాణుల మధ్య సంరక్షణ ఏర్పడుతోందని, దీనివల్ల జంతువులతో పాటు మనుషులకు కూడా నష్టం జరుగుతోందని గమనించారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు గాయపడిన వన్యప్రాణులను సంరక్షించాలని భావించారు.

**నేర్పుగా పాముల్ని పట్టేస్తారు...** సాధారణంగా చాలామంది పామును చూడగానే ఆమడ దూరం పారిపోతుంటారు. కానీ, ఆలియా మాత్రం అలా కాదు. ఎంత ప్రమాదకరమైన పామునైనా అవలీలగా పట్టేస్తారు. ఆ తర్వాత వాటిని సురక్షితమైన ప్రాంతంల్లో విడిచిపెడుతుంటారు. పట్టణీకరణ, పర్యావరణంలో జరుగుతోన్న మార్పుల వల్ల చాలా రకాల పాములు జనావాసాల్లోకి వస్తున్నాయి. వీటి గురించి సరైన అవగాహన లేక చాలామంది స్థానికులు వాటిని చంపేస్తుంటారు. అంటోంది ఆలియా. ఈ సమస్యను నివారించడానికి తనవంతుగా వాటిని రక్షించాలనుకున్నారు. అలా ఎవరైనా సమాచారం ఇచ్చిన వెంటనే అక్కడికి వెళ్లి వాటిని సురక్షితమైన ప్రాంతాల్లో వదిలి పెట్టడం మొదలుపెట్టారు. ఇలా కొన్ని సంవత్సరాలుగా ఎన్నో పాములను ఆమె రక్షించారు. ఇందులో అత్యంత విషపూరితమైనవి కూడా ఉన్నాయి. పాములు పట్టే క్రమంలో ఓ సందర్భంలో ఆలియా వార్తల్లో నిలిచారు. ముఖ్యమంత్రి నివాసంలోకి వచ్చిన ఓ విషపూరితమైన పామును ఆమె గంటపాటు శ్రమించి పట్టుకున్నారు.

**అందుకే పురస్కారం...** కశ్మీర్ లోయలో మనుషులు–చిరతలు.. మనుషులు–ఎలుగుబంట్ల మధ్య సంఘర్షణలు ఎక్కువగా జరుగుతాయి. వీటికి కూడా పట్టణీకరణ, మారుతోన్న వాతావరణ పరిస్థితులే కారణమంటారామె. ఈ క్రమంలో జంతు సంరక్షకురాలిగా ఆలియా ఎన్నో వన్యప్రాణులను సంరక్షించారు. అలాగే ఇటు ప్రజల్లోనూ పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వీటితో పాటు ఆలియా రెండు ఎలుగుబంట్ల సంరక్షక కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఆమె రక్షించిన వన్యప్రాణుల్లో పక్షులు పాములు చిరతలతో పాటు ఆసియా నల్ల ఎలుగుబంట్లు, హిమాలయన్ గోధుమ రంగు ఎలుగుబంట్లు, ఇతర వన్యప్రాణులుకూడా ఉన్నాయి. వైల్డ్‌లైఫ్ ఎస్‌ఓఎస్' ప్రవేశపెట్టిన రెస్క్యూ హెల్ప్‌లైన్ కూడా ఆలియా నేతృత్వంలోనే కొనసాగుతోంది. ఇవే కాకుండా వన్యప్రాణుల్లో అరుదైన జాతులకు సంబంధించిన సర్వేల్లో కూడా ఆలియా పాలుపంచుకున్నారు. ఒక మహిళగా వన్యప్రాణుల సంరక్షణ కోసం చేస్తోన్న సేవలను గుర్తించి ప్రభుత్వం ఆలియాను ఇటీవలే వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ అవార్డుతో సత్కరించింది. ఆమె ఈ అవార్డును జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఆలియా ప్రస్తుతం 'వైల్డ్‌లైఫ్ ఎస్‌ఓఎస్' సంస్థకు ప్రోగ్రామ్ హెడ్, ఎడ్యుకేషన్ ఆఫీసర్ సేవలందిస్తున్నారు. ❑



# రోజూ నేలపై కూర్చోండి..



ఇప్పుడంటే డైనింగ్ టేబుల్స్, సోఫాల్లో కూర్చొని భోజనం చేస్తున్నాం కానీ.. ఒకప్పుడు నేలపై కూర్చోనే తినే వారు. 'ఆ పాత తరం పద్ధతులు' అని కొట్టిపారేయకండి. దాని వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలున్నాయి అంటున్నారు నిపుణులు.

- కచ్చితంగా భోజనమే చేయక్కర్లేదు కానీ.. రోజూ కాసేపు నేల మీద కూర్చోవాలట. అయితే దేనికీ అనుకోకుండా కూర్చోవాలి. ఇలా తరచూ చేస్తోంటే వెన్నెముక బలోపేతమవుతుంది. కాళ్లు మడిచి నిటారుగా కూర్చోవడం వల్ల నడుము నొప్పి తగ్గుతుంది. కంటి ప్రాంతానికీ వ్యాయామమిది.
- నేల మీద కూర్చోవడం కొన్ని రకాల స్ట్రెచ్ వ్యాయామాలతో సమానం ఆహారం జీర్ణమవడంలోనూ సాయపడుతుంది. నిటారుగా కూర్చోవడం వల్ల పొట్టపై ఒత్తిడి పడి, అక్కడి కొవ్వు కరగడంలోనూ సాయపడుతుంది. నెలసరి సమయంలో వచ్చే నొప్పినీ ఇది దూరం చేయగలదు
- కాళ్లు ముడుచుకొని కూర్చొనే ముద్ర ఒత్తిడినీ దూరం చేయగలదని ధ్యానశాస్త్రం చెబుతోంది. ఈ భంగిమలో శరీరం మొత్తానికి ఆక్సిజన్ సరఫరా పెరుగుతుందట. ఓ యూరోపియన్ అధ్యయనం.. నేలమీద కాళ్లు ముడుచుకొని కూర్చోవడం లేదా పద్మాసనం వేయడం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెబుతోంది. ఇన్ని ప్రయోజనాలున్నాయి. కాబట్టి రోజూ కొద్దిసేపు నేలమీద కూర్చోండి. అలాగని ఒకే భంగిమలో కూర్చోవాలనీ లేదు. పద్మాసనం, సుఖాసనం కాళ్లు పక్కకి పెట్టి చాచి.. ఎలాగైనా కూర్చోవచ్చు. అవసరమైతే కింద మెత్తని దుప్పటి దిండు వేసుకున్నా మంచిదే! ❑

# వేసవిలో చక్కని చల్లకుండ

వేసవి రాగానే తాపానికి చల్లటి నీళ్లు తాగాలనిపిస్తుంది. అలాగని ఫ్రిజ్‌లో మరీ చల్లగా ఉండే నీళ్లు తాగితే ఆరోగ్యానికి హానికరం. మరేం చేయాలి? ఈ కుండల్ని చూడండి. ఆధునిక హంగులతో, చక్కగా రంగులద్దుకొని ఎంత బాగున్నాయో,నీళ్ల, చల్లగా, మీరు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ కుండలు తెచ్చేసుకోండి మరి..

















## చెలి చిట్కా

యాపిల్స్ తరిగాక అవి త్వరగా రంగు మారిపోతాయి. అలా కాకుండా ఉండాలంటే.. వాటిపై కొద్దిగా నిమ్మరసం చల్లండి. లేదా కత్తికి కొద్దిగా నిమ్మరసం రాసి ఆ తర్వాత యాపిల్‌ను కోయండి. ❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో నోటి సమస్యలు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పిల్లల నాలుక, చిగుళ్ళు, గొంతు, దవడ లోపల, పెదవుల లోపల ఎరుపు, పసుపు, బూడిద రంగులో ఉండే చిన్న గుండ్రని పుండ్లు లేదా పొక్కుల్ని మౌత్ అల్సర్స్, నోటి పుండ్లు, నోటి పూత, స్టమటైటిస్ అని అంటారు. ఇది 1మీ.మి. నుండి కొన్ని సెంమీ. వరకు పెరుగుతాయి. ఇవి ఒకటి లేదా ఎక్కువగా రావచ్చు దీని వల్ల నోటిలోని మ్యూకస్ పొర (ఓరల్ ఎపిథిలియమ్) డామేజ్ అవుతుంది. ఇది దాదాపు 9% పిల్లల్లో కన్పించే సాధారణ సమస్య. ఇవి 6 నెలల పసిపిల్లల నుంచి 5 సంవత్సరాల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. 10–19 సంవత్సరాల వారిలో వ్యాధి తీవ్రత తక్కువగా ఉంటుంది. ఇవి ఎలాంటి హాని కలిగించకపోయినా నోటికి కారం, పులుపు తగిలినా చాలా ఇబ్బందిగా ఉండి తినలేరు 1–2 వారాలకి తగ్గిపోతుంది. ఇది అంటువ్యాధి కాదు.



**కారణాలు :** చాలా వరకు ఎలాంటి కారణం కన్పించదు. ఇవి ఇన్‌ఫ్లమేషన్, ఇంటేషన్, రేడియేషన్, ఇన్ఫెక్షన్స్ వల్ల వస్తాయి. నోటి అపరిశుభ్రత, మలబద్ధకం, హార్మోన్‌లలో మార్పులు ఎసిడిటీ విటమిన్ బి,సి ఐరన్, ఫోలిక్ ఆసిడ్ లోపం, జలుబువల్ల, పోషకాహార లోపం, రక్తహీనత వల్ల వస్తుంది. క్షయ, ఎయిడ్స్, ఆస్త్మా, మలేరియా వంటి దీర్ఘకాలిక వ్యాధుల వల్ల, రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్నవారిలో ఎక్కువగా కన్పిస్తుంది. తినేటప్పుడు, మాట్లాడేటప్పుడు అనుకోకుండా నోటి లోపలి చర్మంను దంతాలలో కొరుక్కోవడం వల్ల పెదవులు నోటి లోపలి చర్మంను దంతాలతో కొరుక్కోవడం వల్ల, పెదవులు, నోటి చుట్టూ పగలడం వల్ల, పిల్లలు ఆడుకునేటప్పుడు ఆటవస్తువుల్ని నోట్లో పెట్టుకోవడం, మురికి చేతుల్ని నోట్ల పెట్టుకోవడం, కొరకడం వల్ల కూడా నోటి పండ్లు వస్తాయి. పోతపాలు త్రాగే పిల్లల్లో సరిగా శుభ్రపర్చని బాటిల్ వల్ల కూడా నోటి పొక్కులు వస్తాయి. దంతాలు వచ్చేటప్పుడు, వంకర, పదునుగా ఉండే దంతాలు గ్రుచ్చుకోవడం వల్ల గాట్లు పడి పుండ్లు వస్తాయి, దంతాల్ని ఎక్కువగా రుద్దడం, టూత్‌బ్రష్ తగిలి చిగుళ్లకి గాయం కావడం, టూత్‌పేస్ట్, మౌత్ వాష్‌లోని రసాయనాల వల్ల, ఎలర్జీ, నోటి బాక్టీరియా వల్ల పొక్కులు వస్తాయి. అరుదుగా నోటి కేన్సర్‌వల్ల వస్తుంది. కారంగా ఉండే ఆహార పదార్థాల్ని తినడం, మసా లాలు, వేడి సూప్‌లు తీసు కోవడం, సరిపడన పదార్థాలు తినడం వల్ల కూడా పొక్కులు వస్తాయి. జన్యు పరమైన లోపాల వల్ల కూడా నోటి పూత వస్తుంది. బాక్లెట్స్, వేరు శనగ గింజలు, నట్స్, గ్రుడ్లు, చిక్కుళ్ళు, స్ట్రాబెర్రీ, సిట్రస్ పండ్లు, జెల్స్, బాదం, జున్ను వంటి ఆహార పదార్థాల ఎలర్జీ వల్ల కూడా నోటి పూత వస్తుంది. సీలియాక్ డిసీజ్, క్రోన్స్ డిసీజ్, మాల్ అబ్జర్షన్ సిండ్రోమ్, అజీర్తి వంటి జీర్ణాశయ, ప్రేగు వ్యాధులు, ఎసిడిటీ వల్ల కూడా నోటి సమస్యలు వస్తాయి. పెయిన్ కిల్లర్స్, బీటా బ్లాకర్స్, ఆంటి బయాటిక్స్ వంటి మందుల దుష్ప్రభావం వల్ల కూడా నోటి సమస్యలేర్పడతాయి. ఆందోళన, డిప్రెషన్, ఒత్తిళ్ల వల్ల, స్ట్రెస్, భయాలవల్ల, నిద్ర సరిగా లేకపోవడం, డీ హైడ్రాషన్ వల్ల కూడా నోటి పూత వస్తుంది. స్ట్రెప్టోకాకస్, హెర్పిస్ వంటి బాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్స్ వల్ల, ఫెమ్ఫిగస్, హిస్టోప్లోస్మోసిస్, ఓరల్ థ్రష్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్‌స వల్ల కూడా నోటి పొక్కులు, పండ్లు కల్గుతాయి. ❑

# సెలవుల్లో చలాకీ ఆటలు..



బదులకు సెలవులు మొదలవుతున్నాయి. చదువుల ఒత్తిడితో సతమతమైన చిన్నారులకు కాస్త విరామం. అలాగని, వారి అల్లరి నియంత్రించడానికి మొబైళ్లు ఇచ్చేయకండి. బదులుగా ఇవి పాటించండి. వారి సమయం ఉత్సాహంగా సాగుతుంది.

- స్కూలు వెళ్లేప్పుడు ఎంత క్రమశిక్షణతో ఉన్నారో.. సెలవుల్లోనూ దాన్ని అలవాటు చేయండి. అయితే, కాస్త ఎక్కువ సమయం దొరుకుతుంది కాబట్టి దాన్ని ఆరుబయట ఆటల కోసం కేటాయించుకునేలా ప్రోత్సహించండి. ఇందుకోసం ప్రత్యేక శిక్షణే అక్కర్లేదు. వారి ఈడు పిల్లలందరినీ చేరదీసి రోజూ ఓ ఆటలపోటీ పెడితే చాలు ఉత్సాహంగా పాలుపంచుకుంటారు. దీనివల్ల వారిలో సామాజిక చొరవ పెరుగుతంది. శరీరానికి వ్యాయామమేకాదు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.
- సెలవులన్నీ ఆటపాటతోనే కాలక్షేపం చేయకుండా బొమ్మలూ,అలంకరణ వస్తువుల తయారీ నేర్చుకునేలా చేయండి.

అంత ఖాళీ లేదు, అయినా మాకేం వచ్చని అంటారా మీలాంటి వారి కోసంఎన్నో యూట్యూబ్ ఛానెల్స్ ఇప్పుడు డిఐవై మెలకువల్ని ఉచితంగా చెబుతున్నాయి. మీ బుజ్జాయి ఆసక్తిని బట్టి పప్పుట్స్ తయారీ నుంచి టెడ్డీ బేర్ వరకూ నచ్చినవన్నీ ఇంట్లోనే నేర్పుచ్చు. పైగా రెడీమేట్ డిఐవై కీట్లు దొరుకుతున్నాయి. ఇంటి నిర్మాణం నుంచీ రెజిన్ ఆర్ట్ వరకూ వారికి నచ్చింది. ఏదైనా తెప్పించి కానుక ఇవ్వండి. సరదాగా గడుపుతూనే కొత్త అంశాలపై పట్టు తెచ్చుకోవడం వల్ల మెదడూ చురుగ్గా పనిచేస్తుంది.

- ఎంత చదివినా లోకజ్ఞానం, సామాజిక చొరవ లేకపోతే ఎలా?

వీలైతే ఈ సమయంలో మీ బంధు వులూ, స్నేహితులకు సంబంధించిన ఛార్డ్ తయారు చేసి ఓ చోట అతికించండి. వారాంతాల్లో వారిని కలవడం, ఫోన్లో మాట్లాడటం వంటివి చేయిం చండి. దీని వల్ల అను బంధాలు అలవడ తాయి. దగ్గర్లోని మ్యూజియం, చారిత్రక ప్రదేశాలూ వంటివి కూడా చూపించాలి. తర్వాత వారి అభిప్రయాలను ఓ కాగితం మీద పెట్టమని ప్రోత్సహించండి. దీనివల్ల పిల్లలు సంతో షంగా ఉండటమే కాదు చక్కటి భావ వ్యక్తి కరణనూ అలవాటు చేసుకోగలుగుతాయి. ❑

# రాధాకృష్ణులు

రాధా, కృష్ణని ప్రేయసి, వీరి ప్రేమ అనిర్వచనీయమైనది. కృష్ణుడు రాధను అన్ని విధాలా అదుకున్నాడు. ఆమె ప్రేమను చూరగొన్నాడు. అందుకు ప్రతిగా రాధ కూడా కృష్ణుని ఆరాధన భావంతో చూసింది. ఆరాధించింది. ఈ జన్మకు నీవు చూపించిన ప్రేమ చాలు నీ దాసిగా ఉండటమే నా కిష్టం కృష్ణా అని తన మనసులోని మాట చెప్పింది. కృష్ణుడు కూడా రాధను ఓ మంచి స్నేహితురాలిగా భావించాడు. ఆమెకు తొడ్పాటు అందించాడు. వారిద్దరి మధ్య ఏలాంటి చెడు భావం లేదు. చాలా మంది అనుకున్నట్లుగా కృష్ణని గోపికలలో ఈమె కూడా ఒకరు అనుకుంటారు. అది చాలా తప్పు, ఆమె ఎప్పుడుప గోపికలతో కూడి లేదు. శ్రీకృష్ణుని మనసారా ఒంటరిగానే ఆరాధించింది. ప్రేమించింది. వారి మధ్య ఏ రాసలీల లేదు. మంచి స్నేహమే వారి మధ్య చిగురించింది. జీవితాంతం నీ ప్రేమ, స్నేహమే నాకు కావలసింది నీ పాదాల దగ్గర కాసింత చోటు అని ఆమె పలుమార్లు చెప్పింది. వారిద్దరూ కలుసుకున్నప్పుడు కూడా వారి కళ్లలో ఆనంద భాష్పాలు రాలేవి. వారిద్దరిది ఒక స్నేహబావోద్వేగము ఉంది. ఓ మంచి స్నేహితుడిగా రాధ కృష్ణని ఆరాధించింది. కృష్ణుడు కూడా రాధను ఒంచి భావాలుగల మిత్రురాలుగానే చూశాడు. చాలా మచి ఉన్నతమైన ఆదర్శం వీరి ప్రేమ అంతకు మించి స్నేహం. రాధాకృష్ణ అంటారే కాని కృష్ణరాధా అని ఎక్కడా అనరు. అందుకే కృష్ణని ముందు రాధ పేరు సార్థకమైంది.



**- కనుమ ఎల్లారెడ్డి.**

ఆధ్యాత్మికం

# ఆరోగ్యానికి ద్రాక్ష !

ఈ కాలంలో ఎక్కడ చూసిన ద్రాక్ష పళ్లు విరివిగా కనిపిస్తున్నాయి. ఇవి శరీరాన్ని హైడ్రేట్‌గా ఉండడమే కాదు. అనేక పోషకాలను అందించి అనారోగ్యాలనూ దూరం చేస్తాయి.

- ద్రాక్ష పండ్లలో పొటాషియం ఎక్కువ. ఇది అధిక రక్తపోటుని అదుపులో ఉంచుతుంది. వీటిల్లోని విటమిన్ కె. కాపర్ రక్తం గడ్డకట్టడంలో ఉండే లోపాలను సరి చేసి.. శక్తినీ ఎముక బలాన్నీ పెంచుతాయి. ముఖ్యంగా మహిళల్ని మనోపాజ్ తర్వాత ఇబ్బంది పెట్టే ఆస్టియోపోరోసిస్ సమస్య తీవ్రతను తగ్గిస్తాయి. రక్తహీనతనూ అదుపులో ఉంచుతాయి.
- ఫైబర్, విటమిన్ బి6, పొటాషియం, విటమిన్ సి, మాంగనీస్ వంటి పోషకాలు కూడా ద్రాక్షలో ఎక్కువే. కొలెస్ట్రార్ సమస్యలతో బాధపడేవారు వీటిని తీసుకోవడం మేలు. ముఖ్యంగా ఫైటోకెమికల్స్ చెడు కొలెస్ట్రాల్ స్థాయుల్ని తగ్గిస్తాయి. క్యాన్సర్ రాకుండా అడ్డుపడతాయి కూడా. ద్రాక్షలోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌ను బయటకు పంపించి.. కణాల పునరుద్ధరణలో కీలకంగా పనిచేస్తాయి.
- వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని వ్యర్థాలను తొలగిస్తాయి. అధికబరువుని నియంత్రిస్తాయి. అధికవేడి, దాహం, డీహైడ్రేషన్ వంటి సమస్యలతో బాధపడేవారు రోజూ గుప్పెడు పళ్లను తింటే ఈ ఇబ్బందులు తగ్గుతాయి.



# లైకా ప్రొడక్షన్స్ 'లాల్ సలాం'

ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'లాల్ సలాం'. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా నటిస్తోన్న ఈ చిత్రాన్ని ఐశ్వర్య రజనీకాంత్ డైరెక్ట్ చేస్తున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ ఇందులో కీలక పాత్రలో నటిస్తుండడం మెయిన్ హైలైట్. రీసెంట్‌గా ముంబై డాన్ మొయిద్దీన్ భాయ్‌గా నటిస్తోన్న తలైవర్ లుక్‌ను చిత్ర యూనిట్ రివీల్ చేయగా ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను తన ట్వీట్‌తో నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లిపోయారు రజనీకాంత్. తాజాగా ఆయన తన ట్విట్టర్‌లో లెజెండ్రీ క్రికెటర్, 1983లో తొలిసారి ఇండియాకు క్రికెట్ వరల్డ్ కప్‌ను సాధించి పెట్టి నాటి కెప్టెన్ కపిల్ దేవ్‌తో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేశారాయన. లెజెండ్రీ పర్సన్, మనం అందరం ఎంతో గౌరవించాల్సిన గొప్ప మనిషి కపిల్ దేవ్‌జీతో కలిసి పనిచేయడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. క్రికెట్ వరల్డ్‌కప్‌ను సాధించి మన భారతదేశం గర్వపడేలా చేశారాయన అంటూ కపిల్ దేవ్‌తో వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్‌ను షేర్ చేసుకున్నారు రజనీకాంత్. నటనలో లెజెండ్రీ పర్సనాలిటీ క్రికెట్ లెజెండ్‌ను ప్రశంసిస్తూ చేసిన సదరు ట్వీట్ హాట్ టాపిక్‌గా మారటమే కాదు, నెట్టింట తెగ వైర్ అవుతోంది.



భారీ బడ్జెట్ విజివల్ వండర్స్ చిత్రాలతో పాటు డిఫరెంట్ కంటెంట్ చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ చిత్ర నిర్మాణ రంగంలో తమకంటూ ఓ ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకున్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్స్. రీసెంట్‌గా విడుదలైన పాన్ ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్ 2తో సూపర్ సక్సెస్‌ను సాధించిన విషయం విదితమే. ఈ నిర్మాణ సంస్థ నుంచి రానున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ 'లాల్ సలాం'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. మరోవైపు కమల్ హాసన్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న 'ఇండియన్2, అరుణ్ విజయ్, ఎమీ జాక్సన్ హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న మిషన్ చాప్టర్ 1, కోలీవుట్ అగ్ర కథానాయకుడు అజిత్‌తో చేస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'విడా ముయర్చి' వంటి క్రేజీ ప్రాజెక్ట్స్‌ని కూడా లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది.

లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న 'లాల్ సలాం' చిత్రంలో సూపర్ స్టార్ రజనీకాంత్, విష్ణు విశాల్, విక్రాంత్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సమర్పణ: సుభాస్కరన్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ఐశ్వర్య రజనీకాంత్, సంగీతం: ఎఆర్ రెహమాన్, సినిమాటోగ్రఫీ, విష్ణు రంగస్వామి, ఎడిటింగ్: బి.ప్రవీణ్ భాస్కర్ ఆర్ట్: రాము తంగరాజ్, స్టైలిష్ట్: లసతన్య ఎన్.జె.పబ్లిసిటీ డిజైనర్: శివ మ్ సి.కబిలన్, పిఆర్‌ఒ: నాయుడు సురేంద్ర కుమార్-ఫణి కందుకూరి

# 'శ్రీరంగనీతులు' టైటిల్ పోస్టర్ విడుదల



సుహాస్, కార్తిక్ రత్నం, రుహాని శర్మ ప్రధాన పాత్రలలో నటిస్తోన్న చిత్రం 'శ్రీరంగనీతులు'. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నం.1గా వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మిస్తున్నారు. న్యూ ఏజ్ కామెడీ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం ద్వారా ప్రవీణ్ కుమార్ విఎస్‌ఎస్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ పూర్తిచేసుకుని శరవేగంగా నిర్మాణాంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా టైటిల్ పోస్టర్ విడుదల చేసింది చిత్ర యూనిట్. అర్జున్ రెడ్డి ఫేమ్ హర్ష వర్ధన్ రామేశ్వర్, సేవ్ ది టైగర్స్ ఫేమ్ అజయ్ అర్సాడ సంగీత దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి టిజో టామి సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. విరాజ్ అశ్విన్, తనికెల్ల భరణి, గీతా భాస్కర్, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో సుహాస్, కార్తిక్ రత్నం, రుహాని శర్మ, విరాజ్ అశ్విన్, తనికెళ్ల భరణి, గీత భాస్కర్ శ్రీనివాస్ అవసరాల, దేవీ ప్రసాద్, జీవన్ రెడ్డి, సంజయ్ స్వరూప్, సివిఎల్ నరసింహారావు తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ప్రవీణ్ కుమార్ విఎస్‌ఎస్, నిర్మాత: వెంకటేశ్వరరావు బల్మూరి, సంగీతం: హార్షవర్ధన్ రామేశ్వర్, అజయ్ అర్సాడ, సినిమాటోగ్రఫీ: టిజో టామి.

# 'వృషభ' ట్రైలర్ విడుదల



వికే మూవీస్ బ్యానర్‌లో జీవన్, అలేఖ్య నటీనటులుగా, ఉమాశంకర్ రెండి నిర్మాతగా, అశ్విన్ కామరాజు కొప్పల దర్శకుడిగా నిర్మిస్తున్న చిత్రం వృషభ. ఈ చిత్రం ట్రైలర్‌ను ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ విడుదల చేశారు. ఈ కార్యక్రమం పలమనేరులో ఘనంగా నిర్వహించారు. మూవీ టైటిల్ పోస్టర్‌ను గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ ఆర్ చెంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పవిత్ర మురళికృష్ణ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, వృషభ చిత్రం ట్రైలర్ చాలా బాగుంది. కొత్త కథతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారన్న నమ్మకం ఉంది. ఈ చిత్రం బృందానికి అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. నిర్మాణ ఉమాశంకర్ రెడ్డి మాట్లాడుతూ మా వృషభ చిత్రం ట్రైలర్ లాంచ్‌చేసిన ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ గారికి ధన్యవాదాలు అన్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ కామరాజు కొప్పల మాట్లాడుతూ, ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ గారి చేతుల మీదుగా వృషభ ట్రైలర్ విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. 1960 కాలం నాటి నేపథ్యంలో కథ ఉంటుంది. ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించాము. మా నిర్మాత ఉమాశంకర్ రెడ్డి ఎక్కడా కూడా ఖర్చుకు వెనకాడకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు అన్నారు. అనిల్, మురళి క్రిష్ణారెడ్డి, లక్ష్మీ, ప్రియ, కృష్ణచైతన్య తదితరులు నటిస్తున్న ఈ త్రానికి డిఒపి యుఎస్ విజయ్, ఎడిటర్: మహేంద్రనాథ్, సంగీతం: ఎంఎల్.రాజూ, నిర్మాత: ఉమాశంకర్ రెడ్డి, దర్శకత్వం: అశ్విన్ కామరాజు కొప్పల.




# విడుదలకు సిద్ధమైన 'ట్రక్కర్'



నువ్వొస్తానంటే నేనొద్దంటానా, బొమ్మరిల్లు వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో 'ట్రక్కర్' సినిమాతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ జి క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి నిర్మిస్తున్నారు. సాధారణంగా సిద్ధార్థ్ సినిమాలలో ప్రేమ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అయితే ఈ సినిమాలో ప్రేమ సన్నివేశాలతో పాటు ఉత్కంఠను రేపేలా అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలు కూడా ఉండనున్నాయి. ఇప్పటికే విడుదలైన ట్రక్కర్ ప్రేక్షకులను ఎంతగానే ఆకట్టుకుంది. రొమాన్స్, యాక్షన్ మేళవింపుతో రూపొందిన ఈ టీజర్ సినీ ప్రియుల దృష్టిని ఆకర్షించింది. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను ఆకట్టుకొని ఘన విజయం సాధించి, సిద్ధార్థ్ కెరీర్‌లో మరో గుర్తుండిపోయే సినిమా అవుతుందని చిత్ర బృందం ఎంతో నమ్మకంగా ఉంది. ఈ సినిమాలో అభిమన్యు సింగ్, యోగి బాబు, మునీష్ కాంత్, ఆర్జే విఘ్నేశ్ కాంత్ తదితరులు ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. నివాస్ కె ప్రసన్న సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా వాంచినాథన్ మురుగేశన్, ఆర్ట్ డైరెక్టర్‌గా ఉదయ కుమార్ కె. ఎడిటర్‌గా జీవి గౌతమ్ వ్యవహరిస్తున్నారు. రచన, దర్శకత్వం: కార్తీక్ జి.క్రిష్

# ఎల్‌వి గంగాధర శాస్త్రికి 'గౌరవ డాక్టరేట్'

ప్రసిద్ధ గాయకులు, గీతాగాన, ప్రవచన ప్రచారకర్త శ్రీ ఎల్‌వి.గంగాధర్ శాస్త్రికి ఉజ్జయిని, మధ్యప్రదేశ్‌లోని 'మహర్షి పాణిని సంస్కృత ఏవం వైదిక విశ్వవిద్యాలయం 'గౌరవ డాక్టరేట్' ప్రకటించింది. భారతీయ సంస్కృతిని పరిరక్షించడంలో భాగంగా భారతీయ ఆధ్యాత్మిక సారమైన భగవద్గీతలోని 700 శ్లోకాలను స్వీయ సంగీతంలో తెలుగు తాత్పర్య సహితంగా గాన చేసి వింటుంటే దర్శిస్తున్న అనుభూతి కలిగించే అత్యున్నత సాంకేతిక విలువలతో రికార్డు చేసి, విడుదల చేసి అంతటితో తన బాధ్యత తీరిపోయిందని భావించకుండా స్వార్థ రహిత ఉత్తమ సమాజ నిర్మాణం కోసం గీతా ప్రచారమే తన జీవితంగా మలుచుకున్నందుకు శ్రీ గంగాధర శాస్త్రికి గౌరవ డాక్టరేట్‌ను ప్రకటిస్తున్నామని పాణిని విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సి.జి విజయ కుమార్ తెలియచేశారు. మే 24, 2023 ఉదయం 11 గంటలకు కాఠీ మార్గ్‌లోని విక్రం కీర్తి మందిరం, ఉజ్జయిని మధ్యప్రదేశ్‌లో జరిగే మహర్షి పాణిని సంస్కృత్ ఏవం వైదిక్ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవంలో ఆయనకు గౌరవ డాక్టరేట్‌తో సన్మానించునట్లు తెలిపారు. ఈ సందర్భంగా గీతాగాన, ప్రవచన, ప్రచారకర్త భగవద్గీతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎల్‌వి గంగాధర శాస్త్రి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, మధ్యప్రదేశ్ గవర్నరు, ఆ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల కులపతి శ్రీ మంగుభాయ్ పటేల్‌కు, మహర్షి పాణిని విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీ విజయ్ కుమార్ సిజికు, మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్‌కు, ఉన్నత విద్యాశాఖా మంత్రి శ్రీ మోహన్ యాదవ్‌లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా భగవద్గీతా ఫౌండేషన్ ద్వారా తాను 17యేళ్లుగా చేస్తున్న కృషిని గుర్తించిన భారతీయ జనతా పార్టీ మధ్యప్రదేశ్ ఇన్‌ఛార్జ్, తెలుగువాడైన శ్రీ పి.మురళీధర రావు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా తనకీ గౌరవం దక్కిందని, అందుకు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నా నని గంగాధర శాస్త్రి అన్నారు.సంస్కృత వ్యాకర్త అయినా 'పాణిని మహర్షి' పేరుతో స్థాపించిన విశ్వవిద్యాలయం నుంచి ఈ గౌరవం పొందడం సముచితంగా, అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తనకు లభించిన ఈ గౌరవం-తనకు జన్మనిచ్చి తల్లిదండ్రులకు, తన 17యేళ్ల భగవద్గీతా ప్రయాణంలో సహకరించిన భార్యాబిడ్డలకు, మార్గనిర్దేశకత్వం చేసిన గురువులకు, ప్రపంచం నలుమూలల నుంచి చేయూతనందించిన భగవద్గీత అభిమానులకే చెందుతుం దని, తాను కేవలం శ్రీకృష్ణుడు ఉపయోగించుకున్న సాధనం మాత్రమేనని గంగాధర శాస్త్రి అన్నారు. స్వార్థ రహిత ఉత్తమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా భగవద్గీత పునాదులపై నిర్మించిన లాభాపేత లేని ఆధ్యాత్మిక, సామాజిక సంస్థ భగవద్గీతా ఫౌండేషన్ ద్వారా గీతా ప్రచారంతో పాటు పేద విద్యార్థులకు, అనాధ బాలలకు వికలాంగులకు, వృద్ధాశ్రమాలకు చేయూత, గోసేవ, యోగ శిక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గంగాధర శాస్త్రి చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆధ్యా త్మిక సామాజిక సేవా క్షేత్రంగా తెలుగునాట 'భగవద్గీతా యూనివర్సిటీ' స్థాపనే పరమ లక్ష్యంగా 'భగవద్గీతా ఫౌండేషన్' కృషి చేస్తుందని చెబుతూ మతాలకు అతీతమైన జ్ఞాన గ్రంథం భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదివి ఆచరించాలని, గీతను బాల్య దశ నుంచే పిల్లలకు నేర్పించాలని కోరారు.



# 'సింహాద్రి' రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో విశ్వక్ సేన్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ సింహాద్రి సినిమాను ప్రపంచవ్యాప్తంగా మే 20న రిలీజ్ చేస్తున్న విషయం విదితమే. ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా సింహాద్రి వెయ్యి షోలను ప్లాన్ చేశారు. ఇక ఈ సినిమాను రీ రిలీజ్ ఈవెంట్‌ను బుధవారం గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు యంగ్ హీరో విశ్వక్ సేన్, హను రాఘవపూడి, గోపీచంద్ మలినేని, మైత్రి నిర్మాత నవీన్‌లు ముఖ్య అతిథులుగా వచ్చారు. ఈ ఈవెంట్‌లో.. విశ్వక్ సేన్ మాట్లాడుతూ కొన్ని చోట్ల చీఫ్ గస్ట్ అని తప్పుగా వేశారు. కొన్ని చోట్ల డై హార్డ్ ఫ్యాన్స్ అని కరెక్ట్‌గా వేశారు. ఓ హీరో బర్త్ డే సందర్భంగా పాత సినిమాకు వెయ్యి షోలు వేయడం మామూలు విషయం కాదు. ఎన్టీఆర్‌కు అభిమాని అవ్వడం గర్వంగా ఉంది. మూడు రోజుల పెళ్లి ఉంటుంది. ఇప్పుడు మూడు రోజుల బర్త్ డే. అమెరికాలో ఎన్ని ఈవెంట్లు ఉన్నా కూడా నా మూవీ ఈవెంట్ కోసం వచ్చారు. నచ్చిన హీరోతో ఫోటో దిగితే చాలని అనుకుంటాం. అలాంటిది మన హీరో మన కోసం వచ్చి మనల్ని బ్లెస్ చేస్తే ఇంకెలా ఉంటుంది. మనం మన హీరోలను దేవుళ్లుగా భావిస్తుంటాం. థియేటర్లను దేవాలయాలుగా చూసుకుందాం. అభిమానులంతా కూడా జాగ్రత్తగా ఇంటికి వెళ్లండి అని అన్నారు. హను రాఘవపూడి మాట్లాడుతూ, రాజమౌళి గారు ఈ సినిమాను చేస్తున్నప్పుడు నేను చంద్రశేఖర్ యేలేటి వద్ద పని చేస్తున్నాను. నేను ఎన్టీఆర్ గారికి చాలా పెద్ద అభిమానిని. ఈ సినిమాను మా ఊళ్లో ఫ్రెండ్స్ అందరితో కలిసి చూశాను అని అన్నారు. గోపీచంద్ మలినేని మాట్లాడుతూ, సినిమా రీ రిలీజ్‌కు ఇలాంటి పెద్ద ఫంక్షన్ జరగడం ఇది మొదటి సారి. సింహాద్రితో ఫ్యాన్స్ కొత్త ఒరవడిని సృష్టించారు. సింహాద్రి ట్రైలర్‌ను ఇప్పుడు ప్లే చేసినా గూస్ బంప్స్ వస్తున్నాయి. ఈ సినిమాను నేను హైదరాబాద్, ఒంగోలు, విజయవాడలో మూడు సెంటర్లలో చూశాను. ఇంటర్‌వెల్ బ్లాక్ అదిరిపోతుంది. ఈ సినిమాలో నాకు కొన్ని సీన్స్ చాలా ఇష్టం. నాజర్ గారు స్నానం చేసి వచ్చేలోపు అల్లరి రవిని కొట్టి వస్తాడు. ఆ సీన్ మామూలుగా ఉండదు. అలాంటి ఎపిసోడ్స్ చాలా ఉంటాయి. మాస్‌లో డైలాగ్ చెప్పాలన్నా, హీరోయిజాన్ని పీక్స్‌కు తీసుకువెళ్లాలన్న ఎన్టీఆర్ వల్లే సాధ్యమన్నారు.

మైత్రీ నిర్మాత నవీన్ మాట్లాడుతూ, ఇది చాలా కొత్త ఎక్స్‌పీరియెన్స్. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లు చూశాం. కానీ ఇది రీ రిలీజ్ ఈవెంట్. 20యేళ్ల క్రితం వచ్చిన ఈ సినిమా ట్రైలర్‌ను ఇప్పుడు చూశాక మళ్లీ సినిమాను చూడాలనిపిస్తుంది. ఈ సినిమాను నేను అమెరికాలో చూశాను అన్నారు.


# డిఫరెంట్ కాన్సెప్ట్‌తో 'డైరెక్టర్ సాబ్'

హార్తిక్ ప్రొడక్షన్స్ పతాకంపై రమణ భార్గవ, పింగ్ పాంగ్ సూర్య, రిమ్‌జిమ్ శర్మ, జోగి బ్రదర్స్ అశోక్ కుమార్, చిన్నా, చిత్రం శీను నటీనటులుగా హార్తిక్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'డైరెక్టర్ సాబ్'. ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న సందర్భంగా చిత్ర మోషన్ పోస్టర్ అండ్ ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నటుడు అశోక్ కుమార్, తోటపల్లి సాయినాథ్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొని డైరెక్టర్ సాబ్ మోషన్ పోస్టర్ అండ్ పష్టన లుక్‌ను విడుదల చేయడం జరిగింది.

ప్రముఖ రచయిత తోటపల్లి సాయినాథ్ మాట్లాడుతూ, దర్శకులు రాజమౌళి గారు తెలుగు సినిమాకు ఆస్కార్ తీసుకొచ్చి కొత్త దర్శకులకు ఇన్స్పిరేషన్‌గా నిలిచారు అన్నారు. నటుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ సినిమా అంటే ఎంతో ప్యాషన్ ఉన్న దర్శకుడు హార్తిక్, సినిమా ద్వారా ప్రేక్షకులకు కొత్త దనం చూపించాలనే తపన తనలో కనబడింది. ఇప్పుడు విడుదల చేసిన డైరెక్టర్ సాబ్ చిత్ర మోషన్ పోస్టర్ అండ్ ఫస్ట్ లుక్ చాలా డిఫరెంట్‌గా ఉంది. చూడగానే మంచి పాజిటివ్ వైబ్స్ కలిగేలా చాలా బాగుంది అన్నారు.

చిత్ర దర్శక, నిర్మాత హార్తిక్ మాట్లాడుతూ, మా మోషన్ పోస్టర్ అండ్ ఫస్ట్ లుక్ లాంచకు వచ్చిన పెద్దలకు ధన్యవాదములు. తెలుగు ప్రేక్షకులకు ఈ మధ్య కొత్త కథలను ఎంకరేజ్ చేయడమే కాకుండా కొత్త కాన్సెప్ట్‌తో వస్తు్న సినిమాలకు బ్రహ్మారథం పడుతున్నారు. ఇప్పుడు మేము కూడా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సెలెక్ట్ చేసుకొని తీస్తున్న మా డైరెక్టర్ సాబ్ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది అని ఆయన అన్నారు.

ఈచిత్రంలో రమణ భార్గం, పింగ్ పాంగ్ సూర్య, రిమ్‌జిమ్ శర్మ, జోగి బ్రదర్స్ అశోక్ కుమార్, జెఎల్ శ్రీనివాస్, చిన్నా, చిత్రం శీను, నరసింహ రాజు, జెమినీ సురేష్; వినోద్ బాలా, పి కృష్ణ, సుచరిత, భరత్ రాజ్, కెఆర్ వెంకటేశ్. ఈ చిత్రానికి లిరిక్స్, డైలాగ్స్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, నిర్మాత: హార్తిక్, డిఒపి: గణేష్ అర్లీ, సంగీతం: సారథి ఆర్‌జి, ఎడిటింగ్: శాంసన్.



# ఎన్టీఆర్ జీవితం ప్రజా రాజకీయ రంగాల్లో ఎంతో ఘనం

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వైభవోపేతంగా సినీదిగ్గజాలు ఎన్టీఆర్-కృష్ణ-దాసరి జయంత్యుత్సవాలు

**హైదరాబాద (రవీంద్రభారతి), మె 19, ప్రభాతవార్త :** డా. నందమూరి తారక రామారావు జీవితం ప్రజా, రాజకీయరంగాల్లో చాలా విశేషం, ప్రత్యేకమైనదని, రాజకీయ ప్రాతిపదిక ఏదీలేకుండా స్వీయశక్తి, ప్రజాభిమానం, స్పందనలతో రాజకీయరంగంలో తరంగంలా విచ్చేసి దేశంలో వేళ్లానుకున్న రాజకీయ వ్యవస్థ, కాంగ్రెస్ పార్టీని కూకటివేర్లతో పెరికివేసి, ఏపి శాసనసభకు మొదటిసారి పోటీలోనే విజయదుంధుభి మ్రోగించి దేశంలో ఒక ప్రాంతీయపార్టీ కూడా జాతీయపార్టీకి ఎదురొడ్డి విజయం సాధిస్తుందని ఎలుగెత్తిచాటిన మహోన్నతుడు రాజకీయవేత్త ఎన్టీరామారావు అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కొనియాడారు. సాంఘిక, రాజకీయ జీవనంలో ఏపి ముఖ్యమంత్రిగా ఎంతోమందిని ప్రభావితం చేశారని, రాజకీయానికి నూతన నిర్వచనాన్ని అందించి ఆపాదించి చేకూర్చారన్నారు. రాజకీయాల్లో విద్యావంతుల్ని ప్రోత్సహించి ఎమ్మెలే, ఎంపిలుగా, కేంద్ర రాష్ట్ర మంత్రులుగా అవకాశమిచ్చి ఎదుగుదలకు దోహదపడ్డారని గుర్తుచేశారు. తెలుగు చిత్రసీమలో అగ్రగణ్య మహోన్నత నటుడు, ఎంతోమంది ఆరాదించే గొప్ప రాజకీయ నాయకుడు డా. నందమూరి తారక రామారావు పేరుమీదుగా ఏర్పాటు చేసిన అవార్డును ఆయన వీరాభిమాని, తెలంగాణ తొలి శాసనసభ సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారికి ఎంతో సబబుగా ఉందని నిర్వాహ కులను అభినందిస్తూ అవార్డు స్వీకర్త మధు సూదనా చారికి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలను తెలి పారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్, ఆర్.ఆర్.ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఎన్టీఆర్-కృష్ణ-దాసరి జయంతి వేడుకలు, సీల్‌వెల్ సుస్వరాలు-36 శీర్షికన నవరస గాయని, శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని నేతృత్వంలో పలువురు వర్ధమాన గాయకులచే వీరు నటించిన, దర్శకత్వం వహించిన అద్భుత చలనచిత్రాల్లోని ఆణిముత్యాల్లాంటి పాటలతో ఎన్టిఆర్-కృష్ణ-దాసరి సినీగీతాంజలి కార్యక్రమాలు సీల్‌వెల్ సీఈఓ బండారు సుబ్బారావు సభాధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విశిష్ట అతిథులు దామోదర్‌గుప్తా, బి.భీమ్‌రెడ్డి, సీనియర్ సంపాదకుడు డా. మహ్మద్‌రఫీ, కుసుమ భోగరాజు, టి.రామకృష్ణ, ఎం.శివకుమార్, ఆమని, దైవజ్ఞశర్మ తదితరులతో కలిసి ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారిని ఘనంగా సత్కరించి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు డా. నందమూరి తారక రామారావు స్ఫూర్తి అవార్డు, హీరో సుమన్‌కు కృష్ణ అవార్డు, బొమ్మకు మురళికి దాసరి నారాయణరావు యువదర్శక అవార్డులతోపాటు ఎన్టీఆర్ సేవాపురస్కారాలను ఎలమంచిలి జగదీష్, తాటికొండ పట్టాభి, ఎన్టీఆర్ శ్రమశక్తి పురస్కారం సర్పంచ్ జి.శ్రీనివాస్‌గౌడ్‌లకు ప్రదానం చేసి ఎంతగానో అభినందించారు. ముందుగా స్వాగతోపన్యాసంలో బండారు సుబ్బారావు కార్యక్రమ నేపథ్యాన్ని సవివరంగా తెలియజేశారు. సభకుముందు సభానంతరం సీల్‌వెల్ సుస్వరాలు-36 శీర్షికన నవరస గాయని, శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని నేతృత్వంలో పలువురు వర్ధమాన గాయకులచే వీరు నటించిన, దర్శకత్వం వహించిన అద్భుత చలనచిత్రాల్లోని ఆణిముత్యాల్లాంటి పాటలతో ఎన్టిఆర్-కృష్ణ-దాసరి సినీగీతాంజలి అధికసంఖ్యలో విచ్చేసిన చలనచిత్ర, సినీసంగీత ప్రియులు, ఎన్టీఆర్, కృష్ణ, దాసరిల అభిమానులు, ఔత్సాహిక ప్రేక్షకులను ఎంతగానో అలరించి వీనులవిందు చేశాయి.

## నేడు ఇసెట్ పరీక్ష

### 23,263 మంది దరఖాస్తు

**హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఇసెట్-2023 పరీక్షను నేడు (శనివారం) నిర్వహించనున్నారు. పాలిటెక్నిక్‌లో ఇంజనీరింగ్ డిప్లమాను పూర్తి చేసిన వారు.. నేరుగా ద్వితీయ సంవత్సరం ఇంజనీరింగ్ కోర్సులో చేరడం కోసం ఇసెట్ పరీక్షను నిర్వహించనున్న సంగతి తెలిసిందే. పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 23,263 మంది దరఖాస్తు చేసుకున్నారని ఇసెట్-2023 అధికారులు తెలిపారు. ఇసెట్-2023 పరీక్ష కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో 91 కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ రీజియన్‌లో 40, తెలంగాణ జిల్లాల్లో 44, ఆంధ్రప్రదేశ్‌లో 7 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతించనున్నట్టు అధికారులు స్పష్టం చేశారు. పరీక్షకు నిమిషం ఆలస్యం అయినా అనుమతించబోమని తెలిపారు. విద్యార్థులు త్వరగా పరీక్ష కేంద్రాలకు రావాలని సూచించారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలుచేయాలి

### వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### సర్కారుకు ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త:** రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్ చేసింది. 2014 ఎన్నికల హామీ అయిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు విషయం ఇప్పటివరకు కెసిఆర్ ప్రభుత్వం అమలు చేయలేదని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ విమర్శించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సమయపాలన లేకుండా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తూ.. ప్రజాసమస్యలను వెలికితీస్తున్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదన్నారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామంటూ ప్రజాప్రతినిధులు మాటలు, ప్రకటనలకే పరిమితం అయ్యారు తప్ప అమలు చేయడంలో విఫలం అయ్యారని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమ నిధి, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, అందరికీ హెల్త్‌కార్డులు, అందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వడంలో జాప్యం తగదన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అందించాలని.. హైదరాబాద్‌లో జర్నలిస్టు భవన్‌ని నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భర్త వేధింపులకు నవవధువు బలి



నిషిత (ఫైల్)

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), మే 19, ప్రభాతవార్త:** భర్త వేధింపులు భరించలేక నవవధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపునగర్‌కు చెందిన నర్సింహారెడ్డి కుమార్తె నిషిత(24) వివాహం ఇటీవలె వీర్లపల్లి శ్రీరాంరెడ్డి కుమారుడు సంతోష్‌రెడ్డితో వైభవంగా జరిగింది. వివాహ సమయంలో సంతోష్‌రెడ్డికి కట్నంగా ఇస్తానన్న 550 గజాల స్థలం వెంటనే తన పేరుమీద రిజిష్టర్ చేయాలని భార్య నిషిత, మామ నర్సింహారెడ్డిని ఒత్తిడి చేశాడు. అయితే సంతోష్‌రెడ్డి మామ వారంరోజుల తరువాత రిజిష్టర్ చేస్తానని చెప్పినా వినకుండా భార్య నిషిత సెల్‌ఫోన్‌ను బలవంతంగా తీసుకొని ఫోన్ కాంటాక్ట్‌లో ఉన్న అబ్బాయిల నెంబర్లు, వాట్సాప్ ఛాటింగ్‌లను చూపించి వారితో నిషితకు అక్రమంగా సంబంధం అంటగట్టి నిత్యం వేధించేవాడు. ఈ క్రమంలో సంతోష్‌రెడ్డి తన భార్యను తీసుకొని ఈ నెల 18న మామ నర్సింహారెడ్డి ఇంటికివెళ్లి అక్కడే నిషితపై దుర్భాషలాడుతూ చేయిచేసుకొని భార్య ఫోన్‌ను తీసుకొని వెళ్లిపోయాడు. ఈ విషయంపై నర్సింహారెడ్డి పెద్దమనుషులతో మాట్లాడుతుండగా రాత్రి 10గంటల సమయంలో సంతోష్‌రెడ్డి ఫోన్‌చేసి నిషితతో గొడవ పెట్టుకోగా మనస్తాపం చెంది గ్రౌండ్‌ఫ్లోర్‌లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఎన్టీఆర్ శత జయంతి వేడుకలకు సర్వం సిద్ధం

**హైదరాబాద్ (మూసాపేట), మే 19, ప్రభాతవార్త:** నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలకు సర్వం సిద్ధమైంది. నేడు సాయంత్రం 5గంటలకు కూకట్‌పల్లిలోని కైతలాపూర్ గ్రౌండ్‌లో ఈ సభను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు టీడీ జనార్ధన్ వెల్లడించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నందమూరి కుటుంబ సభ్యులతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సినీ రాజకీయ ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన నందమూరి తారక రామారావుకి భారతరత్న ప్రకటించాలని ప్రధాని మోదీని విజ్ఞప్తి చేశారు. నేడు సాయంత్రం జరగబోయే సభలో ఎన్టీఆర్ జీవిత చరిత్రతో కూడిన పుస్తక ఆవిష్కరణతో పాటు ఆప్ వెబ్ సైట్‌ను కూడా ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, సినీ నటుడు మురళీమోహన్, నందమూరి రామకృష్ణతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బిసిలంతా కాంగ్రెస్ పార్టీని నమ్మాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, బిజెపిలు ఎన్నడూ లేని విధంగా బిసి నినాదాన్ని ఎత్తుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నేతు రాములు నాయక్, సంగిశెట్టి జగదీష్,నగేష్ ముదిరాజ్, చరణ్‌కౌశిక్, రోహిన్‌రెడ్డి, మానవతారాయ్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ నిరుద్యోగులను, బిసిలను బిజెపి మోసం చేసిందన్నారు. బిసిలు కాంగ్రెస్ పార్టీని నమ్మాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే పనిచేసి తీరుతుందన్నారు. బిసిలంతా ఏకమైన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడోన యాత్ర తరువాత బిసి జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని లేఖ రాశారన్నారు.

# 29న ఎంసెట్ ఫలితాలు

### విద్యార్థుల నుంచి 2,374 అభ్యంతరాలు

### అగ్రికల్చర్, ఫార్మసీలో 674.. ఇంజినీరింగ్‌లో 1700

### అభ్యంతరాలపై సబ్జెక్ట్ నిపుణుల కమిటీ

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఈ నెల 10 నుంచి 14 వరకు నిర్వహించిన ఎంసెట్-2023 పరీక్షలు ప్రశాంతంగా జరుగగా.. వాటికి సంబంధించిన ఫలితాలను ఈ నెల 29న విడుదల చేయడానికి పరీక్షను నిర్వహించిన జేఎన్‌టీయూ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఒకవేళ 29న వీలు కాకపోతే 30న జేఎన్‌టీయూలోనే ఫలితాలను విడుదల చేయనున్నట్టు సమాచారం. ఎంసెట్-2023కి సంబంధించి విద్యార్థుల నుంచి మొత్తం 2374 అభ్యంతరాలు వచ్చినట్టు అధికారులు తెలిపారు. అయితే వాటిలో సరైన ఆధారాలతో ఉన్న అభ్యంతరాలు కేవలం 20 శాతం మాత్రమే ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. మిగిలినవి కేవలం అభ్యంతరాలను చెప్పాలి కాబట్టి చెప్పినట్టుగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ నెల 10, 11 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరుగగా.. వాటికి సంబంధించిన ప్రాథమిక కీని 14న విడుదల చేశారు. ప్రాథమిక కీ పై 674 అభ్యంతరాలు వచ్చాయి. ఈ నెల 12 నుంచి 14 వరకు నిర్వహించిన ఇంజనీరింగ్ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీని 15న విడుదల చేశారు. ఇందుకు సంబంధించి 1700 అభ్యంతరాలు వచ్చాయి. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలతోపాటు.. ఇటు ఇంజనీరింగ్ పరీక్షలకు వచ్చిన అభ్యంతరాలను పరిశీలించడానికి ఎంసెట్-2023 అధికారులు సబ్జెక్టు ఎక్స్‌ఫర్ట్ కమిటీని నియమించారు. కమిటీ నివేదిక ఆధారంగా ఫైనల్ కీని ఫలితాలను విడుదల చేయనున్నారు. అందులో భాగంగా ఎంసెట్-2023 ఫలితాలను ఈ నెల 29న గానీ లేదా 30న గానీ విడుదల చేయడానికి అధికారులు ప్రణాళికలను సిద్ధం చేసినట్టు తెలిసింది.

## పర్యాటకరంగాన్ని 'టూరిజం డెస్టినేషన్'గా మారుస్తాం

- పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్



ప్రసంగిస్తున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** తెలంగాణ పర్యాటకరంగాన్ని ప్రపంచ స్థాయిలో నిలిచేలా ప్రణాళికలు రచించాలని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం సంస్థ ప్రధాన కార్యాలయంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మనోహర్‌రావు, డిప్యూటి డిజిఎం డి.నత్ర, మార్కెటింగ్ మనజింగ్ క.అంజిరెడ్డ తదితర అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ పర్యాటకరంగం అందరికి ఆకట్టుకుంటూ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని, నియోజకవర్గం, జిల్లా, స్థానిక స్థాయిల్లో పర్యాటకరంగంపై అకాడమిక్ సంవత్సరం విద్యార్థులను సమన్వయం చేస్తూ అందరికీ ఈ రంగంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. సిఎం కెసిఆర్ ఈరంగం అభివృద్ధికి అన్నివిధాలుగా అండగా ఉన్నారని, పర్యాటక రంగం అభివృద్ధికి అవసరమైన నిధులు పట్ల సానుకూలంగా ఉన్నారని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ పర్యాటకరంగాన్ని 'టూరిజం డెస్టినేషన్'గా మార్చేదిశగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.సరిత, ప్రాజెక్ట్స జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డి, పిఆర్వో మధురరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల వృత్తులకు లక్ష రుణం ఎన్నికల స్టంట్

- 5.77 లక్షల పెండింగ్ దరఖాస్తులకు రుణాలు ఇవ్వండి
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మె 19,ప్రభాతవార్త:** ఎన్నికలు దగ్గర పడుతుండటంతో సిఎం కెసిఆర్ తన హామీలతో బిసిలను మభ్యపెడుతున్నాడని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య విమర్శించారు. కేబినేట్ మీటింగ్‌లో బిసికులవృత్తులు చేసే వారికి లక్షల రూపాయలు రుణాలు ఇస్తామని ప్రకటించారని ..ఇది కేవలం ఎన్నికల స్టంట్ అని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల సమయంలో ఇదే తరహాలో రుణాలు ఇస్తామని ..5లక్షల 77వేలమంది నుంచి అప్లికేషన్లు తీసుకుని పెండింగ్‌లో పెట్టారని మండిపడ్డారు. ఈమేరు శుక్రవారం కాచిగూడలో బిసిసంక్షేమసంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం, రాష్ట్ర కన్వీనర్ లాల్‌కృష్ణల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి బంధు కోసం తాము పోరాటాలు చేస్తే త్వరలోనే బిసిబంధు అమలు చేస్తామని హామీ ఇచ్చిన సిఎం ఇప్పటి వరకు దాన్ని నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వానికిచిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసిబంధు ప్రకటించి ప్రతికుటుంనికి 10లక్షల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ఎక్కువ పన్నులు కడుతున్న బిసిలను పాలకులు బిచ్చగాళ్లగా చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ బిసివ్యతిరేక విధానాన్ని అవలంభిస్తున్నారని ..తనవైఖరి మార్చుకోవాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో బిసిలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనా రాయణ, సి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**రేపు తిరుపతిలో బిసి ఉద్యోగుల మహాసభ : ఎంపి ఆర్.కృష్ణయ్య**

దేశవ్యాప్తంగా ఉన్న బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం విద్యానగర్‌లో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ బిసి ఉద్యోగుల రాష్ట్ర మహాసభలను మే 21న తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీలోని సెనెట్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిసి ఉద్యోగులకు పెద్దఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా.ఎన్ శ్రీనివాస్, నీలం వెంకటేష్, భూపేష్‌సాగర్, సుధాకర్, వేముల రామకృష్ణ, అంగిరేకుల వరప్రసాద్, రామరాజు,బెల్లంకొండ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నిస్తేజంగా ఉంటే ఏర్పడేది ఫాసిజమే

- లోకసభ పూర్వ సెక్రటరీ జనరల్ పిడిటి.చారి
- సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య స్మారకోపన్యాసం





ప్రసంగిస్తున్న లోకసభ పూర్వ సెక్రటరీజనరల్ పిడిటి.చారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 19, ప్రభాతవార్త:** నేటి పాలకులకు చరిత్ర అంటే గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా 38వ స్మారకోపన్యాసాన్ని శుక్రవారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎస్‌వికె ట్రస్ట్ చైర్మన్ బి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగింది. 'భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం-సవాళ్ళు, రాజ్యాంగ విలువలు' అనే అంశంపై పీడీటీ చారి ప్రసంగించారు. విలువ అంతకన్నా లేదని, తమవాదనలు నెగ్గించుకోవడానికి వీలుగా తప్పుడు చరిత్రను సృష్టించడానికి వాస్తవాలను తలకిందలు చేయటానికి కూడా నేడు వారు సన్నదద్దులేనని అన్నారు. ప్రజాస్వామ్యం విలువ ఏమిటో ప్రజలకు అర్ధమైతేనే ప్రజాస్వామ్యం అని, రాజ్యాంగ విలువలు కాపాడుకోవడానికి నడుంబిగ్గించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రస్తుతం మనచుట్టూ జరుగుతున్న అనేక పరిణామాలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరిస్తున్నా స్పందించలేని స్థితికి చేరుకున్నామని, నాగరికత ప్రస్థానంలో ఏ ఒక్క తరం నిస్తేజంగా మారినా ఫాసిస్టు రాజ్యాం ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే నేటి లౌకి ప్రజాతంత్ర గణతంత్ర భారతం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాలు అని అన్నారు. రానున్న కాలంలో పరిణామాలు ఏ మలుపు తీసుకుంటాయో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి దాపురించిందన్నారు. భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో ఎప్పుడైతే శక్తివంతమైన నాయకుడు అధికారానికొస్తాడో ఆయా సందర్భాల్లో పార్లమెంట్ బలహీనపడుతూ రావడం దురదృష్టకరమైన సందర్భం అని, రానురాను భారత ప్రజాస్వామ్యం వ్యవస్థాగత ప్రజాస్వామ్యంగా మనుగడ సాగించడానికి బదులు నాయకత్వానికి కేంద్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. శక్తివంతమైన నాయకుడికి ఎక్కడాలేని ప్రాధాన్యత ఇవ్వడం అలవాటుగా మారిందని, వివిధ రాజకీయ పార్టీల అధినేతల ముందు సాష్టాంగ ప్రమాణం చేసే వేదికలుగా చట్టసభలు మారిపోయాయని, అధినేత అన్న పదం ప్రజాస్వామిక సంస్కృతిని వ్యక్తం చేసే పదం కాన్నప్పటికీ మన పార్లమెంటేరియన్‌లు తమ విధేయతను ప్రదర్శించుకోవడానికి అధినేతల అడుగులకు మడుగులొత్తటం ప్రారంభమైందని అన్నారు. భారత పార్లమెంట్ ఎదుర్కొంటున్న సవాళ్ళు ఏమిటన్న ప్రశ్న వేసుకుని విశ్లేషించే క్రమంలో భారత పార్లమెంట్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్ళు వర్తమాన రాజకీయాలేనని అని అన్నారు. భారత పార్లమెంటరీ వ్యవస్థలో 150కోట్ల భారతీయుల భవిష్యత్తును నిర్ణయించే బడ్జెట్‌ను కేవలం 15 నిమిషాల్లోనే ఆమోదం పొందడం కార్యనిర్వాహకవర్గపు బాధ్యతారాహిత్యానికి నిదర్శంగా చెప్పవచ్చని, ఇవి ఉదాహరణలు మాత్రమేనని అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చెప్పినట్లుగానే భారతదేశ ప్రజాస్వామ్యం అసమానతలు, అణచివేతతో కూడిన సమాజాన్ని రుద్దటమేనని, రాజ్యాంగం మన దేశానికి పరిచయం చేసిన న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ సూత్రాలు భారతీయ చరిత్ర సాంప్రదాయాలకు తేలీని అంశాలుగా మిగిలిపోయాయని, కాని తెలిసిందల్లా దైవత్వం ఆపాదించబడిన సామాజిక అసమానతలేనని అన్నారు. కాని నేడున్న పరిస్థితులను చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యం కార్యనిర్వాహకవర్గం చేతుల్లో బంధీ అయిందని మాత్రం చెప్పగలను అని, అదే సమయంలో నిబద్ధత కలిగిన నెహ్రూ లాంటి ప్రజాతంత్ర వాదులు శక్తివంతమైన కార్యనిర్వాహక వర్గాన్ని అదుపులో ఉంచగలిగారని, కానీ అదే కార్యనిర్వాహకవర్గం తర్వాతి కాలంలో అనూహ్యమైన స్థాయిలో ఎదగటంతో ప్రజజాంస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. మరోవైపు ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా ఉండాల్సిన మీడియా ప్రభు త్వాలకు బాకాగా మారేలా అనేక ఒత్తిళ్ళకు గురిచేస్తోందని, ఈ పరిణామాలన్నీ వెరసి 1975లో అత్యవసర పరిస్థితి రూపంలో ముందుకొచ్చిందని చెప్పవచ్చ న్నారు. రాజ్యాంగం దేశానికి ఓ ప్రజాస్వామిక సాధాన్ని అందించిందని, కానీ ఆది నుండీ కార్యనిర్వాహకవర్గం రకరకాల రూపాల్లో పౌరస్వేచ్ఛ హరిస్తూనే ఉంద న్నారు. కార్యక్రమంలో ఎస్వీకె మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి, డిజి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.





ఉద్యోగ కేంద్రాల్లో మహిళలపై వేధింపుల నివారణకు పోలీసు శాఖ సాహస్ పేరిట రూపొందించిన కార్యక్రమాన్ని ప్రారంభించిన హోంమంత్రి మహమూద్‌అలీ. చిత్రంలో డిజిపి అంజనీకుమార్, అదనపు డిజిపి శిఖా గోయల్ తదితరులు

### ఉద్యోగ కేంద్రాల్లో మహిళలపై వేధింపుల నివారణకు

## పోలీసు శాఖ వినూత్న ప్రక్రియ

### 'సాహస్'ను ప్రారంభించిన హోంమంత్రి మహమూద్‌అలీ

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళల భద్రతకు పోలీసు శాఖ మరో వినూత్న ప్రక్రియను చేబట్టింది. ఇప్పటికే షీ బృందాలతో పాటు భరోసా కేంద్రాలు సమర్ధవంతం గా సేవలదింస్తుండగా తాజాగా ఉద్యోగ కేంద్రాల్లో పనిచేస్తున్న మహిళల భద్రత కోసం కొత్తగా సాహస్ పేరిట మరో కార్యాచరణను హోం మంత్రి మహమూద్ అలీ శుక్రవారం ప్రారంభించా రు. డిజిపి కార్యాలయంలో మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో హోం మంత్రి దీనిని లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ కేంద్రాలలో మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వుండేందుకు సాహస్ ఉపయోగ పడుతుందని తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు భేషుగ్గా వున్నాయని, మారుమూల గ్రా మంలోని పోలీసు స్టేషన్లలో కూడా మహిళా పోలీసులు ధైర్యంగా పనిచేస్తుండడం గమనించాల్సిన అంశమని ఆయన అన్నారు.

ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేనట్లుగా రాష్ట్రంలో సాహస్ ఏర్పాటవడం శుభ పరిణామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో నేరాల నివారణకు పోలీసు లు అహర్నిషలు కృషి చేస్తున్నారని, ఇదే సమయంలో అనేక సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరిస్తున్నారని ఆయన కొనియాడారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ లో అత్యధిక మహిళా పోలీసులు వున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. సాహస్‌ను రూపొందించి, అమలు చేయడంతో మహిళా భద్రతా విభాగం మరో మైలు రాయిని అధిగమిం చిందని ఆయన తెలిపారు.

మహిళా భద్రతా విభాగం అదనపు డిజిపి శిఖా గోయల్ మాట్లాడు తూ రాష్ట్రం ఏర్పాటయ్యాక రూపుదిద్దుకున్న మహిళా భద్రతా విభాగం వల్ల రాష్ట్రంలోని మహిళలు, చిన్నారుల భద్రతకు ఒక భరోసా లభించిందని తెలిపారు. మహిళా భద్రతా విభాగం ఏర్పాటయ్యాక మహిళలపై అఘాయిత్యాలు తగ్గాయని ఆమె అన్నారు. ఈ క్రమంలోనే ఉద్యోగ కేంద్రాలలో మహిళలకు వేధింపులు లేకుండా చూసేందుకు సాహస్‌ను ప్రారంభించామని ఆమె వెల్లడించారు. ఈ క్రమంలోనే సాహస్ మైక్రోసెట్, సాహస్ సాతి, చాట్ బోట్, సాహస్ వాట్సాప:, నంబర్, ఫోరం, ఆన్‌లైన్ సపోర్ట్ సౌకర్యాలను ప్రారంభించామని ఆమె తెలిపారు. సాహస్ రూపకల్పనలో పోలీసు శాఖతో పాట పారిశ్రామిక సంస్థల సహకారం కూడా వుందని శిఖా గోయల్ కొనియాడారు.

సాహస్‌కు సంబంధించిన సమాచారం కోసం మహిళా భద్రతా విభాగం వెబ్‌సైట్‌ను లాగిన్ చేయాలని, వాట్సాప్ నంబర: 7331194540 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని ఆమె తెలిపారు. దీంతోపాటు సాహస్‌మిత్రు.డబ్ల్యుఎస్‌డబ్ల్యు ఎట్‌ది రేట్ ఆఫ్ జి మెయిల్.కాంకు ఈ మెయిల్ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్, ఐజి రమేష్ రెడ్డి, 2020 మిస్ ఇండియా మానస, సిఐఐ చైర్మన్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 20

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 20 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,44,118పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4596మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,85,058 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,892 మంది కోలుకోగా (99.50శాతం) శుక్రవారం 13మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 115కు చేరింది. శుక్రవారం జిహెచ్‌ఎంసి పరిధిలో 10 మందికి పాజిటీవ్‌గా నమోదు అయింది.

## మంచిర్యాలలో వివాహిత దారుణ హత్య

### మూడెకరాల భూమి కోసం కత్తులతో దాడిచేసి హతమార్చిన రెండో భర్త?



స్వప్న (ఫైల్)

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లా కేంద్రంలో పట్టపగలు వివాహితను అత్యంత దారుణంగా హత్య చేశారు. ద్విచక్రవాహనంపై వచ్చిన దుండగులు కత్తులతో మహిళపై దాడిచేసి హెచ్చరిస్తూ వెళ్లిపోయారు. దీంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. హత్య ఘటనకు సంబంధించిన విడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో ఈ ఘటన జిల్లాలో సంచలనం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోటిపల్లి మండలం వెంచపల్లికి చెందిన జనగామ స్వప్న(26) కొంతకాలంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో భర్త జనగామ రవితో కలిసి నివాసం ఉంటున్నది. మృతురాలికి మూడు పెళ్లిళ్లు జరిగినట్లు సమాచారం. మొదటి భర్త విద్యుత్‌షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయాడు. దీంతో అదే గ్రామానికి చెందిన వేల్పుల మధుతో రెండో వివాహం జరిగింది. అతడు భార్యను పట్టించుకోకపోవడంతో కుటుంబంలో వివాదాలు తలెత్తాయి. దీంతో ఆమె రెండో భర్త మధు నుంచి విడాకులు తీసు కుంది. అనంతరం జనగామ రవి అనే వ్యక్తిని పెళ్లి చేసుకుని జిల్లాలోని రాజీవ్‌నగర్‌లో ఉంటున్నది.

**ఆస్తి కోసం హత్య చేసిన రెండో భర్త?**

స్వప్న రెండో భర్త వేల్పుల మధుతో కలిసి ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితులకు మూడెకరాల భూమి పథకం ద్వారా భూమి పొందింది. విడాకుల అనంతరం ఈ భూమిపై వాటా కోసం మధు చాలాసార్లు గొడవ పెట్టుకున్నాడు. పెద్దల సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ గొడవ సద్దుమణగలేదు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో పని నిమిత్తం మాజీ భర్త బంధువుల అమ్మాయి రాజమణి ఫోన్‌చేసి పిలువడంతో స్వప్న మంచిర్యాలకు వచ్చింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నుంచి రోడ్డుపై వెళుతున్న క్రమంలో ద్విచక్రవాహనంపై మాజీ భర్త, అతని సోదరుడు రాజేష్, తండ్రి వెంకటితో కలిసి కత్తులతో దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. మూడెకరాల భూమి కోసం ఈ హత్య చేసి ఉంటారని మృతురాలి బంధువులు తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన మంచిర్యాల పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త జనగామ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నావరకూ కోహ్లీకంటే క్లాసెన్ సూపర్

## ఇంగ్లండ్ మాజీ లెజెండ్ కెవిన్ పీటర్సన్




**ముంబయి:** సన్‌రైజర్స్‌తో తప్పక గెలిచే మ్యాచ్‌లో ఆర్సీబీ స్టార్ కోహ్లీ చెలరేగాడు. అద్భుత సెంచరీతో జట్టుకు మంచి విజయం తెచ్చాడు. దీనితో ఆజట్టు ప్లే ఆఫ్స్ రేసులో కీలకంగా ఉంది. అదేమ్యాచ్‌లో సన్‌రైజర్స్ వికెట్‌కీపర్ బ్యాటర్ హెన్రిక్ క్లాసెన్‌కూడా సెంచరీచేసాడు. వీళ్లిద్దరిలో అందరూ కోహ్లీసెంచరీని మెచ్చుకుంటుంటే ఇంగ్లండ్ మాజీ లెజెండ్ కెవిన్ పీటర్సన్‌మాత్రం క్లాసెన్ సెంచరీయే సూపర్ అంటున్నాడు. ఈ మ్యాచ్‌లో ఐపిఎల్ చరిత్రలోనే తొలిసారి రెండుజట్లలో ఒక్కొక్కరు ఒక్కో సెంచరీతో చెలరేగారు. ఇలా ఇప్పటివరకూ ఐపిఎల్‌లో జరగలేదు. అంత పాపులర్ అవని ఓపినియన్ చెపుతున్నా వినండి కోహ్లీ, క్లాసెన్ ఇద్దరూ సెంచరీచేసినా నావరకూ హెన్రిక్ సెంచరీ బెటర్. సరైన సహకారం కూడా లేని సరిగ్గా పనిచేయని ఒక టీమ్‌లో నువ్వు ఉన్నావనుకో అలాంటప్పుడు ఇంత అద్భుత సెంచరీ చేయడం మాటలు కాదు. ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసునుంచి తప్పుకున్న జట్టుకు ఆడుతూ కూడా క్లాసెన్ ఇరగదీశాడు అని మెచ్చుకున్నాడు. ఓవరాల్‌గా చూసుకున్నా క్లాసెన్ తన ఆటలో ప్రత్యర్థిపై బాగా ఎదురుదాడికి దిగాడని చెప్పాలి. కొన్ని అద్భుత షాట్లతో 200కిపైగా స్ట్రైక్‌రేట్‌తో క్లాసెన్ తన సెంచరీ పూర్తిచేసుకున్నాడు.

ముఖ్యంగా స్పిన్నర్లను క్లాసెన్ ఎదుర్కొన్న తీరు అందరికీ ఆశ్చర్యం కలిగించింది. చాలామంది ఓవర్సీస్ బ్యాటర్లు స్పిన్నర్లను ఎదుర్కొనడంలో తడబడతారనే విషయం తెలిసిందే. కానీ క్లాసెన్‌మాత్రం స్పిన్ బౌలింగ్‌లోనే తన ప్రతాపంచూపించడం చాలా మందిని ఆకర్షించింది. రివర్స్‌స్వీప్, స్వీప్ వంటిషాట్ల జోలికి క్లాసెన్ వెళ్లలేదు. క్లాసిక్‌షాట్లతోపాటు తన బలాన్ని నమ్ముకుని భారీ షాట్లు ఆడటం అందరికీ నచ్చింది. ముఖ్యంగా భారత పిచ్‌లపై స్పిన్నర్లను ఇలా ఒక విదేశ ఈప్లేయర్ ఎదుర్కొనడం చాలామందికి ఆశ్చర్యం కలిగించింది.

అయితే కోహ్లీసెంచరీని కూడా తక్కువ అంచనా వేయకూడదు. ప్లే ఆఫ్స్ రేసులో కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో కోహ్లీ అదరగొట్టాడు. క్రీజులో అడుగుపెట్టినప్పటినుంచే సన్‌రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. అలాగే ఐపిఎల్‌లో ఆరుసెంచరీలు సాధించిన ఏకైక ఇండియన్ క్రికెటర్‌గా రికార్డు సాధించాడు.



# ఉమ్రాన్‌ను పక్కనపెడుతున్న సన్‌రైజర్స్

## స్పీడ్‌స్టర్‌కు మద్దతుగా పలువురు మాజీల ఆరోపణ

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఉమ్రాన్ మాలిక్‌ను సరిగ్గా వినియోగించలేదని సన్‌రైజర్స్‌పై మాజీలు విమర్శలుచేసారు. మేనేజ్‌మెంట్ ఆతడికి అండగా లేదని ఆరోపించారు. యువపేసర్ జీవితంతో చెలగాటం ఆడుతున్నారన్న విమర్శలు కూడా వెల్లువెత్తాయి. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేసే మాలిక్ ప్రత్యర్థి బ్యాటర్లకు చెమటలు పట్టించాడు. టీమిండియాకు మరో స్పీడ్‌స్టర్ దొరికాడని భావించారు. మాలిక్ ప్రతిభకు మరింత మెరుగుపెడితే భారత జట్టుకు ఒక ఆయుధం అవుతాడని భావించారు. ఐర్లాండ్‌తో జరిగిన టి20 మ్యాచ్‌తో అరంగేట్రం కూడా చేసాడు. ఈసీజన్‌లో మాత్రం ఉమ్రాన్ ఆకట్టుకోలేదు. ఏడు మ్యాచ్‌లు ఆడిన మాలిక్ ఐదు వికెట్లు మాత్రమే తీసాడు. 10.35 ఎకానమితో పరుగులిచ్చాడు. ఆడిన చివరిమూడు మ్యాచ్‌ల్లో ఒక్కవికెట్‌కూడా తీయలేదు. ఢిల్లీతోజరిగిన మ్యాచ్‌లో ఒక ఓవర్ బౌలింగ్‌చేసి 22 పరుగులిచ్చాడు. దీనితో ఆతడికి మళ్లీ బౌలింగ్ ఇవ్వలేదు. ఫామ్‌లోలేడనే కారణంతో ఆరు మ్యాచ్‌ల పాటు ఉమ్రాన్‌ను పక్కనపెట్టారు. ఇదే విషయమై కెప్టెన్ ఎయిడెన్‌మార్‌క్రమ్ ఎక్స్‌ఫ్యాక్టర్‌గా ఎలా ఉంటాడని పేర్కొన్నాడు. వెనుక ఏంజరుగుతుందో నిజంగా తనకు తెలియదని బదులిచ్చాడు. దీనితో సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ ఉమ్రాన్‌మాలిక్ విషయంలో సక్రమంగా వ్యవహరించడంలేదని జహీర్‌ఖాన్, ఇర్ఫాన్‌ఖాన్‌లాంటి మాజీ క్రికెటర్లు నిశితంగా విమర్శించారు.

# స్పైడర్‌మ్యాన్ లుక్‌తో శుభ్‌మన్‌గిల్!



**అహ్మదాబాద్:** గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ శుభమన్ గిల్ స్పైడర్‌మాన్ అవతారం ఎత్తాడు. ఓపెనర్‌గా సెంచరీలు బాదేస్తూ సంచలనం సృష్టిస్తున్న ఈ యువ ఓపెనర్ ఇపుడు చిన్నారుల సూపర్‌హీరో స్పైడర్ మాన్ సినిమాకు ఇటీవలే డబ్బింగ్‌చెప్పాడు. హిందీ, పంజాబీ వెర్షన్‌కు గిల్ గొంతును ఇచ్చినట్లు చిత్ర నిర్మాతలు తెలిపారు. తాజాగా ఆ సినిమా ట్రైలర్ లాంచ్‌లోకూడా గిల్‌పాల్గొన్నాడు. హ్యాండ్‌సమ్‌లుక్‌తో స్పైడర్‌మ్యాన్ తరహాలో కారుపై ఎక్కి ఫోటోలకు ఈ యువబ్యాటర్ ఫోజులిచ్చాడు. కాగా ఫార్మాట్‌తో సంబంధంలేకుడా అంచనాలకు మించి రాణిస్తున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లోసెంచరీ సాధించాడు. ఈసీజన్‌లో 13 మ్యాచ్‌లాడిన శుభమన్‌గిల్ 576 పరుగులుచేసి ఆరెంజ్‌క్యాప్‌రేసులో రెండోస్థానంలో ఉన్నాడు. ఫ్యూచర్ ఇండియన్‌స్టార్‌గా పిలిపించుకుంటున్న ఈయువబ్యాటర్ ఇపుడు స్పైడర్‌మాన్ ట్రైలర్‌లో నటించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆతనికి మార్కెట్‌లోకూడా మంచి డిమాండ్ ఉంది. దీనితో ఆతని ఫేమ్‌ను ఉపయోగించుకోవాలనిమేకర్స్ భావిస్తున్నారు. అందువల్లనే స్పైడర్‌మ్యాన్ సినిమాకు డబ్బింగ్‌చెప్పాడు.

# ఢిల్లీ జెర్సీపైనే చెన్నైకి గుబులు




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్ కథ శనివారంతో ముగుస్తుంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసునుంచి నిష్క్రమించిన ఢిల్లీకేపిటల్స్ తన చివరి మ్యాచ్‌ని చెన్నై సూపర్‌కింగ్స్‌తో ఆడుతోంది. ఈ మ్యాచ్‌కి ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం వేదిక అవుతోంది. సీజన్‌లో తమకి లాస్ట్ మ్యాచ్‌కావడంతో ఢిల్లీ కేపిటల్స్ రెయిన్‌బో జెర్సీతో ఈ మ్యాచ్ ఆడుతోంది. ఇదే ఇపుడు చెన్నై సూపర్‌కింగ్స్ జట్టును కంగారుపెడుతోంది. 2020 సీజన్ నుంచి ఢిల్లీ కేపిటల్స్ టీమ్ ప్రతిసీజన్‌లోనూ కనీసం ఒక మ్యాచ్ రెయిన్‌బో జెర్సీలో ఆడుతున్నది. ఈ జెర్సీలో ఆడిన మ్యాచ్‌ల్లో ఢిల్లీ టీమ్ ఇప్పటివరకూ ఓటమి చవిచూడలేదు. 2021లో ముంబయి ఇండియన్స్‌ని 4వికెట్ల తేడాతో ఓటమి పాలుచేసింది. గత ఏడాది కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌ని కూడా నాలుగు వికెట్ల తేడాతో ఢిల్లీ టీమ్ ఓడించింది. దాంతో ఒకవేళ శనివారం మ్యాచ్‌లోకూడా ఢిల్లీ గెలిస్తే అప్పుడు చెన్నై టీమ్ ప్లేఆఫ్స్ కష్టాలు మొదలవుతున్నాయి. ముంబయి ఇండియన్స్ లేదా ఆర్సీబీ జట్టు తమ చివరిమ్యాచ్‌లో ఓడిపోవాలని చెన్నై కోరుకోవాల్సి ఉంటుంది. సీజన్‌లో ఇప్పటివరకూ 13 మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ ఏడు విజయాలు సాధించింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా ఎల్ఎస్‌జితో కలిసిపంచుకుంది. దాంతో 15పాయింట్లతో ప్రస్తుతం రెండోస్థానంలో ఉంది. ఢిల్లీకేపిటల్స్ 13మ్యాచ్‌లుఆడి 8మ్యాచ్‌ల్లోఓడింది. దాంతో పాయింట్లపట్టికలో 9వ స్థానంలో ఉంది. పంజాబ్‌కింగ్స్‌తో ఈనెల 17న జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 213 పరుగులుచేసి తర్వాత పంజాబ్‌ని 198పరుగులకే పరిమితంచేసి మంచి జోష్‌లోకి వచ్చింది.




# హైదరాబాద్ ఫ్యాన్స్‌కు కోహ్లీ ఫిదా

**హైదరాబాద్:** ఐపిఎల్ 16వ సీజన్‌లో హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా ఎస్సార్‌హెచ్ ఆర్సీబీ మ్యాచ్ తర్వాత కోహ్లీ స్టేడియంలో ఫ్యాన్స్ చూపించిన అభిమానంపట్ల ఫిదా అయ్యాడు. అందుకే సెంచరీ చేయగానే స్టేడియంలో ఉన్న ప్రతిస్టాండ్‌వైపు తన బ్యాట్‌ను చూపి తన అభిమానం చాటుకున్నాడు. ఇక మ్యాచ్‌ముగిసిన అనంతరం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ స్టేడియం సిబ్బందితోకోహ్లీ దిగిన ఫోటో ఇపుడు సోషల్‌మీడియాలోవైరల్ అయింది. హైదరాబాద్ మ్యాచ్‌లో అటు సన్‌రైజర్స్ జట్టులో క్లాసెన్ సెంచరీకి స్టేడియంలో చప్పట్లు మారుమోగించిన ఫ్యాన్స్ కోహ్లీ సెంచరీకిసైతం చప్పట్లు మారుమోగించడంతో కోహ్లీ వీరి అభిమానానికి ముగ్ధుడయ్యాడు. స్టేడియం సిబ్బందిపై కోహ్లీ ప్రశంసలు కురిపించాడు.

ఆటలో 11 మంది ఎంతముఖ్యమో 12 వాటగాడిగా సిబ్బంది అంతే కీలకపాత్రపోషిస్తారు. మేం మ్యాచ్ ఆడటానికి ముందు సిబ్బందిపడే కష్టం ఎలాంటిదో నాకు తెలుసు. వాళ్లపై నిరంతరంప్రేమను చూపించాల్సిందే. వాళ్లంతా మాదృష్టిలో 12వ ఆర్మీమాన్ అని పేర్కొన్నాడు. ఈ ఫోటోను ఆర్సీబీ తన ట్విట్టర్‌లో పోస్టుచేసింది.

# మైక్రోసాఫ్ట్ సిఇఒకు ట్విట్టర్ హెచ్చరిక

**వాషింగ్టన్, మే 19:** తమ డేటాను టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అక్రమంగా ఉపయోగించుకుంటోందని ట్విట్టర్ ఆరోపించింది. ఈ మేరకు మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్లకు లేఖ రాసింది. ట్విట్టర్ డేటా వినియోగం విషయంలో మైక్రోసాఫ్ట్ నిబంధనలను అతిక్రమించిందని లేఖలో ఆరోపించింది. పైగా దీనికి డబ్బులు చెల్లించడానికి కూడా నిరాకరిస్తోందని తెలిపింది. నిబంధనల ప్రకారం ఉపయోగించాల్సిన దాని కంటే అధిక డేటాను మైక్రోసాఫ్ట్ ఉపయోగించుకుందని ట్విట్టర్‌లేఖలో ఆరోపించింది. అలాగే ఎలాంటి అనుమతి లేకుండా తమ డేటాను ప్రభుత్వ ఏజెన్సీలతో పంచుకున్నట్లు పేర్కొంది. ఇలా పలు విధాలుగా మైక్రోసాఫ్ట్ నిబంధనలను ఉల్లంఘించిందని ఎలాన్ మస్క్ వ్యక్తిగత న్యాయవాది అలెక్స్ స్పైరో నాదెళ్లకు పంపిన లేఖలో ఆరోపించారు. తమ డేటాను వినియోగించుకుంటున్న మైక్రోసాఫ్ట్ నుంచి డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతోనే ట్విట్టర్ ఈ చర్యకు ఉపక్రమించి ఉండొచ్చని టెక్ నిపుణులు అంటున్నారు.



తాజాగా పంపిన లేఖ దానికి నాంది అయి ఉండొచ్చని భావిస్తున్నారు. గత యేడాది ట్విట్టర్‌ను ఎలాన్ మస్క్ 44 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్న విషయం విదితమే. దాదాపు దివాలా అంచున ఉన్న ఈ కంపెనీని గట్టెక్కించేందుకు ఆయన పలు చర్యలు చేపట్టారు. ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ పాలసీని తీసుకొచ్చారు. ఖర్చులను తగ్గించుకోవడం కోసం ఉద్యోగులను తొలగించారు. ఈ క్రమంలోనే తమ డేటాను వినియోగించుకుంటున్న కంపెనీల నుంచి ఆదాయం సమకూర్చుకోవడాన్ని కూడా ట్విట్టర్ ఒక మార్గంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. మస్క్, మైక్రోసాఫ్ట్ మధ్య గతకొంతకాలంగా సంబంధాలు అంత సజావుగా ఏమీ లేవు. చాట్‌జిపిటిని అభివృద్ధి చేసిన ఒపెన్‌ఎఐ స్థాపనలో మస్క్ కృషి కూడా ఉంది. అయితే ఈ కంపెనీలో 13 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసిన మైక్రోసాఫ్ట్, పూర్తిగా కార్యకలాపాలను నియంత్రిస్తోందని మస్క్ ఆరోపించారు.

# అదానీకి లాభాల సిరులు

**ముంబై, మే 19:** హిండెన్ బర్గ్ నివేదికలో అసలు వాస్తవం ఎంత అనే విషయాన్ని తేల్చేందుకు సెబి దర్యాప్తును ప్రారంభించింది. దేశంలోని రాజకీయ ప్రతిపక్షాలు పట్టుతో అది సుప్రీంకోర్టులో విచారణకు వెళ్లిన విషయం విదితమే. ఇదే క్రమంలో ఇటీవల మారిషస్ ప్రభుత్వం కూడా తమ దగ్గర షెల్ కంపెనీలు లేవంటూ బదులిచ్చింది. అదానీ గ్రూప్‌పై దర్యాప్తునకు సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల బృందం కొన్ని వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న దశలో అదానీ గ్రూప్ షేర్ల ధరలను తారుమారు ఆరోపణలపై నియంత్రణ వైఫల్యం జరిగినట్లు నిర్ధారించడం సాధ్యం కాదని చెప్పింది. దీంతో అదానీ షేర్లు భారీగా లాభపడ్డాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్టాక్ బిఎస్‌ఇలో క్రితం ముగింపు రూ.1888.05తో పోలిస్తే 3.92శాతం పెరిగి రూ.1,962కి చేరుకుంది. అయితే ఈ యేడాది ఈ షేరు 49శాతం మేర క్షీణించింది. మధ్యాహ్నం ట్రేడింగ్‌లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ విలువ రూ.2.22 లక్షల కోట్లకు పెరిగింది. బిఎస్‌ఇలో మొత్తం 2.24 లక్షల షేర్లు చేతులు మారాయి.




ఇదే సమయంలో అదానీ టోటల్ గ్యాస్ మినహా ఇతర అదానీ గ్రూప్ స్టాక్స్ 4శాతం వరకు పుంజుకున్నాయి. అయితే అదానీ విల్మార్ షేర్లు 4.3శాతం పెరిగి 394.35 రూపాయల వద్దకు చేరుకోగా, అదానీ పోర్ట్స్ స్టాక్ 2.75శాతం పెరిగి రూ.682.20కి చేరుకుంది. అలాగే అదానీ గ్రీన్ ఎనర్జీ స్టాక్ బిఎస్‌ఇలో మునుపటి ముగింపు రూ.861.50 నుంచి 3.54శాతం పెరిగి రూ.892కి చేరింది. అలాగే అదానీ పవర్ స్టాక్ 4.13 శాతం పెరగ్గా, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టాక్ 2.20శాతం పెరిగి 767.90 రూపాయలకు చేరుకుంది. చివరిగా టోటల్ గ్యాస్ స్టాక్ మాత్రం 5శాతం మేర నష్టాల్లో ట్రేడయింది.

# ఐటి కంపెనీల్లో వేతనాల కోత

**న్యూఢిల్లీ, మే 19:** ఐటి రంగంలో పనిచేస్తున్న చాలా మంది ఉద్యోగులకు ప్రస్తుతం షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఎందుకంటే కఠినమైన వ్యాపార పరిస్థితుల కారణంగా దిగ్గజ టెక్ కంపెనీలు ఉద్యోగుల వేరియబుల్ వేతనాల్లో భారీగా కోతలు విధిస్తున్నాయి. నాలుగో త్రైమాసికంలో దేశీయ ఐటి సేవల సంస్థ విప్రో తన ఉద్యోగులకు 80.25 శాతం వేరియబుల్ పేను విడుదలచేసింది. ఇదే సమయంలో మరో దిగ్గజ ఐటి కంపెనీ ఇన్ఫోసిస్ మాత్రం కేవలం 60 శాతం వేరియబుల్ వేతనాన్ని చెల్లించనున్నట్లు వెల్లడైంది.




విప్రో మూడవ త్రైమాసికంలో 87 శాతం, రెండవ త్రైమాసికంలో 100 శాతం వేరియబుల్ వేతనాన్ని ఉద్యోగులకు చెల్లించింది. మే పేరోల్‌లో ఉద్యోగులు తమ పనితీరు వేతనాన్ని అందుకోనున్నారు. టిసిఎస్ మాత్రం 100 శాతం వేరియబుల్ వేతనాన్ని ఉద్యోగులకు అందించింది. కంపెనీలకు డీల్స్ వేగంగా ముందుకు సాగకపోవడం, ఖర్చులను మదించుకుంటూ జాగ్రత్తగా ముందుకెళ్తున్న వాతావరణంలో కంపెనీలు పోరాడుతున్నాయి. ఇది నాలుగవ త్రైమాసికం వేరియబుల్ వేతనాలపై పడింది. ముఖ్యంగా భారతీయ టెక్ కంపెనీలు ఇప్పటి వరకు పెద్దగా ఉద్యోగులను తొలగించలేదు. డీల్స్ రాంప్ డౌన్ కారణంగా కంపెనీలు అంచనా వేసిన నాలుగవ త్రైమాసిక గణాంకాల కంటే తక్కువగా నివేదించబడ్డాయి. మొత్తానికి గత ఆర్థిక సంవత్సరం దేశంలోని ఐటి కంపెనీలు బలమైన పనితీరు కనబరిచినప్పటికీ, చివరి త్రైమాసికంలో మాత్రం అస్థిర మార్కెట్లు, ఊహించని సంఘటనలు కంపెనీలను ప్రభావితం చేసినట్లు ఇన్ఫోసిస్ ఉద్యోగి ఒకరు వెల్లడించారు.

# పసిడిప్రియులకు కేంద్రం షాక్

## వాణిజ్యం

**ముంబై, మే 19:** భారతదేశంలో పసిడికి ఉండే ఆదరణ కారణంగా దానిపై ఎల్లప్పుడూ కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను ప్రవేశపెడుతూనే ఉంది. వాటి క్రయవిక్రయాలను క్రమబద్ధీకరించేందుకు అనేక కొత్త రూల్స్ ప్రవేశపెడుతోంది. ఈ క్రమంలో తాజాగా తీసుకొచ్చిన మార్గదర్శకాలు సామాన్యులకు కొత్త కష్టాలను తీసుకురానున్నాయి. దేశంలోని అనేక కుటుంబాలకు బంగారు ఆభరణాలు ఉన్న విషయం విదితమే. అయితే ఇకపై వారు తమ పాత బంగారు ఆభరణాలను విక్రయించడం లేదా మార్పిడి చేయలేరు. వాస్తవానికి హాల్ మార్కింగ్ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం దేశంలో తప్పనిసరి చేయడం వల్లే ఈ సంక్షోభం తలెత్తింది. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1, 2023 నుంచి బంగారం స్వచ్ఛత కోసం హాల్‌మార్కింగ్ నియమాన్ని తప్పనిసరి చేసింది. దీనితోపాటు గోల్డ్ ఆర్నమెంట్స్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ లోగో, స్వచ్ఛత గుర్తును కలిగి ఉండడం కూడా తప్పనిసరి అయింది. ఇది సామాన్య పసిడి ప్రియులను మోసాల నుంచి రక్షిస్తుంది. దీంతో కొనుగోలుపై స్వచ్ఛమైన బంగారం లభిస్తుంది. అయితే ఇప్పుడు వచ్చిన చిక్కల్లా ఇంట్లో ఉన్న పాత హాల్ మార్కింగ్ లేని ఆభరణాలను విక్రయించడం లేదా మార్పిడి చేసుకోవడం గురించే. బిఐఎస్ ప్రకారం హాల్‌మార్క్ లేని బంగారు ఆభరణాలను కలిగి ఉన్న వినియోగదారులు దానిని విక్రయించే ముందు లేదా కొత్త



ఆభరణాల కోసం మార్చుకునే ముందు తప్పనిసరిగా హాల్‌మార్క్ పొందాల్సి ఉంటుంది. ఇందుకోసం దగ్గరలోని బిఐఎస్ నమోదిత బంగారు వ్యాపారిని సంప్రదించాల్సి ఉంటుంది. ఆభరణాలను హాల్‌మార్కింగ్ కోసం బిహెచ్ఐఎస్‌హెచ్ అప్రైజల్, హాల్‌మార్కింగ్ సెంటర్‌కు తీసుకువెళతారు. ఒక్కో వస్తువుకు కేవలం రూ.45 రుసుము చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పాటు నాలుగు కంటే ఎక్కువ ఆభరణాలు ఉంచుకుంటే రూ.200 ఛార్జీ ఉంటుంది. అయితే ఇందులో కొందరికి ఉపశమనం కూడా ఉంది. 2 గ్రాముల కంటే తక్కువ బరువున్న బంగారు ఆభరణాలపై ఉపశమనం లభిస్తుంది. విదేశీ ఎగుమతుల కోసం తయారు చేసిన వస్తువులు, దేశంలో లేదా విదేశాల్లో ప్రదర్శన కోసం ప్రభుత్వ ఆమోదంతో తయారు చేసిన ఆభరణాలు, మెడికల్, డెంటల్, వెటర్నరీ, సైంటిఫిక్ లేదా ఇండస్ట్రియల్ ప్రయోజనాల కోసం ఉపయోగించే ఏదైనా ఆర్టికల్. బంగారు గడియారాలు, ఫౌంటెన్ పెన్నులు, ప్రత్యేక నగలు మొదలైన వాటికి ఉపశమనం లభిస్తుంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు మూడు రోజుల నష్టాలకు బ్రేక్ వేసి, శుక్ర వారం లాభాల్లో ముగిసాయి. దాదాపు చివరి గంటన్నర వరకు ఒడుదుడుకుల మధ్య ట్రేడయ్యాయి. ఆఖరికి కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 297.94 పాయింట్లు లాభపడి 61,729.68 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 73.45పాయింట్లు లాభపడి 18,203.40 వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.67 వద్ద నిలిచింది. టాటామోటార్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్, యాక్సిస్‌బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రెప్రో ఇండియా షేర్లు 2.05 శాతం పెరిగి రూ.601.20 వద్ద నిలిచింది. గోద్రేజ్ ఇండస్ట్రీస్ ఏకీకృత నికర లాభం మార్చి త్రైమాసికంలో 33శాతం పెరిగింది. దీంతో కంపెనీ షేరు విలువ శుక్రవారం 2.24 శాతం పెరిగి రూ.470 వద్ద నిలిచింది.




# ఒరాకిల్‌లో ఉద్యోగుల తొలగింపు

**ముంబై, మే 19:** కరోనా మహమ్మారి వల్ల ఏర్పడిన సంక్షోభం ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. దానికి తోడు అంతర్జాతీయంగా ఏర్పడిన మాంద్యం పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా రోజూ ఏదో ఒక మూల నుంచి లేఆఫ్‌లు వినిపిస్తూనే ఉన్నాయి. దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, మెటా, గూగుల్ ఇప్పటికే కొంత మంది ఉద్యోగులను తొలగించాయి. తాజాగా క్లౌడ్ మేజర్ ఒరాకిల్ వంతు వచ్చింది. ఎలక్ట్రానిక్ హెల్త్ కేర్ రికార్డ్స్ సంస్థ సెర్నర్‌ను ఒరాకిల్ కొనుగోలు చేసిన విషయం విదితమే. 28.4 బిలియన్ డాలర్లు వెచ్చించి ఆ కంపెనీని సొంతం చేసుకుంది. కాగా 28వేల మంది ఉద్యోగులు అందులో పనిచేస్తున్నారు. వారిలో 3వేల మందిని తాజాగా తొలగించినట్లు నివేదికలు వెలువడ్డాయి. దానికి తోడు ఈ యేడాది జీతాల పెంపు, ప్రమోషన్లను కూడా నిలిపివేసింది. మార్కెటింగ్, ఇంజినీరింగ్, అకౌంటింగ్, లీగల్, ప్రొడక్షన్ టీమ్స్ తాజా లేఆఫ్ వల్ల ప్రభావితం అయినట్లు ఓ మాజీ ఉద్యోగి చెప్పినట్లు నివేదిక వెల్లడించింది. గతంలో 200 మంది క్లౌడ్ నిపుణులను తొలగించిన ఒరాకిల్, రెండోసారి 3వేల మందిని ఇంటికి పంపించింది. అయితే మరో రౌండ్ తొలగింపులు ఉంటాయా లేదా ఇంతటితో ముగిసినట్లేనా అనే ప్రశ్నకు మాత్రం సమాధానం దొరకలేదు.




# 6% పెరిగిన రిటైల్ అమ్మకాలు

**న్యూఢిల్లీ, మే 19:** ఈ యేడాది ఏప్రిల్‌లో దేశవ్యాప్తంగా రిటైల్ అమ్మకాలు గతేడాది కంటే 6శాతం సగటుతో వృద్ధి చెందినట్లు రిటైలర్ల సంఘం తెలిపింది. కరోనాకు ముందు 2019తో పోలిస్తే రిటైల్ అమ్మకాలు 23శాతం, 2021 ఏప్రిల్ కంటే 41శాతం పెరిగాయి. ఈ యేడాది ముగిసేలోగా రిటైల్ అమ్మకాల వృద్ధి రెండంకెల స్థాయికి చేరుకుంటుందనే నమ్మకం ఉందని, రానున్న నెలల్లో అమ్మకాలు మరింత పెరుగుతాయని రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఎఐ) సిఇఒ కుమార్ రాజగోపాలన్ అన్నారు. ప్రధానంగా దక్షిణాదితో పాటు తూర్పున అమ్మకాలు 7శాతం చొప్పున పెరిగాయని, పశ్చిమలో 6శాతం, ఉత్తరాదిలో 3శాతం వృద్ధి కనిపించిందని ఆర్ఎఐ తెలిపింది. మొత్తం అమ్మకాల్లో క్విక్ సర్వీస్ రెస్టారెంట్ల అమ్మకాలు 16శాతం పెరగ్గా, ఆహార, కిరాణా అమ్మకాలు 15శాతం, ఫర్నిచర్ అండ్ ఫర్నిషింగ్ 14శాతం అమ్మకాలు సాధించాయని ఆర్ఎఐ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.